ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
11-1-2023 బుధవారం సంపుటి : 28 సంచిక : 342, పేజీలు : 10+4 వెల : 6.50

తారుమారు సంతకు పోటెత్తిన గిరిజనం 3లో
తమిళ గవర్నర్‌పై డిఎంకె యుద్ధం 5లో

## తెలంగాణ సిఎస్ సోమేశ్ ఎపికి..



### వెంటనే రిలీవ్ చేసిన కేంద్రం
### రేపటిలోగా వెళ్లాలని ఆదేశం
### తెలంగాణకు సోమేశ్ కేటాయింపును రద్దు చేసిన హైకోర్టు
### విఆర్ఎస్ తీసుకొనే యోచన..
### సిఎం కెసిఆర్‌తో భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి10:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగిలాయి. తెలంగాణ నుంచి సోమేశ్‌కుమార్‌ను కేంద్ర సిబ్బంది వ్యవహారాలు, శిక్షణా శాఖ(డివోపీటీ) రిలీవ్ చేసింది. తెలంగాణలో సోమేశ్ కొనసాగింపును రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు నేపథ్యంలో సోమేశ్‌కుమార్‌ను రిలీవ్ చేస్తూ డీవోపీటీ మంగళవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. క్యాట్ ఆదేశాలను కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన కేంద్రం సోమేశ్‌కుమార్‌ను తెలంగాణ నుంచి రిలీవ్ చేసింది. ఈ అదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. 12వ తేదీలోగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో చేరాలని సోమేశ్‌కుమార్‌ను ఆదేశించిన డీవోపీటీ... ఇందుకు సంబంధించిన నివేదిక పంపాలని తెలంగాణ సిఎస్‌కు స్పష్టం చేసింది. 2014లో రాష్ట్ర విభజన వేళ అఖిల భారత స్థాయి ఉద్యోగుల విభజనలో భాగంగా సోమేశ్‌కుమార్‌ను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. దీనిని సవాల్ చేస్తూ అప్పట్లో ఆయన కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. సోమేశ్ పిటీషన్‌ను విచారించిన క్యాట్.... ఆయన్ను తెలంగాణకు కేటాయిస్తూ 2016లో ఉత్తర్వులు జారీచేసింది. అప్పటి నుంచి సోమేశ్‌కుమార్ తెలంగాణలోనే కొనసాగుతున్నారు. కాగా, క్యాట్ జారీ చేసిన ఉత్తర్వులపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేసింది. సోమేశ్ కుమార్‌కు సంబంధించి క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలంటూ కేంద్రం పట్టుబడగా ఇలాంటి నిర్ణయాలతో రెండు రాష్ట్రాల్లో సీనియారిటీ గొడవలు తలెత్తుతాయని, బ్యూరోక్రాటిక్ బ్యాలెన్స్‌ను ప్రభావితం చేసే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తూ వచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సోమేశ్‌కుమార్ తరఫున సుదీర్ఘ వాదనలు విన్న ధర్మాసనం కొన్ని నెలల క్రితం తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా, పిఎస్ సోమేశ్‌కుమార్ తరఫున సుదీర్ఘవాదనలు విన్న ధర్మాసనం ≫2

## చిన్నారులకు పౌష్టికాహారం

### అంగన్‌వాడీ కేంద్రాల్లోని ఆహారంలో నాణ్యత పెరగాలి
### విద్యార్థులకు వైద్యపరీక్షలు జరపాలి
### వైఎస్సార్ సంపూర్ణ పోషణ్, షోషణ్ ప్లస్ పథకాలను పటిష్టంగా అమలు చేయాలి: సీఎం జగన్



**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** అంగన్‌వాడీలలో పరిపూర్ణ మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.సీడీపీవో పోస్టుల భర్తీతో పాటు, పదోన్నతులను తక్షణం పూర్తి చేయాలన్నారు.మంగళవారం తన వ్యక్తిగత కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమంపై నిర్వహించిన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే ఆహారం విషయంలో నాణ్యతా ప్రమాణాలుండాలన్నారు.ఎక్కడ ఈ విషయంలో రాజీపడకూడదన్నారు.ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్రిడ్జిని ఏర్పాటు చేయాలన్నారు.సుస్థిర ప్రగతి లక్ష్యాల్లో రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు.గతంలో పిల్లల ఆహారం కోసం రూ.500 కోట్లు వ్యయం చేసేవారన్నారు.ఇప్పుడు తమ ప్రభుత్వం నెలకు సుమారుగా రూ.1900కోట్లు వ్యయం చేస్తుందన్నారు. విద్యా,వైద్యం,వ్యవసాయంతోపాటుగా స్త్రీ,శిశు సంక్షేమ విషయంలో ప్రభుత్వం పూర్తి శ్రద్ధను పెడుతుం దన్నారు. పూర్వ ప్రాథమిక స్థాయి నుంచే పిల్లలకు ఇంగ్లీషుపై అవగాహన కల్పించడానికి ఫౌండేషన్,శాటిలైట్ స్కూల్స్ తీసుకుని వచ్చినట్లు తెలిపారు. శిశువులు,తల్లులు,చిన్నారులకు పోషకాహారాన్ని అందించే దిశలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ్,షోషణ్ ప్లస్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వీటి ద్వారా అందించే ఆహారం తల్లుల్లోను, పిల్లల్లోను మంచి పోషక విలువలను అందించే దిశలో ఉండాలన్నారు.స్త్రీల్లో అధికంగా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను అరికట్టాల్సి వుంది.ఈ కార్యక్రమానికి సంబంధించి విశేష ప్రచారం జరగాల్సి ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో,అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా ఈ పోస్టర్లును ఏర్పాటు చేయాలన్నారు.పిల్లలకు మంచి ఆహారాన్ని అందించడం, శుభ్రతపై నిర్దేశించిన విధి,విధానాలతో ఎస్ఓపీ బుక్ అందిస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రి జగన్‌కు వివరించారు. ఇందుకు సంబంధించిన వీడియోలను షేర్ చేస్తున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం.సంపూర్ణ పోషణ్ కార్యక్రమాల గురించి విస్తృతంగా ప్రచారం జరుగాలన్నారు.తగిన ప్రచారంలేక విషయం తెలియక ఈ కార్యక్రమాల వినియోగం తగ్గ కూడదన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని ≫2

## కావలిలో టెన్షన్..టెన్షన్

### టిడిపి చలో కావలిని భగ్నం చేసిన పోలీస్ బలగాలు
### ఎక్కడికక్కడే అరెస్టులు, నేతల గృహ నిర్బంధాలు



టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటిని అరెస్ట్ చేస్తున్న పోలీసులు

**కావలి(నెల్లూరు), జనవరి 10 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు నాయకత్వంలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో నిర్వహించాలనుకున్న చలో కావలి కార్యక్రమంతో మంగళవారం క్షణం..క్షణం టెన్షన్...టెన్షన్ నెలకొంది. కావలి నియోజకవర్గంలో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి దళితులపై సాగుతున్న దాడుల్ని నిరసిస్తూ టిడిపి ఎస్సీసెల్ చలో కావలి పిలుపు ఇవ్వడం తెలిసిందే. అయితే జిల్లా వ్యాప్తంగా టిడిపి నేతలు, టిడిపి ఎస్సీ సెల్ నేతలు, ప్రజాసంఘాల నేతలు, కమ్యూనిస్టు పార్టీల నేతలు, దళిత సంఘాల నేతల ఇళ్లపై పోలీసులు సోమవారం రాత్రి నుంచి నిఘా పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన జీవో నెంబరు1 కాపీని చూపిస్తూ పలువురి నేతలకు నోటీసులు ఇచ్చి రాత్రికిరాత్రి గృహ నిర్బంధంలో వుంచారు. పోలీసులు చలో కావలిని భగ్నం చేశారు. పోలీసుల కళ్లుగప్పి కావలికి కారులో వస్తున్న ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు యం.యస్.రాజును వింజమూరు సమీపంలో పోలీసులు భారీగా మోహరించి అరెస్ట్ చేసి సోమశిల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కావలి పట్టణానికి నేతల్ని రానీయకుండా కావలి చుట్టు దాదాపు 13 పోలీస్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. వందలాది పోలీస్ బలగాలు కావలిని చుట్టు ముట్టి కర్ఫ్యూ వాతావరణం తలపించేలా మోహరించాయి. భారీస్థాయిలో పోలీసులు పట్టణాన్ని చుట్టముట్టడంతో ఒక్కసారిగా కావలికి ఎటువంటి ఉపద్రవం వచ్చిందన్న భావనలోకి ప్రజలు లోనయ్యారు. నెల్లూరు అడిషినల్ ఎస్పీ హిమవతి, కావలి డిఎస్పీ వెంకట రమణల ఆధ్వర్యంలో వందలాది మంది పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజాము నుంచి కావలి పట్టణానికి వచ్చే వాహనాలు, ఆటోలు, లారీలు, కార్లు పోలీసులు ఆపి తనిఖీలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉదయపు నడక నడిచే వారిని కూడా పోలీసులు తనిఖీ చేశారు. చలో కావలిలో భాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు దళితులపై జరుగుతున్న దాడులకు సంబంధించి వినతి పత్రం ఇవ్వాలన్నదే టిడిపి నేతల ధ్యేయం. ఆ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు నానా యాతనలు పడ్డారు. పోలీసుల కళ్లుగప్పి టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర నేతలు కావలి సమీపంలోని బుడమగుంట హరిజన కాలనీలో వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి దళితులపై జరుగుతున్న దాడుల వినతి పత్రాన్ని వుంచడంతో లక్ష్యం నెరవేరినట్లుగా భావించారు. ఈ విషయం తెలుసుకొని పోలీస్ బలగాలు వ్యాన్లతో వెళ్లి బలవంతంగా నేతల్ని అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తిప్పుతున్నారు. ఈ నేపథ్యంలో టిడిపి ఎస్సీసెల్ జిల్లానేత డాక్టర్ ఏగూరి చంద్ర ≫2

## బహుళ ఉత్పత్తుల పారిశ్రామిక పార్కులు

### రాష్ట్రంలో 5 ఏర్పాటు: సీఎం జగన్

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ (ఎపిఐఐసి) కింద ఏర్పాటు చేసిన బహుళ ఉత్పత్తుల పార్కుల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలని సీఎం జగన్ సంబంధిత సంస్థ అధికారులను ఆదేశించారు.బహుళ ఉత్పత్తుల దిశలో చేపడుతున్న ఈ పార్కులకు మౌలిక వసతుల కల్పనతో పాటుగా అవసరమైన ,రీతిలో ప్రభుత్వ సహకారాన్ని అందించాల్సి వుందన్నారు రాష్ట్రంలోని మూడు పారిశ్రామిక కారిడార్లలో కేంద్ర ప్రభుత్వ రంగ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (నికెడిట్) నిధులతో అయిదు మల్టీ ప్రొడక్ట్ పార్కులను అభివృద్ధి చేసే విధంగా ఎపిఐఐసి ప్రణాళిక సిద్ధం చేసి అమలులోకి తీసుకుని వస్తోంది. మూడు పారిశ్రామిక కారిడార్లలో వీటిని అభివృద్ధి చేస్తున్నారు. విశాఖ-చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ (విసిఐసి)లో ఎడిబి రుణంతో చేపడుతున్న ప్రాజెక్టులకు అదనంగా మూడు పార్కులు, చెన్నయ్-బెంగళూరు కారిడార్, హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో ఒక్కొక్కటి వంతున అభివృద్ధి చేస్తున్నారు. విసిఐసిలో నక్కపల్లి, శ్రీకాళహస్తి, కొప్పర్తి, చెన్నయ్-బెంగుళూరు కారిడార్‌లో కృష్ణపట్నం, హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో ఒర్వకల్లు పారిశ్రామిక పార్కులను 42,313 ఎకరాల్లో అభివృద్ధి చేయాలని ఎపిఐఐ ప్రణాళిక సిద్ధం చేసింది. దీన్లో తొలిదశగా 13,292 ఎకరాల్లో మల్టీప్రోడక్ట్ పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు ≫2

## రాజధానిపై ప్రతివాదులకు సుప్రీం నోటీసులు

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** రాజదాని అమరావతి అంశంలో ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్ట్ లో విచారణ జరిగింది.హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో పిటిషన్ దాఖలు చేసింది.దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ప్రతివాదులైన రైతులు,వివిధ పార్టీ నేతలు, మంత్రులు,పలువురు అధికారులకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది.ఈ నెల 31లోపు అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీం కోర్టు రిజిస్ట్రీ సూచించింది.రాజధాని వ్యవహారంలో హైకోర్టు ప్రభుత్వ నిర్ణయాలను కొట్టివేసింది.అమరావతినే ఏకైక రాజధానిగా ఉండాలన్నట్లుగా ఆదేశించింది.అంతే కాకుండా ఆరునెలల వ్యవధిలో అమరావతిని పూర్తి చేయాలని ఆదేశించింది.నిజానికి ఈ తీర్పుకు ముందే పరిపాలనా వికేంద్రీకరణ బిల్లులను ఏపీ ప్రభుత వ్ం అసెంబ్లీలో ఉప సంహరించుకుంది.ఈ అంశాలతో పాటు,రాజధానిని నిర్దిష్ట వ్యవధిలో నిర్మించాలనే అభ్యర్దన,హైకోర్టు తీర్పుపై స్టేను కోరుతూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.ఈ నేపథ్యంలో నిర్దిష్ట వ్యవధిలో రాజధాని నిర్మించాలనే అంశంపై సుప్రీం కోర్టు స్టే విధించింది.తాజాగా ఈ కేసును విచారించిన సుప్రీం కోర్టు కేసులె ప్రతి వాదులైన రైతులు, వివిధ పార్టీల నేతలు,మంత్రులు,పలువురు అధికారులకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది.ఈ నెల 31లోపు అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీం కోర్టు రిజిస్ట్రీ సూచించింది.

## బెజవాడలో ఉద్రిక్తత

### ఒక పార్టీ మహిళలపై మరో పార్టీ మహిళల దాడి
### కారం జల్లి మరీ దాడికి పాల్పడిన వైనం
### హుటాహుటిన తరలివచ్చిన 'గద్దె'
### అవినాష్ అనుచరులే దాడికి పాల్పడ్డారని ఆరోపణ?

**విజయవాడ క్రైం(కృష్ణలంక),జనవరి 10,ప్రభాతవార్త:** విజయవాడ, కృష్ణలంక,రాణీగారితోట, తారకరామానగర్ 17వ డివిజన్‌లో ఓ పార్టీకి చెందిన మహిళ కుటుంబ సభ్యుల కళ్ళల్లో కారం కొట్టి మరికొంత మంది మహిళలు దాడికి పాల్పడిన వైనం బెజవాడలో ఉద్రిక్తతకు దారి తీసింది. అధికార, ప్రతిపక్ష పార్టీల వర్గాలు కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు చేరాయి. ఈ నేపథ్యంలో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తమ పార్టీ మహిళా కార్యకర్తలపై దాడి జరిగినట్లు తెలుసుకొని పోలీస్ స్టేషన్‌కు చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కళ్ళల్లో కారం కొట్టింది దేవినేని అవినాష్ అనుచరులేనని, ఎంఎల్ఏనే కాకుండా పార్టీ ఇన్‌ఛార్జిగా ఉంటేనే ఇంతలా రౌడీయిజం చేస్తున్న అవినాష్ పొరపాటున వచ్చే ఎన్నికల్లో ఎంఎల్ఏగా గెలిస్తే బెజవాడ ఏమైపోతుందోనని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. భాధిత మహిళలను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి పంపకుండా పోలీస్‌స్టేషన్‌కు తరలించడంపై శాసన సభ్యులు గద్దె ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గడప గడపకు కార్యక్రమంలో భాగంగా డివిజన్‌కు వచ్చిన వైసిపి నాయకుడు దేవినేని అవినాష్‌ను షేక్ ఫాతిమా అనే మహిళ తమ సమస్యలను పట్టించుకోవడం లేదని,పథకా ≫2

## 'శ్రీవాణి' టిక్కెట్లు తగ్గింపు!



### తిరుపతిలో ఆఫ్‌లైన్ జారీ కౌంటర్ మూసివేత, రేణిగుంట విమానాశ్రయంలో రోజుకు 250 టిక్కెట్లు

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా వీక్షించే అవకాశం ఉన్న శ్రీవాణి బ్రేకదర్శనం (ప్రోటోకాల్ తరహాలో)టిక్కెట్ల కోటాను తిరుమల తిరుపతి దేవస్థానం తగ్గించింది. ఇదివరకు రోజుకు 2వేల వరకు జారీచేస్తూ వచ్చిన శ్రీవాణి దర్శనం టిక్కెట్లను ఏకంగా సగానికి కోత విధించారు. ఈ కొత్త విధానాలు బుధవారం ఉదయం నుంచి అమలులోకి తీసుకువచ్చింది. ఏడుకొండల వెంకన్న దర్శనానికి దేశం నలుమూలల నుంచి తరలివస్తున్న సామాన్యభక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతుండటంతో గోవిందుని దర్శనాలు మరింతగా సామాన్యభక్తులకు త్వరగా కల్పించేలా టిటిడి యోచించింది. ఈ మేరకు తొలుత శ్రీవాణి బ్రేక్ దర్శనాల కోటాను తగ్గించాలని భావించి ఏకంగా సగానికి పైగా టిక్కెట్లను కుదించి బుధవారం నుంచి వెయ్యి(1000)టిక్కెట్లకే పరిమితం చేశారు. ఇందులో ఆన్‌లైన్‌లో రోజుకు 750 టిక్కెట్లు , ఆఫ్‌లైన్‌లో 250 టిక్కెట్లు జారీచేసేలా చూస్తున్నారు. సామాన్యభక్తులకు మరింత మందికి స్వామివారి దర్శనం చేయించాలనే కారణంతోనే శ్రీవాణి దర్శనం టిక్కెట్ల కోత విధించినట్లు టిటిడి వర్గాలు వెల్లడించాయి. అంతేగాక విమానప్రయాణీకులకు సౌలభ్యంగా రోజువారీగా శ్రీవాణి దర్శనం టిక్కెట్లు జారీపై కూడా కొన్ని షరతులు విధించింది.

**తిరుపతిలో కౌంటర్‌కు గ్రహణం!:** హిందూ సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేయడంతో బాటు ఏడుకొండల వెంకన్న మహత్యాన్ని మరింతగా ప్రపంచానికి చాటిచెప్పేలా, మారుమూల వెనుకబడిన గ్రామాల్లో ప్రజలు హిందూ మతంపై విశ్వాసం కలిగిఉండేలా చూడటానికి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా విఐపి బ్రేక్ దర్శనాలను టిటిడి మూడేళ్ళ క్రిందట ప్రవేశపెట్టింది. ఇందులో 10వేల రూపాయలు ట్రస్ట్‌కు విరాళంగా, 500 రూపాయలు బ్రేక్ దర్శనం టిక్కెట్‌గా నిర్ణయించారు. రోజువారీగా శ్రీవాణి దర్శనాలకు డిమాండ్ పెరిగింది. ఆన్‌లైన్ తోబాటు ఆఫ్‌లైన్‌లోనూ టిక్కెట్లు జారీచేస్తున్నారు. గత నవంబర్ వరకు తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో ఉన్న శ్రీవాణి దర్శనం టిక్కెట్ కౌంటర్లను తిరుపతి మాధవం విశ్రాంతినిలయంకు మార్పుచేశారు. ఆ తరువాత ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన ఒత్తిళ్ళతో అదనంగా రేణిగుంట విమానాశ్రయంలోనూ శ్రీవాణి దర్శనం టిక్కెట్ ప్రత్యేక కౌంటర్‌ను టిటిడి గతనెలలో ప్రారంభించింది. విమానప్రయాణీకుల నుంచి వస్తున్న స్పందనతో తిరుపతిలోని మాధవంలో ఉన్న శ్రీవాణిదర్శనం టిక్కెట్ కౌంటర్‌ను పూర్తిస్థాయిలో మంగళవారం నుంచి మూసివేశారు. తిరుపతి మాధవంలోనూ జారీచేస్తున్న శ్రీవాణి దర్శనం టిక్కెట్ల కౌంటర్‌ను మూసివేసి విమానాశ్రయంలో కౌంటర్‌లో మాత్రమే ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి టిక్కెట్ జారీచేసేలా చూ స్తున్నారు.

విమానంలో ప్రయాణించిన ప్రయా ణీకులు టిక్కెట్‌పై ఎయిర్‌లైన్స్ రెఫరెన్స్‌తో ఉన్న పిఎన్ఆర్ నంబర్ నమోదు చేయడంతోబాటు దర్శనం టిక్కెట్‌క బోర్డింగ్ పాస్‌ను జతచేయాల్సి ఉంది.

## ఓబులాపురం మైనింగ్ పిటిషన్లు గ్రీన్ బెంచ్‌కు బదలీ

**విజయవాడ,జనవరి 10,ప్రభాతవార్త ప్రతినిధి:** ఓబులాపురం మైనింగ్ కార్యకలాపాలపై దాఖలైన పిటీషన్లను గ్రీన్‌బెంచికు సుప్రీం కోర్టు బదిలీ చేసింది. మైనింగ్ కొనసాగింపుపై సుప్రీం కోర్టు గ్రీన్ బెంచ్ విచారణ చేయనుంది. ఓఎంసి త్వకాల్లో హద్దులు చెరిపిన అంశం పరిగణలోకి తీసుకోవాలని పేర్కొంది. భూగర్భ తవ్వకాలు ఎక్కడి వరకు వెళ్తాయో చెప్పలేమంటూ ఆస్ట్రేలియా భూగర్భ మైనింగ్ వ్యవహారాన్నిఏ ప్రస్తావించింది. మైనింగ్ కొనసాగింపుకు ఎపీ అంగీకారం తెలిపితే సరిపోదని, కర్ణాటక అనుమతి అవసరమని సుప్రీం కోర్టు స్పష్టంచేసింది. సరిహద్దు వివాదంతో సంబంధం లేదని ఓఎంసీ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదించారు. ప్రస్తుతం ఏపీలోనే మైనింగ్ జరుగుతోందని, కర్ణాటకలో అభ్యంతరాలేమీ ≫2

## అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలి



### డిజిపికి చంద్రబాబు లేఖ
### తక్షణమే చర్యలు తీసుకోవాలి
### తమ కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్

**మంగళగిరి,జనవరి 10 ప్రభాతవార్త :** కుప్పం సహా పలు నియోజకవర్గాల్లో టిడిపి కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారంటూ టిడిపి అధినేత నారా చంద్రబాబు రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డికి లేఖరాశారు. పోలీసులే ఫిర్యాదుదారులుగా టిడిపి మద్దతుదారులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. సెక్షన్ 307దుర్వినియోగం చేసి టిడిపి కార్యకర్తలను వేదిస్తున్నారని తెలిపారు. సెక్షన్ 307విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాల ఉల్లంఘన జరుగుతుందని స్పష్టంచేశారు. కుప్పం, పుంగనూరు, మాచర్ల తదితర ప్రాంతాల్లో అక్రమ అరెస్టులను వేంటనే ఆపాలని చంద్రబాబు తన లేఖలో విజ్ఞప్తి చేశారు. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 307ప్రకారం హత్యాయత్నం కింద ఎఫ్ఐఆర్ దాఖలు చేయడానికి అవసరమైన నిబంధనలు సుప్రీం కోర్టు స్పష్టంచేసింది. ఘటనలో ఉపయోగించిన ఆయుధం, స్వభావం, గాయం, దాడికి ఎంచుకున్న శరీరభాగం, ఉద్దేశ్యాన్ని నిర్ధారించుకొని మాత్రమే సెక్షన్ 307పెట్టాల్సి ఉందని విపులీకరించింది. నాడు డ్యూటీలో ఉన్న పోలీసులు పోలీసు యూనిఫాం,నేమ్ బ్యాడ్జి ధరించలేదు. అదే తరహాలో నేడుకూడా మఫ్టీలో ఉన్న పోలీసులే బాధితులను అరెస్టు చేస్తున్నారు. కుప్పం అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఈశ్వరప్ప, గణేష్‌లను యూనిఫాంలో లేని వ్యక్తులు వెళ్ళి అరెస్టు చేశారు. అరెస్టు గురించి కుటుంబ సభ్యులకు సమాచారం కూడా ఇవ్వలేదు. ప్రకాష్, వాసు, జమీర్, శేషులను కుప్పం రూరల్ పోలీసులు ఎఫ్ఐఆర్‌లో 'ఇతరులు' అని పేర్కొని, వారిని అరెస్టు చేశారు. ఇదే ధోరణి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ పుంగనూరు, మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరుగుతోంది. పోలీసులు ఇటువంటి చర్యలకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు, పోలీసులు మా పార్టీ కార్యకర్తలను నేరస్తులుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించకుండా అధికార వైసీపీ నేతలకు కొమ్ము కాస్తున్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి పోలీసులకు శిక్ష తప్పదు, పోలీసు శాఖ అధిపతిగా మీరు అధికార దుర్వినియోగాన్ని నియంత్రించే ప్రయత్నం చేయాలి. ఇలాంటి వేదింపులు, అరెస్టులను వెంటనే ఆపాలి, కుప్పం, పుంగనూరు, మాచర్ల నియోజకవర్గాల్లో అక్రమంగా అదుపులోనికి తీసుకున్న మా కార్యకర్తలను బేషరతుగా విడుదల చేయాలి. అంటూ డిజిపిని ఉద్దేశించి చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు.



అబ్దుల్ అజీజును హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

# కావలిలో టెన్షన్..టెన్షన్

శేఖర్ బురఖా వేసుకొని కావలి పట్టణంలోని ఏరియా వైద్యశాల వద్ద జాతీయ రహదారిపై వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం అందజేసి ఆయన జై తెలుగుదేశం, జై చంద్రబాబు అని నినాదాలు చేయడంతో విగ్రహం చుట్టు పహరా కాస్తున్న పోలీస్ బలగాలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. పోలీసులు మాయచేసి దళిత నేత చంద్రశేఖర్ చేసిన తీరు తీవ్ర సంచలనం సృష్టించింది. తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం, జనసేన, సిపిఐఎంయల్, దళిత నేతలు దాదాపుగా 45 మంది పైచిలుకు అరెస్ట్ చేశారు. వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

**సోమిరెడ్డి ఇంటిని చుట్టుముట్టిన పోలీసులు:** వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఈ రాష్ట్రంలో జగన్ నియంతృత్వ పరిపాలనతో ప్రజాస్వామ్యమే ప్రశ్నార్థకంగా మారిందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. చలో కావలి కార్యక్రమాన్ని టీడీపీ ఎస్సీ నేతలు ఆధ్వర్యంలో చేపట్టిన విషయం విదితమే. ఆ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు నెల్లూరు రూరల్ నియోజకవర్గం అల్లీపురంలో ఉన్న సోమిరెడ్డి నివాసంలో చంద్రమోహన్‌రెడ్డిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని వర్గాల వారిపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు పెరిగిపోయాయని ఆరోపించారు. పోలీసుల చేతిలో కొందరు లాకప్ డెత్ అయితే మరికొందరు పోలీసుల చిత్రహింసలను భరించలేక ఆత్మహత్య చేసుకున్నారన్నారు.

**అబ్దుల్‌అజీజ్ హౌస్ అరెస్టు:** టీడీపీ నేతలు, కార్యకర్తలు చట్టానికి కట్టుబడి ఉన్నామని కాబట్టే తమ నేతలు, కార్యకర్తలు అన్ని వర్గాల వారిపై వైసీపీ నేతలు దాడులు చేస్తున్నా తాము విధ్వంసాలకు పాల్పడడం లేదని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. నగరంలోని హరనాథపురంలోని నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అబ్దుల్‌అజీజ్‌ని ఆయన నివాసంలో ఛలో కావలి కార్యక్రమానికి వెళ్ళకుండా పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈసారి నుండి నిరసనలకు అనుమతి కోరుతూ లేఖలు ఎలా రాయాలో ఎస్పీతో వర్క్‌షాప్ పెట్టి పోలీసు డిపార్ట్‌మెంటు ఒక ఫార్మాట్‌ను విడుదల చేయాలని అబ్దుల్‌అజీజ్ డిమాండ్ చేశారు. పోలీసులు అబ్దుల్‌అజీజ్ హౌస్ అరెస్టు చేశారని తెలుసుకున్న టీడీపీ శ్రేణులు భారీ సంఖ్యలో ఆయన నివాసం వద్దకు చేరుకున్నారు.

## తెలంగాణ తాత్కాలిక సిఎస్‌గా రామకృష్ణారావు?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి 10:** తెలంగాణ కేడర్ నుంచి రిలీవ్ చేస్తూ సోమేశ్‌కుమార్‌పై హైకోర్టు తీర్పు,డీవోపీటీ ఉత్తర్వులు వెలువడిన నేపథ్యంలో ఆయన స్థానంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎవరు నియమితులు అవుతారనేది ఉత్కంఠంగా మారింది. సిఎస్ విషయంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఏం చేస్తారన్నది ఆసక్తి రేపుతోంది. డీవోపీటీ ఆదేశాలకు అనుగుణంగా సోమేశ్‌కుమార్‌ను విధుల నుంచి రిలీవ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు కొత్త సిఎస్‌ను నియమించాల్సి ఉంటుంది. ఈ విషయంలో సిఎం కెసిఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. రాష్ట్ర కేడర్‌లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో పలువురు ఉన్నారు. వసుధా మిశ్రా,రాణి కుమిదిని, శాంతికుమారి, శశాంక్ గోయల్,సునీల్ శర్మ, రజత్‌కుమార్,రామకృష్ణారావు, అర్వింద్ కుమార్ ఉన్నారు. వీరిలో వసుధా మిశ్రా,శశాంక్ గోయల్,అశోక్‌కుమార్ కేంద్ర సర్వీసుల్లో ఉన్నారు. రాణికుమిదిని కార్మిక శాఖ, శాంతికుమారి అటవీ శాఖ బాధ్యతల్లో ఉన్నార్రు, సునీల్ శర్మ ఇంధన శాఖ, రజత్‌కుమార్ నీటిపారుదల శాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రామకృష్ణారావు ఆర్థిక శాఖ,అర్విందకుమార్ మున్సిపల్ శాఖ బాధ్యతల్లో ఉన్నారు.

# చిన్నారులకు పౌష్టికాహారం

పూర్వ ప్రాథమిక విద్యాలయాలుగా మనం మారుస్తున్నామంటే అక్కడ ఆటపాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్చుకునే పిల్లలకు ఆంగ్ల మాధ్యమం కీలకంగా బోధన చేస్తా మన్నారు. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుం టున్న పరిణామాలకు అనుగుణంగా ఎటువంటి పోటీనైనా తట్టుకునే సృజనాత్మకత,నిపుణత చిన్నతనం నుంచే అభివృద్ధి చెందాలన్నారు.ప్రభుత్వరంగ విద్యాసంస్థల విద్యార్థులు అత్యున్నతస్థాయిలో నిర్వహించే కార్పోరేట్ విద్యాసంస్థలకన్నా మెరుగైన విద్యాపరిజ్ఞానాన్ని అందించేస్థితిలో పటిష్టంగా ఉంటాయన్నారు..అంగన్‌వాడిల్లో నాడు,నేడు కార్యక్రమం విష యంలో అధికారులు అత్యంత అంకిత భావంతో వ్యవహరిం చాలన్నారు.రక్తహీనత, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారాం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజుల పాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలా మృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా 47,287 అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుచేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అనసం, పప్పు, కూరగాయలు లేదా ఆకు కూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండు ఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. అం గన్‌వాడీల్లో కొత్తగా ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేసామన్నారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత, పౌష్టికతల విషయంలో కచ్చితంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు.వీటిని నూతనంగా అందుబాటులోకి వచ్చిన సూపర్‌వైజరులు నిరంతరం పర్యవేక్షించి,ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీలో కచ్చితంగా సార్టెక్స్ రైస్‌ను అందించాల న్నారు. పిల్లలకు ఇచ్చే న్యూట్రిషన్ కిట్ నాణ్యత కచ్చితంగా అత్యున్నత ప్రమాణాలతో ఉండాలన్నారు. మహిళా,శిశు ఈ సమీక్షా సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి కెవి ఉషశ్రీ చరణ్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవి చంద్ర.పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, పౌరసరఫరాశాఖ ఎండీ జీ.వీర పాం డ్యన్, మార్క్‌ఫెడ్ ఎండీ రాహుల్ పాండే మహిళా శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ ఎ,సిరి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.



మంగళవారం న్యూఢిల్లీలో జాయింట్ ఇండో-యుకె అకడమిక్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న కేంద్రమంత్రి జితేంద్ర సింగ్

# పారిశ్రామిక పార్కులు

నిక్‌డిట్ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. కృష్ణపట్నం పార్కులో 2,500 ఎకరాల్లో అభివృద్ధికి రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికకు ఆమోదం తెలుపుతూ కేంద్రం రూ.1,314 కోట్లు మంజూరు చేసింది. త్వరలోనే కృష్ణపట్నం పార్కు పనులకు టెండర్లు పిలవనున్నట్లు ఏపీఐఐసీ ఉన్నతాధికారి తెలిపారు. అదేవిధంగా శ్రీకాళహస్తిలో 2500 ఎకరాల్లో, కొప్పర్తిలో 2596 ఎకరాల్లో నక్కపల్లిలో 3196 ఎకరాల్లో పార్కులను అభివృద్ధి చేయడానికి నిక్‌డిట్ నిధులతో మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తున్నట్లు, ఓర్వకల్లుకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారు చేస్తున్నట్లు వివరించారు. విద్యుత్, నీరు అందిస్తే ఎంత ధరైనా చెల్లించడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. రాయితీల కంటే మౌలిక వసతుల ప్రమాణాల నివేదిక, ఐఎస్‌బి, అసోచామ్ వంటి సంస్థల రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టం చేశారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఈ పారిశ్రామిక పార్కుల్లో ఉమ్మడి మౌలిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్యుత్, నీరు నిరంతరాయంగా అందించే విధంగా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. కొప్పర్తి, శ్రీకాళహస్తి, పారిశ్రామిక పార్కులకు సోమశిల జలాశయం నుంచి ఓర్వకల్లుకు శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి, విశాఖపట్నంలోని పరిశ్రమలకు పోలవరం ద్వారా నీరందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ పారిశ్రామిక పార్కులను జాతీయ రహదారులకు అనుసంధానం చేస్తూ అంతర్గత రహదారుల అభివృద్ధి, ఉమ్మడి మురుగునీటి శుద్ధి వంటి ఇతర మౌలిక వసతులు కల్పించనున్నారు. ఈ క్రమంలో ఈ పార్కుల అభివృద్ధి,నిర్దిష్ట వ్యవధిలో ఇవన్నీ అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జగన్ తాజాగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## ఓబులాపురం మైనింగ్ పిటిషన్లు గ్రీన్ బెంచ్‌కు బదిలీ

లేవన్నారు. దీనిపై స్పందించిన ధర్మాసనం కర్ణాటకలో మైనింగ్ మొత్తం పూర్తయ్యిందా అని ప్రశ్నించింది.తరువాత చర్యల్లో భాగంగా సుప్రీం కోర్టు ధర్మాసనం ఓబులాపురం మైనింగ్ కార్యకలాపాలపై దాఖలైన పిటిషన్లను గ్రీన్‌బెంచికు బదిలీ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది.

# ప్రజల్లోనే ఉంటా.. ప్రజల్లోనే చస్తా: పొంగులేటి

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, జనవరి 10:** అవకాశం, అవసరం ఉన్న ప్రతి చోట తనను వాడుకుని వదిలేశారని, అధికార మదంతో బీఆర్ఎస్ పార్టీ నేతలు తనను, తన అనుచరులను పెడుతున్న ఇబ్బందులకు ప్రజా క్షేత్రంలో శిక్ష తప్పదని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికార బీఆర్ఎస్‌కు హెచ్చరిక చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ వేడిని రగిల్చిన పొంగులేటి కొత్త ప్రయాణానికి పినపాక నియోజకవర్గం వేదికగా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి కార్యకర్తలు, తన అనుచరుల అభీష్టం మేరకు భవిష్యత్తు ప్రణాళిక నిర్ణయించుకునేందుకు తొలి సమావేశాన్ని పినపాక నియోజకవర్గంలోని మణు గూరు కేంద్రంలో నిర్వహించారు. మంగళవారం స్థానిక సమ్మక్క సారక్క గుడి వద్ద నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న 1000 మంది ముఖ్య అనుచరగణంతో శ్రీనివాసరెడ్డి బృందం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించింది. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార బీఆర్ఎస్ పార్టీపై, పార్టీ అదినాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ హామీ మేరకు గులాబి కండువా కప్పుకున్న తనకు ఆదినుంచి అవమానాలే ఎదురయ్యాయన్నారు. సందర్భం వచ్చినప్పుడు ప్రతి అంశాన్ని కూలంకుశంగా అనుచరులతో పంచుకోవడానికి మరో వేదిక ఎంచుకుంటానన్న పొంగులేటి ఇప్పటి వరకు జరిగిన ఇబ్బందులు దిగమింగుకుని ప్రయాణం చేస్తున్నామన్నారు. 2023 నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా జనవరి 1న తమకు జరిగిన అవమానాలను మీడియా ముందు వ్యక్తపరిచి నందుకు గింజుకుం టున్న అధినాయకత్వం ఇన్నాళ్లపాటు తాము పడుతున్న ఇబ్బందులకు ఏదైనా భరోసా ఇచ్చారా అని ప్రశ్నించారు. మాటలు చెప్పి కాలయాపన చేసి కార్యకర్తలను, నాయకులను మోసం చేసేది లేదని, ప్రత్యామ్నాయం తప్పదని తన మనస్సులోని మాటను బయట పెట్టారు. రాబోయే ఎన్నికల్లో తనను నమ్ముకుని ప్రజా క్షేత్రంలో ప్రజాప్రతిని ధులుగా ప్రజలకు సేవలు అం దించాలనుకున్న ప్రతి ఒక్కరు పోటీలో ఉంటారని ఆయన స్పష్టం చేశారు.

| SINGAM KUIL GREEN TUESDAY DrawDate on:10/01/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:169 | DAY - KUIL SERIES Dr No:169 |
| 1st Prize Rs.100000/- 454565 | 1st Prize Rs.100000/- 765389 |
| 2nd Prize Rs.7000/- 31338 | 2nd Prize Rs.7000/- 00869 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06500 12754 23286 25415 30702 | 00346 06647 10781 10974 28264 |
| 35450 55079 60598 84159 95393 | 40837 72827 83355 86247 98196 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2013 2462 3213 5520 6089 6138 8137 | 3540 3990 3997 4082 4829 5365 5660 |
| 8717 9070 9378 | 5899 8377 9947 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0981 1839 1887 4118 4893 5035 7742 | 2272 2327 2971 4119 4687 6097 6358 |
| 9361 9406 9531 | 6995 9142 9350 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0197 1509 3002 4583 6066 7492 9035 | 0064 1411 3463 4664 6466 7776 8958 |
| 0202 1567 3390 4780 6072 7740 9186 | 0154 1831 3705 4683 6551 7788 8975 |
| 0323 1900 3463 4828 6314 7822 9311 | 0235 1904 3796 4721 6592 7809 9024 |
| 0379 1938 3737 4835 6326 7965 9338 | 0236 2019 3837 4833 6734 7824 9114 |
| 0400 2138 3774 4868 6398 7973 9348 | 0339 2204 3854 4932 6765 7939 9290 |
| 0617 2347 3811 4955 6454 8157 9436 | 0363 2228 3867 4952 6813 8108 9548 |
| 0650 2368 3857 5220 6518 8194 9479 | 0523 2336 3869 5011 6819 8224 9549 |
| 0709 2479 3883 5276 6573 8213 9748 | 0541 2611 3886 5371 6888 8270 9670 |
| 0790 2483 4195 5281 6675 8351 9788 | 0639 2682 3984 5406 6924 8349 9911 |
| 0824 2593 4208 5282 6761 8513 9852 | 0662 2686 4100 5424 7303 8356 9944 |
| 0889 2594 4383 5283 6931 8697 | 0665 2711 4112 5597 7449 8624 |
| 0931 2690 4403 5291 6995 8854 | 0914 2755 4179 5844 7461 8696 |
| 1141 2777 4529 5472 7175 8951 | 1140 2886 4303 6030 7648 8751 |
| 1195 2822 4533 5703 7213 8964 | 1254 3035 4534 6116 7677 8795 |
| 1222 2896 4572 5883 7468 9011 | 1397 3063 4593 6328 7723 8933 |

| ROSA DEER SUPER TUESDAY DrawDate on:10/01/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:169 | DAY - DEER SERIES Dr No:169 |
| 1st Prize Rs.100000/- 348715 | 1st Prize Rs.100000/- 338974 |
| 2nd Prize Rs.7000/- 47623 | 2nd Prize Rs.7000/- 94057 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05497 08179 20424 36401 62136 | 05483 11089 13800 16955 25441 |
| 74326 75589 75929 85003 97252 | 26703 33974 74041 91265 96205 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0311 0370 0572 1836 1862 3484 5000 | 1282 2515 3330 4442 5372 6161 7907 |
| 6048 9055 9556 | 8310 9415 9708 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1654 2347 2860 4938 5358 6700 8438 | 0407 1954 4356 5369 5871 7132 7550 |
| 8651 9785 9804 | 7567 8032 8529 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0099 1147 2716 4697 6491 7726 8661 | 0008 1147 2885 4561 6141 7554 8853 |
| 0288 1353 2952 4816 6502 7883 8707 | 0134 1227 2988 4911 6227 7726 8902 |
| 0290 1357 3168 4982 6838 7892 8742 | 0238 1279 3277 5123 6262 7802 8992 |
| 0329 1392 3234 5145 6921 7904 8782 | 0297 1634 3361 5310 6426 7880 9055 |
| 0369 1408 3273 5484 6941 8039 8834 | 0394 1648 3382 5328 6615 7960 9070 |
| 0471 1495 3281 5615 6996 8059 8862 | 0466 1705 3440 5520 6679 8192 9154 |
| 0665 1596 3288 5679 6997 8129 8996 | 0495 1711 3454 5538 6695 8285 9163 |
| 0736 1883 3609 5792 7035 8143 9018 | 0613 1865 3582 5547 6718 8309 9165 |
| 0787 1899 3704 5895 7180 8233 9223 | 0747 1935 3616 5658 6846 8371 9750 |
| 0877 1937 3813 6117 7281 8410 9559 | 0825 2494 3822 5705 6929 8431 9841 |
| 0932 1959 3853 6133 7334 8448 | 0860 2576 3947 5819 6931 8464 |
| 0968 2127 4495 6227 7473 8480 | 0948 2694 4198 5873 6963 8559 |
| 1087 2172 4506 6248 7503 8510 | 0983 2799 4274 6047 6984 8595 |
| 1091 2416 4579 6309 7601 8572 | 1060 2813 4443 6081 7210 8720 |
| 1113 2610 4608 6440 7617 8582 | 1146 2832 4536 6138 7299 8817 |

| THANGAM VAIRAM CHANCE TUESDAY DrawDate on:10/01/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:169 | DAY - VAIRAM SERIES Dr No:28 |
| 1st Prize Rs.100000/- 537436 | 1st Prize Rs.50000/- 176428 |
| 2nd Prize Rs.7000/- 27344 | 2nd Prize Rs.7000/- 56700 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02414 09448 25061 28816 31009 | 03621 33765 56904 64286 65110 |
| 43252 45845 72145 87119 95090 | 69892 75897 91376 93138 98097 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1930 2164 2583 2923 3489 4126 6203 | 1446 1688 2441 2883 3338 5644 6262 |
| 6395 6517 7301 | 7057 8578 9526 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2942 3002 3871 4130 4511 4513 5303 | 1304 1316 1477 2194 5156 5932 7110 |
| 6477 7761 9988 | 8175 8301 8551 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0075 1352 2343 4780 6062 7562 9034 | 0042 2047 3512 5538 6369 8036 9350 |
| 0364 1357 2366 4878 6192 7576 9049 | 0046 2095 3516 5626 6506 8046 9527 |
| 0415 1533 2436 4927 6480 7582 9266 | 0236 2121 3525 5635 6521 8195 9585 |
| 0443 1632 2717 5018 6509 7625 9295 | 0390 2184 3730 5726 6696 8226 9668 |
| 0652 1792 2896 5072 6678 7725 9337 | 0403 2478 3802 5799 6852 8350 9688 |
| 0691 1793 3038 5099 6735 7975 9410 | 0671 2733 4069 5813 7230 8419 9780 |
| 0800 1798 3043 5240 6768 8018 9546 | 0732 2850 4115 5879 7310 8479 9798 |
| 0945 1923 3115 5332 6838 8131 9748 | 0774 3022 4178 5936 7348 8621 9852 |
| 1097 1973 3349 5402 6959 8224 9840 | 0929 3126 4517 5973 7356 8860 9981 |
| 1160 1996 3384 5449 6985 8610 9896 | 1009 3258 4693 6055 7479 8877 9998 |
| 1205 2084 3545 5502 7016 8690 | 1053 3325 4723 6155 7682 9004 |
| 1216 2090 4051 5507 7289 8759 | 1665 3328 4902 6168 7736 9086 |
| 1236 2101 4185 5753 7348 8799 | 1937 3359 5032 6211 7826 9197 |
| 1262 2116 4342 5782 7446 8895 | 2010 3380 5158 6319 7952 9332 |
| 1350 2152 4709 5922 7460 8964 | 2024 3430 5189 6356 8010 9334 |

| NALLANERAM MANI CHANCE TUESDAY DrawDate on:10/01/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:169 | DAY - MANI SERIES Dr No:28 |
| 1st Prize Rs.50000/- 447828 | 1st Prize Rs.50000/- 682159 |
| 2nd Prize Rs.7000/- 57311 | 2nd Prize Rs.7000/- 61585 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16246 20445 27811 30272 33096 | 11331 34231 50186 51019 52872 |
| 47412 49557 56333 69695 82538 | 58802 62925 84655 89526 89625 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0273 2068 2405 2472 4692 5070 7356 | 1468 1600 2156 2212 4022 4682 6256 |
| 8351 8664 9733 | 7000 9186 9693 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0543 1488 2804 3087 3364 3731 3906 | 2530 2584 2802 3123 4509 5507 5930 |
| 4078 8443 9842 | 6703 7835 9132 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0060 1360 3254 4679 5430 7370 8557 | 0092 2297 3719 5456 6510 7659 8936 |
| 0103 1364 3501 4874 5535 7539 8636 | 0111 2316 3854 5575 6549 7672 8985 |
| 0312 1593 3551 4881 5574 7563 8639 | 0347 2346 3894 5647 6572 7776 9148 |
| 0432 1669 3600 4926 5587 7633 8890 | 0632 2349 4090 5858 6649 7890 9577 |
| 0484 1834 3692 4973 5944 7724 9093 | 0714 2365 4279 6053 6798 7918 9645 |
| 0522 1892 3803 5033 6210 7769 9170 | 0773 2477 4505 6066 6824 8005 9727 |
| 0798 2111 3847 5095 6539 7798 9373 | 0853 2663 4565 6138 6827 8024 9868 |
| 0865 2270 3852 5133 6570 7951 9477 | 0854 3020 4840 6165 6846 8058 9879 |
| 0881 2287 4009 5155 6637 8061 9621 | 0887 3066 4982 6203 6944 8079 9888 |
| 0984 2438 4085 5206 6645 8252 9911 | 1109 3159 5047 6205 6964 8127 9946 |
| 1010 2447 4188 5337 6967 8263 | 1333 3169 5091 6377 7130 8287 |
| 1045 2495 4407 5341 6989 8266 | 1838 3178 5168 6426 7368 8368 |
| 1166 2545 4619 5343 7010 8364 | 1845 3331 5275 6469 7413 8570 |
| 1177 2919 4628 5372 7027 8374 | 1881 3399 5411 6479 7553 8680 |
| 1297 3038 4651 5419 7099 8383 | 2096 3453 5419 6499 7627 8681 |

| KUMARAN VISHNU MOON TUESDAY DrawDate on:10/01/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:169 | DAY - VISHNU SERIES Dr No:169 |
| 1st Prize Rs.50000/- 428343 | 1st Prize Rs.50000/- 934454 |
| 2nd Prize Rs.7000/- 34912 | 2nd Prize Rs.7000/- 62758 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04715 05175 05872 11041 17149 | 06195 31835 38067 51579 60660 |
| 45604 62136 81925 89721 99243 | 61803 63072 82542 88785 99048 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1659 2013 5102 5299 5435 6625 7214 | 2140 5264 6143 6579 6840 7961 8422 |
| 7713 7747 7951 | 8595 8742 9522 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0308 0547 2464 3043 4000 5224 5697 | 1065 2394 3788 4018 5377 7075 7299 |
| 5848 6461 7657 | 8060 8371 9012 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 1547 2526 4895 6335 7654 9361 | 0064 1901 2976 4767 6370 7648 9145 |
| 0038 1651 2533 4985 6388 7744 9390 | 0069 1943 3180 4868 6485 7687 9211 |
| 0102 1761 2767 5107 6471 7923 9421 | 0147 1953 3363 4905 6732 7700 9374 |
| 0385 1810 3045 5391 6622 8057 9507 | 0189 2009 3564 5099 6757 7744 9482 |
| 0418 1823 3689 5518 6680 8070 9630 | 0482 2220 3660 5192 6819 7840 9580 |
| 0442 1852 3746 5529 6701 8298 9679 | 0518 2354 3830 5231 6979 8043 9606 |
| 0830 1938 3866 5670 6765 8322 9856 | 0631 2411 4061 5252 6980 8055 9710 |
| 0856 2038 3898 5741 6831 8412 9906 | 0714 2489 4091 5390 7014 8202 9816 |
| 0960 2120 4146 5757 6876 8561 9907 | 0768 2574 4409 5611 7058 8352 9832 |
| 1118 2148 4309 5901 6892 8719 9931 | 0826 2617 4467 5624 7211 8525 9957 |
| 1381 2239 4694 5912 6977 8773 | 1071 2690 4483 5635 7309 8558 |
| 1387 2267 4701 6100 7070 8829 | 1311 2716 4554 5888 7339 8864 |
| 1399 2292 4743 6132 7178 8953 | 1332 2876 4577 6002 7360 8922 |
| 1421 2437 4803 6323 7248 9028 | 1691 2903 4663 6070 7521 8994 |
| 1481 2520 4843 6331 7320 9220 | 1832 2940 4701 6108 7545 9064 |

| SWARNALAXMI LION CORAL TUESDAY DrawDate on:10/01/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:169 | DAY - LION SERIES Dr No:28 |
| 1st Prize Rs.50000/- 258201 | 1st Prize Rs.50000/- 357962 |
| 2nd Prize Rs.7000/- 71435 | 2nd Prize Rs.7000/- 79260 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14572 25483 36302 47236 58839 | 13732 24754 35140 46405 46993 |
| 69438 71713 82473 82900 93725 | 57654 68644 79818 81729 92727 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1292 2343 2672 5650 6164 6503 7188 | 0324 1032 4708 4965 5297 6992 7600 |
| 7781 8857 9552 | 8538 9700 9752 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0114 0700 1975 2764 2895 4785 5619 | 1955 2750 4211 4593 5074 6054 6435 |
| 6434 7003 9034 | 7049 8204 9944 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0101 1749 2593 4196 5748 7643 9097 | 0041 1321 2393 4761 6229 7633 9062 |
| 0293 1858 2603 4248 5873 7737 9424 | 0095 1344 2454 4765 6372 7664 9088 |
| 0722 1972 2724 4291 5969 7743 9501 | 0115 1406 3025 4978 6387 7791 9171 |
| 1063 2082 3014 4514 6051 7958 9524 | 0346 1442 3152 5025 6395 7902 9216 |
| 1097 2126 3149 4667 6200 8108 9730 | 0399 1550 3408 5083 6457 7966 9452 |
| 1110 2187 3197 4796 6294 8168 9845 | 0434 1628 3590 5127 6528 7970 9582 |
| 1261 2290 3341 4874 6370 8281 9877 | 0565 1669 3684 5154 6830 7988 9655 |
| 1301 2302 3407 5046 6382 8324 9933 | 0601 1682 3823 5316 7109 8005 9748 |
| 1327 2333 3560 5104 6386 8326 9940 | 0606 1870 3996 5539 7208 8106 9833 |
| 1353 2353 3621 5227 6412 8441 9972 | 0757 1895 4041 5735 7319 8123 9838 |
| 1355 2384 3642 5299 6552 8775 | 0798 1980 4265 5834 7347 8537 |
| 1422 2483 3800 5526 7105 8829 | 1149 2057 4484 5886 7471 8578 |
| 1458 2487 3837 5586 7194 8865 | 1158 2158 4533 5970 7506 8710 |
| 1595 2539 4063 5589 7338 8880 | 1173 2285 4580 5973 7510 8852 |
| 1608 2551 4161 5633 7490 9006 | 1189 2392 4597 6078 7610 9055 |



ఫాతిమా ఇంటి వద్ద సామాన్లను ధ్వంసం చేసిన దృశ్యం

# బెజవాడలో ఉద్రిక్తత

ల గురించి అడిగితే డబ్బులిస్తేనే పెన్షన్లు,ఇళ్ళు ఇస్తామని స్థానిక వార్డ్ వాలెంటీర్ దురుసుగా జవాబిస్తోందని దేవినేని అవినాష్ దృష్టికి తీసుకెళ్ళింది. స్థానికులు కొంత మంది సదరు ఘటనను వీడియో ద్వారా వైరల్ చేశారు.దాంతో మంగళవారం ఉదయం గడప గడపకు కార్యక్రమానికి ముందుగానే 15 మంది వైసిపి మహిళా కార్యకర్తలు షేక్ ఫాతిమా ఇంటి వద్దకు వెళ్ళి వివాదానికి దిగి,వస్తువులను ధ్వంసం చేశారు. వెంట తెచ్చుకున్న కారం జల్లి కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డారు. చుట్టుపక్కల వారు అడ్డు రాగా సదరు మహిళ ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తులు వారి కళ్ళల్లో కారం కొట్టి మూకుమ్మడిగా దాడి చేశారు. స్థానికులు రాగా వారందరూ అక్కడి నుండి పరారయ్యారని భాధితురాలు ఆరోపిస్తోంది. ఈ దాడిలో తులసి, సుల్తాన అనే మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న కృష్ణలంక సిఐ దుర్గారావు భాధితులను స్టేషన్‌కు తరలించారు.ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు సమాచారం.

# తెలంగాణ సిఎస్ సోమేశ్ ఎపికి..

కొన్ని నెలల క్రితం తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా, సిఎస్ సోమేశ్‌కుమార్ క్యాడర్ కేటాయింపు వివాదంపై ఎట్టకేలకు కీలక తీర్పును హైకోర్టు వెలువరించింది. ఈ వ్యవహారంలో గతంలో కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణలో సిఎస్ సోమేశ్‌కుమార్ కొనసాగింపును రద్దు చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సోమేశ్‌కుమార్ 2019 డిసెంబర్ 31న బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలో మూడేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న తొలి సిఎస్‌గా సోమేశ్‌కుమార్ నిలిచారు. దేశంలో సుదీర్ఘంగా కొనసాగుతున్న సిఎస్‌లలో సోమేశ్‌కుమార్ ఒకరుగా ఉన్నారు. రెవెన్యూ,అబ్కారీ,వాణిజ్య పన్నులు,స్టాంపులు-రిజిస్ట్రేషన్లు,భూ పరిపాలన కమిషనర్ వంటి కీలక పోస్టులనూ ఆయనే నిర్వహిస్తున్నారు. భూ రికార్డుల కంప్యూటీకరణకు ఉద్దేశించిన ధరణి వెబ్‌సైట్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. 2023 డిసెంబర్ 31 వరకు సోమేశ్‌కుమార్ పదవీకాలం ఉండగా, తాజాగా హైకోర్టు తీర్పుతో తదుపరి కార్యాచరణపై ఆసక్తి నెలకొంది. తెలంగాణలో సోమేశ్‌కుమార్ కొనసాగింపును రద్దు చేస్తూ హైకోర్టు తీర్పును ఇచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో భేటీ అయ్యారు. ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్‌ను కలిసిన సోమేశ్‌కుమార్ తాజా పరిణామాలపై చర్చించారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం నుంచి తెలంగాణలో వివిధ హోదాల్లో కొనసాగిన సోమేశ్ సిఎస్‌గా మూడేళ్లపాటు పదవీకాలం పూర్తి చేసుకున్నారు. తెలంగాణలో సోమేశ్ కొనసాగింపును రద్దు చేస్తూ హైకోర్టు తీర్పును ఇవ్వడంతో దీనిపై ఆయన అప్పీల్‌కు వెళ్లాలని భావించారు. తీర్పు అమలుకు, అప్పీల్‌కు వెళ్లేందుకు మూడు వారాల గడువు ఇవ్వాలని సోమేశ్‌కుమార్ న్యాయవాది హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. సోమేశ్ న్యాయవాది అభ్యర్థనను హైకోర్టు చీఫ్ జస్టిస్ తోసిపుచ్చారు. సర్టిఫైడ్ ఆర్డర్ కాపీ రాగానే ఏపీ కేడర్‌కు వెళ్లాలని సోమేశ్‌కుమార్‌కు సూచించారు. ఇంతలో సాయంత్రం డివోపీటీ కూడా హైకోర్టు తీర్పును ప్రస్తావిస్తూ సోమేశ్‌ను తెలంగాణ నుంచి రిలీవ్ చేస్తూ ఏపికి వెళ్లి 12వ తేదీలోగా రిపోర్ట్ ఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో సోమేశ్ స్థానంలో మరొకరని సిఎం కెసిఆర్ నియమించే అవకాశం ఉందని అంటున్నారు. కాగా, సోమేశ్‌కుమార్ ఏపీకి వెళ్లేందుకు సుముఖంగా లేరని సమాచారం. ఈ మేరకు ఆయన స్వచ్ఛంద పదవీ విరమణ(విఆర్ఎస్) తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. తెలంగాణ హైకోర్టు తీర్పుపై సుప్రీకోర్టుకు వెళ్లే అవకాశాలను కూడా తోసిపుచ్చలేమని ఆయన సన్నిహితులు అంటున్నారు. ఇదిలా ఉండగా, కెసిఆర్‌తో సాన్నిహిత్యం దృష్ట్యా... విఆర్ఎస్ అనంతరం సోమేశ్ ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

## వారం - వర్జ్యం

11-1-2023 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తె ఉత్తరాషాఢ
చవితి ఉ.11-19; మఖ ఉ.09-31
వర్జ్యం సా.06-09 ల 07-52
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు శుభ యోగం. శుభ కార్యాలకు హాజరవుతారు. గృహ ప్రాప్తి.

**వృషభం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. తీర్థ యాత్రలు చేస్తారు.

**మిథునం:** వ్యవసాయదారులకు బాగుంటుంది. వృత్తి కళాకారులకు లాభం.

**కర్కాటకం:** కళాకారులకు బాగుంటుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**సింహం:** సాహస నిర్ణయాలు అమలు. నూతన వ్యక్తులతో పరిచయం.

**కన్య:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. ఉద్యోగులకు అదనపు ఖర్చులు.

**తుల:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** నూతన వ్యక్తులతో పరిచయం. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**వృశ్చికం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది.దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** ఆలోచనలు ఫలిస్తాయి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మీనం:** శత్రువులు మిత్రులవుతారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు. వాహన యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 66.85 కోట్లు
మరణాలు-67.13 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 121
మరణాలు -1

**తెలంగాణలో**
తాజా కేసులు- 4
మృతులు -0

# పాడి రైతుల సంక్షేమానికే అమూల్‌కు అవకాశం

## జగనన్న వినూత్న ప్రయోగం: శ్రీకాళహస్తి శాసనసభ్యుడు మధుసూదన రెడ్డి



శ్రీకాళహస్తి కోఆపరేటివ్ పాలసరఫరా సంఘం సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ

**శ్రీకాళహస్తి, జనవరి 10 ప్రభాతావార్త:** పాడి పరిశ్రమకు నెలవు అయిన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో రైతులకు ఆదుకోవటానికి శ్రీకాళహస్తి కోఆపరేటివ్ పాలసరఫరా సంఘాన్ని ఏర్పాటు చేసి కృషి చేస్తున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.

మంగళవారం మార్కె టింగ్ కమిటి ఆవరణలో పాడి రైతుల సర్వస భ్యసమావేశంను చైర్మెన్ మునగాల మధుసూధ నాయుడు సారధ్యంలో ఏర్పాటు చేసారు. ముఖ్య అతిధిగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి హాజరయ్యారు. ఆయనకు భారీ ఎత్తున బాణ సంచా కాలుస్తూ ఘనస్వాగతం పలికారు. సమా వేశానికి అధ్యక్షత వహించిన మధుసూధన నాయుడు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని పాడి రైతులకుఆదుకొనుటకు సుమారు 60 సంవత్సరాల ముందు పవార్ కుటుంబం నాటిన చిన్న మొక్క నేడు మహావృక్షమై శ్రీకాళహస్తి చుట్టుపక్కల గ్రామాల్లో పాడి రైతులకు చేయూతగా ఉందన్నారు. రోజుకు సుమారు9వేల లీటర్ల పాలు సేకరిస్తున్నా మన్నారు. ఇందులో సుమారు 5వేల లీటర్లు మాత్రమే అమ్ముడుపోతున్నాయని మిగిలిన పాలను అనుబంధ ఉత్పత్తుల ద్వారా వాడుతూ రైతులకు లాభాలను పంచిపెడుతున్నామని వివరించారు.

**పాడిరైతులను ఆదుకోవటానికే బోనస్:** శ్రీకాళహస్తి కోఆపరేటివ్ పాలసరఫరా సంఘం పాడి రైతులను ఆదుకొనుటకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. రాష్ట్రంలో పాడి రైతులను ఆదుకోవటానికి గిట్టు భాటు ధరలు కల్పించుటకు ముఖ్యమంత్రి జగనన్న అమూల్ ఉత్పత్తులకు అవకాశం కల్పించారన్నారు.అలాగే శ్రీకాళహస్తిలో పాడి రైతులను ఆదుకొనుటకు పలు సంక్షేమ పథకాలు అమలుకు కృషి చేస్తున్నామని శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి అన్నారు. గతంలో 30 సంవత్సరాలు పరిపాలించిన వారు సంస్థను దోచుకున్నారు.దాచుకున్నారు. రైతుల సొమ్ములను స్వాహ్ చేసారు.విచారణ జరుపుతాము.జైలుకు పంపుతామని శాసనసభ్యుడు హెచ్చరించారు. రైతుల సంక్షేమానికి సంబంధించి సంబరాలు జరుపుకుంటుంటే ఎవరో తప్పతాగి వచ్చి గొడవ చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సమస్య ఉంటే తన దృష్టికి తెస్తే పరిశీలిస్తాము చర్యలు తీసుకుంటాము.అంతేకాని సమావేశం రసాభాస చేయటానికి ప్రయత్నిస్తే ఊరుకోమంటూ హెచ్చరించారు.పాడి పరిశ్రమను అభివృద్దికి తాను రెండు సార్లు ఢిల్లి వెళ్ళి వచ్చాను, నష్టాలను సరి చేసుకోవటానికి వాడ వాడల్లో కకేంద్రాలు ఏర్పాటు చేసి పాలకోవాను విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నాము.

అంతేకాక 30సంవత్సరాలు పరిపాలించిన వారి అనుచరులు గ్రామాల్లో పాలను తీసుకొనుటకు నష్టాల బూచి చూపే వారని తాను అధికారం చేపట్టిన తరువాత నియమించిన పాలకమండలి ఏ గ్రామం ముందుకు వచ్చి కేంద్రం ఏర్పాటు చేయమంటే ఏర్పాటు చేస్తున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. నీతినిజాయితితో పరిపాలన అందిస్తూ పాడి రైతుల సంక్షేమానికి పాటు పడుతున్న యువ కమిటిని ప్రోత్సహించాలి తప్ప నిరాశ పరచకూడదని ఎంఎల్ఏ వివరించారు. రెండు సార్లు బోనస్ గతంలో పరిపాలించిన వారు అందించారా? అని ప్రశ్నించారు.



కృష్ణా విశ్వవిద్యాలయం వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విశ్వభారతి డిగ్రీ కళాశాల విద్యార్థులను అభినందిస్తున్న జెఆర్సి-విశ్వభారతి విద్యాసంస్థల ప్రతినిధులు

## కృష్ణా విశ్వవిద్యాలయం వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విశ్వభారతి విద్యార్థుల విజయభేరి

**జగ్గయ్యపేట, జనవరి 10, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విశ్వభారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు కృష్ణా విశ్వవిద్యాలయస్థాయిలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి విజయదుందుభి మ్రోగించారు. జెఆర్సి-విశ్వభారతి డిగ్రీ కళాశాలలో బిఎస్సి కంప్యూటర్స్ మొదటి సంవత్సరం చదువుతున్న గంటా సింధు, గంటా సంధ్యశ్రీ కృష్ణా యూనివర్సిటీస్థాయి బాలికల వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ విభాగాల్లో జైత్రయాత్ర చేశారు. 55 కిలోల విభాగంలో పవర్ లిఫ్టింగ్లో గంటా సింధు ద్వితీయ స్థానాన్ని, అలాగే వెయిట్ లిఫ్టింగ్లో కూడా ద్వితీయ స్థానాన్ని సాధించారు. అలాగే 47 కిలోల విభాగంలో పవర్ లిఫ్టింగ్లో గంటా సంధ్యశ్రీ తృతీయ స్థానాన్ని, వెయిట్ లిఫ్టింగ్లో ద్వితీయ స్థానాన్ని సాధించింది. క్రమశిక్షణ, పట్టుదల, శ్రద్ధను పెట్టుబడిగా పెట్టి అత్యుత్తమ ప్రతిభతో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు యాజమాన్య ప్రతినిధులు కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు, సెక్రటరీ, కరస్పాండెంట్ పెనుగొండ రాజీవ్, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపల్స్ జూటూరి వెంకటేశ్వర్లు (అబ్బులు మాష్టారు), కొల్లా నాగరమేష్, విశ్వభారతి డిగ్రీ కళాశాల డైరెక్టర్లు జల్లా తిరుపతిరావు, వివిఎల్ నారాయణ మంగళవారం అభినందిస్తూ సత్కరించారు. జాతీయస్థాయి క్రీడాకారుడు, వ్యాయామశాఖ ఉపాధ్యాయుడు గంటా వెంకటేశ్వర్లు కుమార్తెలైన విజేతలు ఇరువురు బాలికలు తండ్రి వద్ద శిక్షణ పొంది, సాధనచేసి పతకాలు సాధించినట్లు కోచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో జరిగే పోటీలకు అవసరమైన శిక్షణనిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## జగన్ క్రిమినల్ కాబట్టి ఎవరైనా భయపడతారు: యనమల

**మంగళగిరి, జనవరి 10, ప్రభాతవార్త:** జగన్ క్రిమినల్ కాబట్టి కలవడానికి ఎవరైనా భయపడతారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు విమర్శించారు.చంద్రబాబు,పవన్ కలవాలి అంటే జగన్ అనుమతి తీసుకోవాలా అని నిలదీశారు.చంద్రబాబు,పవన్ భేటితో ఓడిపోతామనే భావనలోనికి సీఎం జగన్ వెళ్ళారని ఎద్దేవ చేశారు.జగన్..మోదీ,అమిత్‌షాను ఎందుకు కలుస్తున్నారని ప్రశ్నించారు.40ఏళ్ళుగా ఉన్న పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.చంద్రబాబు నాయకత్వం కోసం ఏపి ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.సీఎం జగన్‌కు ఈసారి ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదని తెలుగుదేశం సీనియర్ నేత యనమల రామకృష్ణుడు అన్నారు.వైకాపా ప్రభుత్వం చేసిన తప్పిదాలు అన్నీ ఇన్నీ కావన్న ఆయన...ప్రజా వ్యతిరేకత తీవ్రస్థాయిలో ఉందన్నారు.పొత్తులు అనేది ఎన్నికల సమయంలో తీసుకునే నిర్ణయమని స్పష్టంచేశారు.జాతీయ పార్టీలు పొత్తులు పెట్టుకుంటుంటే ప్రాంతీయ పార్టీలు పెట్టుకోకూడదా అంటూ యనమల నిలదీశారు.



## 'యువగళం' విజయవంతానికి

### అలిపిరి పాదాలమండపంలో టిడిపి మొక్కులు

**తిరుపతి,జనవరి 10 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అధికార వైఎస్ ఆర్‌కాంగ్రెస్ ప్రభుత్వంలో గత నాలుగుసంవత్సరాలలో ప్రజలకు అనేక సమస్యలు, అవమానాలు, మోసాలు ఎదురవుతున్నాయని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు స్వయంగా తెలుసుకునేందుకు టిడిపి యువనేత, జాతీయ కార్యదర్శి నారాలోకేష్ చేపట్టనున్న "యువగళం"పాదయాత్ర జయప్రదం కావాలని తిరుపతిలో టిడిపి శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుపతి కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ నాయకత్వంలో మంగళవారం ఉదయం తిరుపతి అలిపిరి వద్ద శ్రీవారి పాదాలమండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కొబ్బరికాయలు కొట్టి మొక్కారు. లోకేష్ చేపట్టనున్న పాదయాత్రకు సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు, కరుణాకటాక్షాలు కలగాలని ఆకాంక్షించారు. ఈనెల 27వతేదీ నుంచి చిత్తూరు జిల్లాకుప్పం నుంచి ప్రారంభించనున్న యువగళంపాదయాత్రకు ఆ స్వామివారే రక్ష అని గోవిం దనామాలతో స్వామివారిని ప్రార్థించారు. లోకేష్ ఆయురారోగ్యాలివ్వాలని ప్రార్థించినట్లు టిడిపి నాయ కులు ఆర్‌సి మునికృష్ణ, చక్రాల ఉష, లత,తుపాలకు కన్నెమ్మ, లక్ష్మీప్రసన్న, కౌసల్య, మాధవి, పార్వతి, హేమ, నాయుడమ్మ, ప్రసన్న గౌరి తదిత రులు కొబ్బరికా యలు కొట్టి ముందుగాపూజలు చేశారు.400రోజులు జరగనున్న పాదయాత్రలో ఎలాంటి ఆటంకాలుకలగకుండా చూడుస్వామీ అంటూ ప్రార్థించారు.

## ఎస్‌బిఐ సిఎస్‌ఆర్ నిధులతో అన్నవరం సత్యదేవునికి రెండు బ్యాటరీ వాహనాలు బహూకరణ



**అన్నవరం, జనవరి 10 ప్రభాతవార్త :** అన్నవరం శ్రీవెంకటసత్యనారాయణ స్వామివారి దేవస్థానానికి అమరావతి సర్కిల్ ఎస్‌బిఐ బ్యాంకు చీఫ్‌జనరల్ మేనేజర్ నవీన్ చంద్ర అన్నవరం సత్యదేవుని సన్నిదికి విచ్చేసే భక్తులకు అందుబాటులో స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా తరుపున మంగళవారం ఉదయం రెండు బ్యాటరీ వాహనాలను దేవస్థానం ఈవో సత్యనారాయణ మూర్తి సమక్షంలో అందజేశారు. అమరావతి స్టేట్‌బ్యాంకు చీఫ్‌జనరల్ మేనేజర్ నవీన్ చంద్ర మాట్లాడుతూ ఈ వాహనంలో భక్తులు సుమారు 16 మంది కూర్చుని ప్రయాణించవచ్చని తెలిపారు. ఈ రెండు వాహనాలను సత్యదేవుని నుంచి రత్నగిరికి రాకపోకలకు సాగించే భక్తులకు ఉపయోగిస్థామని ఆలయ అధికారులు తెలిపారు. ముందుగా రెండు వాహనాలకు అమరావతి సర్కిల్ ఎస్‌బిఐ బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ నవీన్ చంద్ర, వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పిఆర్‌ఓ దామోదరవెంకటకృష్ణారావు, అమరావతి సర్కిల్1 జనరల్ మేనేజర్ కృష్ణశర్మ, జిల్లాబ్యాంకు మేనేజర్లు, అలాగే తుని బ్రాంచి ఆర్‌ఎం సురేష్‌బాబు అన్నవరం బ్రాంచిసిబ్బంది, దేవస్థానం అధికారులు, సూపరింటెండెంట్లు రమణ, అనకాపల్లి ప్రసాద్, పిఆర్‌ఓ ఆఫీసు ఇన్సుఫెక్టర్ లక్ష్మీనారాయణ, ఎలక్ట్రికల్ డిఈ తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న భక్తులకు టిటిడి శుభవార్త!

### ఆలయంలో యధావిధిగా తిరుప్పావడసేవ

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరుల్లో కొలువైన అఃలాండకోటి బ్రహ్మాండనాయకుడు శ్రీవేంకటేశ్వరస్వామికి నిర్వహించే సేవల్లో ఎంతో విశిష్టత ఉన్న తిరుప్పావడ(ప్రతి గురువారం ఉదయం)సేవను తిరుమల తిరుపతి దేవస్థానం పునఃప్రారంభించేందుకు సిద్ధమైంది. 12వతేదీ (రేపటి నుంచి ప్రతి గురువారం)నుంచి తిరిగి వెంకన్నకు ఈ సేవను పునరుద్దరిస్తూ నిర్ణయించారు. ఆన్‌లైన్‌లో జారీచేసే టిక్కెట్లతో బాటు ప్రతి బుధవారం ఉదయం తిరుమలలోని సిఆర్‌ఓ కౌంటర్‌లో లక్కీడిప్ విధానంలో 25టిక్కెట్లు అందుబాటులో ఉంచారు. ప్రతి గురువారం ఉదయం గోవిందునికి ఈ తిరుప్పావడసేవ(అన్నకూటమి) బంగారు వాకిలిలో నిర్వహిస్తారు. ఈ సేవలో స్వామివారి ప్రసాదంగా నిత్య నైవేద్యాలతో బాటు జిలేబీ,మురుకు కూడా నివేదిస్తారు. భక్తులుసేవ అనంతరం ఈ ప్రసాదాలను గతంలో సేవా టిక్కెట్‌పై అందుకొనే వారు ఇప్పుడు ప్రత్యేకంగా 500 రూపాయలు వెచ్చించి కొనుగోలుచేయాల్సి ఉంది. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యం ఎన్నో సేవలు, కైంకర్యాలు వైఖానస ఆగమశాస్త్రోక్తంగా ఆచరింపబడుతున్నాయి. దేశంలోనే మరే ఆలయంలోనూ జరగని విధంగా పచ్చనితోరణాలతో ..భక్తజనుల గోవిందనామస్మరణలతో నిత్యకల్యాణం దేవదేవుడు సప్తగిరీశునికి అత్యంత వైభవంగా జరుపబడుతున్నాయి. సుప్రభాత సేవ మొదలు ఏకాంత సేవ వరకు జరిగే ఉత్సవాలు "నిత్యోత్సవాలు". సోమ, మంగళ, బుధ, గురు, శుక్రవారాలలో జరిగే విశేషపూజాదికార్యక్రమాలు అన్నీ ప్రత్యేకమే.

తెల్ల వారుజామున జరిగే 'సుప్రభాతసేవ"తో వేదపండితులు, అర్చకస్వాములు, సన్నిధిగొల్ల వెంకన్నను మేల్కొలుపుతారు. అలాగే తోమాల,ఃఅర్చన" ,కల్యాణోత్సవం, డోలోత్సవం, ఉయ్యాలసేవ, సహస్రదీపాలంకారసేవ,అర్ధరాత్రి ఏకాంతసేవతో ముగుస్తాయి. వారపుసేవలుగా సోమవారం విశేషపూజ, మంగళవారం అష్టదళ పాదపద్మారాధన సేవ, బుధవారంసహస్రకళశాభిషేకం, గురువారం తిరుప్పావడ, శుక్రవారం అభిషేకం, వస్త్రం సేవలు ఎంతో పవిత్రమైనవి.ఈ సేవా టిక్కెట్లు లభించిన భక్తుల జన్మ ధన్యమవుతుంది. గతంలో భక్తులరద్దీ కారణంగా ఏకాంతంగా నిర్వహించే తిరుప్పావడసేవను రేపు గురువారం నుంచి యధావిధిగా పునఃప్రారంభిస్తున్నారు. ఈ లక్కీడిప్ టిక్కెట్లు 25 వరకు జారీచేసే వాటికి భక్తులు ముందురోజు బుధవారం ఉదయం సిఆర్‌ఓ కౌంటర్‌లో ఆధార్‌కార్డు ఆధారంగా చేసుకుని లక్కీడిప్‌కు పేర్లు నమోదు చేస్తారు. సాయంత్రం ఈ సేవ టిక్కెట్ మంజూరైతే మెసేజ్ అందిన భక్తులు ఆనంద పరవశులువుతారు.

# తారుమారు సంతకు పోటెత్తిన గిరి'జనం'

### సంక్రాంతి ముందు ఈ సంతకు ప్రత్యేక ప్రాధాన్యత

### ఏజెన్సీలో ఎక్కడా జరగని వింతవిధానం

### పెళ్లిళ్లకు..చుట్టరికాలకు వారధి ఈ సంత

**పాడేరు/ జి.మాడుగుల,జనవరి 10,ప్రభాతవార్త:** ప్రతీ సంవత్సరం సంక్రాంతి పండుగ ముందు నిర్వహించే జి.మాడుగుల తారుమారు సంతకు అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీ నుంచే కాకుండా ప్రక్క రాష్ట్రం ఒడిశా,తెలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు తారుమారు సంతకు వేలాది మంది రావడంతో జి.మాడుగుల మండల కేంద్రం స్వర్గీయ మత్స్యరాస వెంకటరాజు ఘాట్ సమీపంలో ఉన్న పొలాల్లో ఏర్పాటు చేసిన తారుమారు సంతకు రావడంతో గిరిజనులతో సంత కిక్కిరిసి పోయింది.అలాగే జి.మాడుగుల ప్రధాన రహదారి అంతా ఇసుక వేస్తే రాలనంత గిరిజనంతో కిక్కిరిసిపోయింది.పూర్వకులు దగ్గర నుంచి సంప్రదాయంగా ఏర్పాటు చేస్తున్న జి.మాడుగుల తారుమారు సంతకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది.అయితే పూర్వికులు తారుమారు సంతను నిర్వహిస్తూ ఉండగా వారు కాలంచేయడంతో దాని వారసత్వంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ వెంకటరాజు ఈ తారుమారు సంతను కొనసాగిస్తూ వచ్చారు.అయితే కీ.శే? వెంకటరాజు లేకపోయినా ప్రతీ ఏడాది గిరిజన సంప్రదాయ బద్ధంగా నిర్వహించే తారు మారు సంతను తన భార్య, మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి,తన సోదరుడు,తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మత్స్యరాస వరహాలు రాజు ఈ తారుమారు సంతను కొనసాగిస్తూ వస్తున్నారు.తారుమారు సంత సందర్భంగా కీ.శే.మత్స్యరాస వెంకటరాజు ఘాట్‌లో ఏర్పాటు చేసిన వెంకటరాజు విగ్రహానికి భార్య మణికుమారి,సోదరుడు మత్స్యరాస వరహాలురాజు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం తారుమారు సంత ప్రారంభించారు.జి.మాడుగులలో జరిగే తారుమారు సంత ప్రాధాన్యత ప్రత్యేకతలు ఈ విధంగా ఉన్నాయి. సంక్రాంతి పండుగ ముందు జి.మాడుగులలో తారుమారు సంత గత దశాబ్దాలుగా నిన్వహిస్తూ ఉన్నారు.ఈ సంతకు వివిధ మైదాన ప్రాంతాల నుంచి వందలాదిగా అన్ని రకాల విక్రయాలు చేపట్టే వ్యాపారు వస్తారు.ఈ సంతలో లభ్యకాని వస్తువంటూ ఏదీ ఉండదు. సంక్రాంతి పండుగలో మరణించిన కుటుంబ పెద్దలకు ఉపారం పెట్టడం ప్రత్యేక పూజలు చేయడం హిందూ సంప్రదాయంగా వస్తూ ఉంది.అయితే ఈ సంత ప్రాధ్యాత వేరు.జి.మాడుగులలో జరిగే తారుమారు సంతలో పెద్దలకు ఉపారం పెట్టాలన్నా ఈ సంతలో కొత్త కుండా, కొత్తబెల్లం, కొత్త పంచెలు,కొత్త వస్త్రాలు మూలన పెట్టే ఇతర సామాగ్రి అంతా తారుమారు సంతలో కొని పెద్దలకు ఉపారంలో మూలన పెడితే పెద్దలకు మంచి జరుగుతుందని పూర్వీకుల నుంచి నమ్మకం.ఈ నమ్మకంతోనే ఎక్కడెక్కడ మారు మూల ఉన్నా గిరిజనులు ఈ సంతకు వచ్చి వారికి కావలసిన కొత్త వస్తువులు,నిత్యవసరసరుకులు కొని ఇళ్లకు గిరిజనులు వెళతారు.తారు మారు సంతలో కొనే వస్తువులనే పెద్దలకు పెట్టడం ఆనవాయితీగా వస్తూ ఉంది.ఈ తారు మారు సంత జి.మాడుగులలో తప్పా రాష్ట్రంలో ఉన్న ఏ ఏజెన్సీ ప్రాంతంలో ఇటువంటి తారుమారు సంత ఎక్కడా జరగదు.అందుకే జి.మాడుగులలో జరిగే తారుమారు సంతకు గిరిజనుల్లో అంత ప్రాధ్యాన.ఇదిలా ఉండగా తారుమారు సంతకు వివిద గిరిజనగ్రామల నుంచి వచ్చేవారు కూడా జోరబాబు అంటూ చుట్టరికం కలుపుకుంటూ పెళ్లిళ్లు సైతం కుదుర్చుకుంటారు.ఈ తారుమారు సంతలో పెళ్లికాని గిరిజన యువకుడికి ఎవరైనా అమ్మాయి నచ్చితే ఆ అఅమ్మాయిని రెక్కపట్టుకుని లాగుకొని తన స్వంత గ్రామానికి యువకుడు తీసుకువెళ్లి పోతాడు.అయితే రెక్క పట్టుకుని లాగిన అమ్మాయికి ఇష్టం లేకపోయినా ఆ యువకుడు బలవంతంగా ఇంటికి తీసుకువెళతాడు.దీంతో అమ్మాయి తాలుకా తల్లిదండ్రులు, కుటుంబీకులు యువకుడు తాక్కోని వెళ్లిన కుమార్తె కోసం ఆ గ్రామానికి అమ్మాయి బందువులు వెళ్లి పెద్దలు సమక్ష ంలో కూర్చోని పెళ్లి వ్యవహారంపై చర్చించుకుంటారు,అయితే అమ్మాయికి ఇష్టం ఉంటే పెద్దలు కుదుర్చుకున్న పెళ్లి ముహూర్తం పెట్టుకొని వివాహం ఇద్దరూచేసుకుంటారు.అయితే అమ్మాయిని లాక్కోని వెళ్లిన యువకుడు అమ్మాయికి నచ్చకపోతే రెక్కపట్టి లాక్కోని వెళ్లినందుకు గిరిజన సంప్రదాయం ప్రకారం గ్రామస్తులు సమక్ష ంలో జరిమానా విధిస్తారు.అంతటి ప్రాధాన్యత గల జి.మాడుగుల తారుమారు సంత.జి.మాడుగుల తారుమారు సంతకు వేలాది మంది గిరిజనులు కొత్త బట్టలు,కొత్త వస్తువులు,నిత్యవసర వస్తువులు కొనడానికి రావడంతో తారుమారు సంతలో ఏర్పాటు చేసిన ప్రతీ దుకాణం వద్ద గిరిజనులు బారులు తీరి వారికి నచ్చిన బట్టలు, సామాన్లు కొనుగోలు చేసుకుంటూ అలాగే తారుమారు సంతలో ఉపసమనం పొందేలా జీలుగు కల్లు ఆడ మగా తేడాలేకుండా సేవించడం ,తుడుం డప్పులు,కొనుగోలు చేస్తూ సందడిచేయడం. కొత్త గాజులు వేసుకోవడం ఇలా తారుమారు సంతలో గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా కనిపించింది.ఎక్కడ చూసినా గిరిజనులతో రోడ్లు,పొలాలు తారుమారు సంత వేలాది మంది గిరిజనులతో కిక్కిరిసిపోయి సందడిగా మారింది.తారుమారు సంతలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారయణ,సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనిసరావు భారీ పోలీస్ బందో బస్తును సిఆర్‌పిఎఫ్ ,సివిల్ సిబ్బందితో నిర్వహించారు. జి.మాడుగుల తారుమారు సంత కావడంతో ట్రాఫిక్ సమస్యలు రాకుండా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీస్కుఉంది.ఏదిఏమైనా జి.మాడుగుల తారుమారు సంత ఎంతో సందడిగా జరిగింది. తారుమారు సంతలో సుమారు రూ/- 2 కోట్ల వరకూ వ్యాపార లావాదేవీలు జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానిక వ్యాపారులు పేర్కొన్నారు.



తారుమారు సంతలో వేసిన దుకాణాలు

# అల్లూరి జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

**రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 3,214 అంగన్వడీ కేంద్రాలు పరిధిలో 90,218 మంది చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తుండగా వారిలో 4,217 మంది చిన్నారులు బరువు తక్కువగా ఉన్నట్లు గుర్తించామని జిల్లా సమగ్ర మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ



రాజవొమ్మంగి పిహెచ్‌సిలో గర్భిణీని వివరాలను అడుగుతున్న జిల్లా పిడి సూర్యలక్ష్మి

సాధికారత అధికారిణి ఎస్.సూర్యలక్ష్మి అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో మూడు అంగన్వడీ కేంద్రాలను తనిఖీ చేసి ప్రీస్కూల్ విద్యాబ్యాసంపై పరిశీలన చేసారు. రాజవొమ్మంగి పిహెచ్‌సిలో బెర్త్‌వెయిటింగ్ హాలులో ఉన్న గర్భిణీకి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభాత వార్తతో మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో ముగ్గురు వర్కర్లు, 11 మినీ వర్కర్లు, 6 హెల్పరు పోస్టులు కలిపి 20 పోస్టులను నిబంధనల ప్రకారం స్థానిక అభ్యర్థులు, చదువు లేకపోవడం వంటి కారణాలతో భర్తీ చేయలేక పోతున్నామన్నారు. పాడేరు డివిజన్‌లో ఒక సూపర్‌వైజరు పోస్టు భర్తీ చేయడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలో గ్రేడ్ 1 సూపర్‌వైజర్లు 32 మంది, గ్రేడ్ 2లో 27 పోస్టులు భర్తీ కావాలన్నారు. జిల్లాలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు కలిపి 1,23,999 మందికి 1,23,915 మందికి పౌష్టికాహారాన్ని పొందుతు న్నారన్నారు. వైయస్‌ఆర్ యాప్‌లో అప్‌లోడ్ చేయడానికి కొన్ని ప్రాంతాల్లో శాంకేతిక సమస్య ఉందని, వేయింగ్ మిషన్లు, స్కేల్‌లు, డివైజర్లు కొరత ఉందన్నారు. జిల్లాలో నాడు.నేడు పథకంలో 106 అంగన్‌వాడీ భవనాలు, ఆటస్థలంకు ఒకొక్క భవనానికి రూ.16 లక్షలు కాగా, ఇప్పటికే జరిగిన పనులకు ఒకొక్క దానికి రూ.2.50 లక్షలు వంతున చెల్లించడం జరిగిందన్నారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి కమిటీగా సూపర్‌వైజర్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్, అంగన్‌వాడీ వర్కరు, తల్లులు నుండి ఐదుగురు ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో పిడి సూర్యలక్ష్మి, సిడిపిఓ మణెమ్మ, సూపర్‌వైజరు అరుణలత, అంగన్వడీ వర్కర్లు రమణి, కలింకోట వెంకటలక్ష్మి, నర్సివేణి, హెల్పర్లు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి వీరగాథ పోటీల్లో విజేతగా యశ్విక

### రిపబ్లిక్ డే నాడు న్యూఢిల్లీలో అవార్డు ప్రదానం

**శాంతిపురం, జనవరి 10 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 3-5తరగతుల విభాగంలో నిర్వహించిన జాతీయ వీరగాథ పోటీల్లో చిత్తూరు జిల్లా శాంతిపురంలోని పరమహంస యోగానంద పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న యశ్విక తాను గీచిన చిత్రంతో భారతదేశంలోనే ప్రథమస్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ ఆజాద్ హుసేన్ తెలిపారు. ఈనెల 26న న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల సందర్భంగా అవార్డు స్వీకరించాలని సిబిఎస్ఇ, న్యూఢిల్లీ వారు ఆహ్వానించినటుల తెలిపారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా ఆరుమంది మాత్రమే ఎన్నిక కాగా ఎపి నుంచి తమ విద్యార్థిని ఎంపిక కావడం పట్ల సెక్రేట్, అమరావతి వారు అభినందించారు. ఈసందర్భంగా జాయింట్ కరస్పాండెంట్ రాధాకృష్ణ, ఛైర్మన్ గోపాల్ అగర్వాల్‌ను విద్యార్థిని యశ్వికను అభినందించారు.

# అయ్యప్ప భక్తులతో పోటెత్తిన కాణిపాకం

**కాణిపాకం, జనవరి 10 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినా యక స్వామి అలయం మంగళవారం అయ్యప్ప భక్తుల రద్దీతో పోటెత్తింది. ఆలయంలో సాధారణంగా వారంతపు రోజులు, ముఖ్యమైన రోజుల్లో భక్తులు రద్దీ తీవ్రస్థాయిలో వుంటుంది. అయితే మంగళవారం అయినప్పటికి అయ్యప్ప భక్తుల రద్దీతో పోటెత్తింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి పొరుగు రాష్ట్రాలలో అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులు శబరిమల మకరజ్యోతి దర్శనం కోసం పెద్దఎత్తున తరలి వెళుతున్నారు. శబరిమల దర్శనంకు వెళ్ళే అయ్యప్పభక్తులు ముందుగా విఘ్ననాయకుడైన కాణిపాకం వినాయకునికి దర్శిం చుకోవడం ఆనవాయితీ. ఈమేరకు మంగళవారం అయ్యప్ప భక్తులు వివిధ ప్రాంతాల నుండి స్వామిదర్శనం కోసం భారీగా తరలివచ్చారు. అలాగే సంక్రాంతి పండుగ సెలవులు రావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు స్వామివారి దర్శనం కోసం పెద్దఎత్తున తరలివచ్చారు. దీనితో సాధారణ భక్తులతో పాటు అయ్యప్ప భక్తులు తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. ఉదయం



నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని అయ్యప్ప భక్తులతో పోటెత్తింది. అయ్యప్ప భక్తులు వేకువజామున నుండి స్వామి దర్శనంకోసం క్యూలైన్లలో బారులు తీరి నిలబడ్డారు.

అయినప్పటికి భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే అయ్యప్పభక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పరిసరాలు, వాహన పార్కింగ్‌లు పూర్తిగా నిండిపోయాయి. రద్ధీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

# కొవిడ్ మృతుల ఎక్స్‌గ్రేషియాకు రూ.10 కోట్లు విడుదల

### మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకు రూ.50వేలు చొప్పున పంపిణీ

### జిల్లాల వారీగా విడుదలైన నిధులు, ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** కోవిడ్-19(కరోనా)తో మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తోంది.వ్యాధి నుంచి కొలుకొన్న వారికి మందులు ఇతరవసరాలకు సహకారం అంద చేస్తుంది.ఈ క్రమంలో వ్యాధి బారిన పడి మరణించి వారి కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లను విడుదల చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. ఇప్పటికే కోవిడ్-19తో చాలా మంది కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించింది. ఇంకా మిగిలిపోయిన మృతి చెందిన కుటుంబాలకు రూ.50 వేల చొప్పున చెల్లించేందుకు జిల్లాల వారీగా రూ.10 కోట్లను విడుదల చేసింది.

వార్త


ప్రపంచంపై ఒకరు సుగంధతైలం పులిమితే, మరొకరు ప్రపంచానికి క్షోభను కలిగిస్తారు.

-జాన్‌కీట్స్

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దు!

అందరికి నాణ్యమైన విద్యాబోధన సౌకర్యం కల్పించేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పుకుంటూనే ఉన్నారు. లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. ప్రకటనలు ఇచ్చే విషయంలో ఉన్న ఉత్సాహం ఆచరణలో కన్పించడంలేదు. ప్రధానంగా మితిమీరిన నిర్లక్ష్యం, అంతకుమించిన అవినీతి వల్లనే ఆశించిన ఫలితాలు రావడంలేదు. అసలు విద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందిన తర్వాత పరిస్థితి మరింతగా దిగజారిపోయింది. దీనికితోడు ఇతర రంగాల్లోని కొందరు రాజకీయ నేతలు ఈ విద్యావ్యాపారంలోకి ప్రవేశించడంతో పరిస్థితి అదుపుతప్పిపోయింది. ఎప్పుడు ఏ ఆదేశాలు ఇస్తారో, అసలు గుర్తింపులేని విద్యాసంస్థలెన్నో అనుమతి పొందిన తరగతుల కంటే అదనంగా తరగతులు నిర్వహిస్తున్న యాజమాన్యాలు ఎన్నో ప్రజలకు తెలియదు. కానీ అధికారులకు తెలియదు అనుకోలేం. పరీక్షలు మరో రెండు నెలలు ఉన్న సమయంలో తాజాగా మొన్న శనివారం రాష్ట్రంలో ఇరవైనాలుగు జూనియర్ కళాశాలలకు గుర్తింపులు లేవని ఘనత వహించిన ఇంటర్మీడియేట్ బోర్డు ప్రకటించింది. అనుబంధ గుర్తింపునకు అవసరమైన ధృవపత్రాలు చూపనందున ఆ కళాశాలలకు ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి (2022-2023) గుర్తింపు ఇవ్వరాదని బోర్డుఉత్తర్వులు వెలువరించింది. ఈ ఇరవైనాలుగు కాలేజీల విద్యార్థులు మరో కళాశాలలోకి చేరి పరీక్షలు రాయాలని ఆదేశాలు జారీచేశారు. చివరి క్షణంలో ఇలాంటి ఆదేశాలు ఇవ్వడంతో కొందరు విద్యార్థులే కాదు వారి తల్లిదండ్రుల్లో టెన్షన్ మొదలైంది. ఒకరు, ఇద్దరు కాదు ఏకంగా ఐదువేల మందికిపైగా విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఏర్పాట్లు చేస్తామని చెప్పినా వారిలో టెన్షన్ తగ్గడంలేదు. ఆ కాలేజీలు ఏవో ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవికాదు. పరీక్షలు రాయనున్న చివరి దశలో ఇలా ప్రకటించడం ఎంతవరకు సమంజసమో అధికారులు ఆలోచించాలి. ఇదేకాదు ఎన్నో విషయాలు ఇంటర్మీడియేట్ బోర్డు వ్యవహరిస్తున్నతీరు అభ్యంతరకరమే కాదు ఆందోళన కలిగిస్తున్నది. ఇంటర్మీడియేట్ కోర్సు అనేది ఎంతో కీలకమైంది. ఉన్నత విద్యకు పునాది వంటిది. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలుపడే కీలకదశ అదే. అందుకే ఆ స్థాయిలో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువులు చెప్పించేందుకు తలతాకట్టుపెట్టి లక్షలాది రూపాయల డబ్బులు వెచ్చిస్తున్నారు. ఇంటర్మీడియేట్ చదివే రెండేళ్లకు ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయలు వసూలు చేసే కాలేజీలు కూడా పుట్టుకొచ్చాయి. ఇంటర్మీడియేట్ బోర్డు ఎప్పుడూ ఈ ఫీజులను అదుపు చేయడంలో సమర్థవంతంగా వ్యవహరించడం లేదనే అపోహ ఏనాటి నుంచో మూటకట్టుకుంటున్నది. ఇక విద్యార్థులు కూడా ఇల్లు, ఒళ్లు పట్టించుకోకుండా తపస్సు మాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడి చదువుతున్నారు. శక్తికిమించి శ్రమచేస్తున్నారు. ఈ చదువుల కోసమే ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరోఉన్నారు. ఈ పోటీలో కారణాలుఏమైనా, కారకులు ఎవరైనా ఇంటర్మీడియేట్ బోధనను పరీక్షల నిర్వహణను పర్యవేక్షించాల్సిన ఇంటర్మీడియేట్ బోర్డు నిర్వాహకంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రభుత్వరంగంలో నడుస్తున్న జూనియర్ కళాశాలల్లో విద్యాప్రమాణాలు రోజురోజుకు పడిపోతున్నాయి. అంతకురెట్టింపుస్థాయిలో ప్రైవేట్ రంగం నాణ్యత పెంచినట్టు నమ్మించి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నది. ప్రభుత్వ కళాశాలల్లో లెక్కకుమించి అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్న కాలేజీలుమరికొన్ని. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో ఏర్పడిన అవినాభావ సంబంధమో, మరేకారణమోకానీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కళాశాలలను ఒక వ్యూహం ప్రకారం దెబ్బతీస్తున్నారనే భావన కలిగేలా పరిస్థితి దర్శనమిస్తున్నది. ప్రభుత్వ చేతకాని తనాన్ని చాటుతూ ఇంటర్మీడియేట్ స్థాయిలోనే విద్యావ్యాపారం మూడుపువ్వులు, ఆరుకాయలుగా వర్ధిల్లుతున్నది. ప్రస్తుతం అన్నివ్యాపారాల్లోకల్లా విద్యావ్యాపారం అనూహ్యమైన లాభాలు తెచ్చిపెడుతున్నది. ఒక ఇంటర్మీడియేట్ స్థాయిలోనే రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు పది, పదిహేనువేల కోట్లరూపాయలు వ్యాపారం జరుగుతుందని అనధికార అంచనా. ప్రభుత్వ నిబంధనలనుకొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు పాటించవు. కొన్ని కార్పొరేట్ యాజమాన్యాలు అయితే ప్రభుత్వాన్నే శాసించే స్థాయికి ఎదిగిపోయాయి. ఏ అధికారి ఎక్కడ ఉండాలో కూడా కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలను నిర్దేశిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదేశాలు ఏ సందర్భంలోనూ తమను ఏమీ చేయలేవనే ధీమా కొందరు ప్రైవేట్ యాజమాన్యాల్లో పెరిగిపోయింది. నిర్దిష్టమైన, నిబంధనలకు అనుగుణంగా ఫీజులు వసూలు చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసినా కొన్నికాలేజీలు పట్టించుకునే పరిస్థితిలో లేవు. చదువులతల్లి సరస్వతిని నడిబజారులో విక్రయించే ఘోర స్థితికి చేరుకోవడం, చదివే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థుల భవిష్యత్తుగురించి ఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. అందరూ ఇలా చేస్తున్నారని చెప్పడంలేదు. వారిలో కూడా కొందరు ఇప్పటికీవిద్యా బోధన పరమావధిగా భావించేవారుఉన్నారు. ఏదిఏమైనా విద్యా వ్యాపారంగా కోట్లకుపడగెత్తాలనే అత్యాశదురాశగారూపాంతరం చెందితే అక్రమాలకు అదుపుఉండదు. అందుకువారిని విమర్శించేకంటే నెలనెలావేలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్న అధికారగణాన్ని నిందించాలి, తప్పుపట్టాలి.

మత్రి విత్తనమంత చిన్న పద్యంలో మహావృక్షమంత అనుభవాన్ని ఇవ్వగలడు మహాకవి.




బైరన్

నిజాయితీగల రాజకీయవేత్త అమ్ముడుపోయినప్పటికీ, అమ్ముడుపోనట్లుగానే కన్పిస్తాడు.



సైమన్ హేమరన్

## ప్రజావాక్కు



### ఒరిగిపోతున్న నగరం

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో బద్రీనాథ్‌కి దగ్గరలో ఉన్న జోషీమట్ పట్టణంపూర్తిగా మట్టిలోకి కృంగిపోతున్నదన్న వార్త ఆందోళనకరం. ఆ చారిత్రాత్మక పట్టణంలో రోడ్లు, ఇళ్ల పగుళ్లుబారడం అక్కడి నుండి వందలాది కుటుంబాల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి రావడం బాధాకరం. ప్రధాని, అక్కడి ముఖ్యమంత్రి విపత్తు సహాయకచర్యల్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. అయితే 17వేల మంది జనాభా కల ఆ పట్టణానికి ఈ ఉపద్రవం హఠాత్తుగా వచ్చిపడలేదు. యాభై ఏళ్ల క్రితం ఒక కమిషన్ ఆ ప్రాంతానికి రాగల ప్రమాదం గురించి ముందే హెచ్చరించింది. హిమాలయాలకు దగ్గరలో ఉన్న ఆ పర్వత ప్రాంతపు నేల స్వభావాన్ని బట్టి అక్కడ స్వభావసిద్ధంగా ఉన్న బండరాళ్లను తొలగించరాదని, మొక్కల్ని ఎక్కువగా పెంచాలని చెప్పింది. పన్నెండేళ్ల క్రితం జియాలజిస్టులు కూడా నూతన నిర్మాణాల విషయమై సూచనలు చేసింది. అయితే పర్యావరణ సమతుల్యత సంబంధిత జాగ్రత్తలు తీసుకోవడంలో అధికారులు, ప్రజలు తేలిగ్గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా ఇప్పుడా సమస్య ముదిరి మరింత ప్రమాదకరంగా తయారైంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### గంజాయి ప్రదేశ్!

రాష్ట్రంలో గంజాయి, తదితర మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం రాష్ట్రమంతా శరవేగంగావిస్తరిస్తున్నవైనం సభ్య సమాజానికి విస్తుగొలుపుతున్నది. విశ్వవిద్యాలయాల నుంచి పాఠశాలల వరకు, నగరాల నుంచి పల్లెలకు ఎటువంటిఆటంకం లేకుండా కొనసాగుతున్నది. పోలీసులు కూడా రాజకీయ జోక్యంతో ఏమీచేయలేని నిస్సహాయ స్థితిలోఉన్నారు. మీడియాలో విస్తృతంగా ప్రచారమైన సందర్భాలలో నామమాత్రపు కేసులతో ముక్తాయిస్తున్నారు. ప్రపంచమంతా మనవైపు చూసే మాటేమోగానిరాష్ట్రంమొత్తం గంజాయివైపు చూసేపరిస్థితి తీసుకొచ్చారు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పార్కుల్లో వృద్ధులను అనుమతించాలి

హైదరాబాద్ నగరంలో అనేక ఉద్యానవనాలలో ఉదయం పది గంటలలోపు వరకు అనుమతిస్తున్నారు. ఆతర్వాత అధికారులు అనుమతించడం లేదు. దీనివల్ల పెద్దవారికి వయోవృద్ధులకు చాలా ఇబ్బంది కరవవుతున్నది. వీరు ఉదయాన్నే లేచి రావడానికి వయసురీత్యా సాధ్యంకాదు. కనీసం వారికి పార్కుల్లో అనుమతి ఇస్తే10-11గంటల వరకు సూర్యుని వెలుతురు వల్ల ఆరోగ్యానికి ఎంతోమేలు కలుగుతుంది. కావున అధికారులు వయోవృద్ధులను 10నుంచి 12గంటల వరకు అనుమతించాలి.

-పొన్నాల నరహరి, హైదరాబాద్

### ఎందుకు భయపడుతున్నారు?

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తెలుగుదేశం అధినేత చంద్రబాబుతో సమావేశం అవడం, రాష్ట్ర వైకాపా నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. కంగారుపడుతున్నారు. ఈవిషయంలో వైకాపా నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. నిరంకుశ, నిర్బంధ విధానాలతో రాజకీయపక్షాల ప్రజాస్వామ్యహక్కులను కాలరాస్తే ఇద్దరు నేతలే కాదు, రాష్ట్ర ప్రజలు మొత్తం ఏకమై గద్దెదించే పరిస్థితి వస్తుంది. చరిత్రలో ఎంతో మంది అహంకారంతో విర్రవీగి ప్రజాగ్రహానికి గురైన వారిని చూశాం. వైకాపాకు కూడా అదే పరిస్థితి దాపురించింది. వ్యర్థ ప్రేలాపనలతో, వెకిలి చేష్టలతో ప్రజలకు మరింతదూరం అవుతున్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ఆపదలో జోషిమట్ నగరం

జగద్గురు ఆదిశంకరాచార్యులు స్థాపించిన మఠాలలో ఒక దానికి నెలవుగా ఉన్న జోషిమట్ నగరానికి ఆధ్యాత్మికంగా ఎంతో పేరుంది. హిమాలయ సానువుల్లో 6150 అడుగుల ఎత్తులో ఉన్నఈమఠాన్ని సందర్శిస్తే కాశీ, రామేశ్వరం సందర్శన ఫలాన్ని పొందుతామని హిందువుల విశ్వాసం. ఇక్కడినేల కుంగి భవనాలకు పగుళ్లు ఏర్పడ్డాయి. వందలాది కుటుంబాలను అత్యవసర ప్రాతిపదికన సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ విపత్తుకు ప్రభుత్వాలు, పాలక మండళ్ల స్వయంకృతాపరాధాలే కారణం. 1976లోనే మహేశ్‌చంద్ర కమిటీ ఇలాంటి విపత్కర పరిస్థితులు సంభవిస్తాయని హెచ్చరించింది. జోషిమట్ దుస్థితి నైనిటాల్, ఉత్తరకాశీ వంటి చోట్ల పునరావృతం కాకుండా తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బిజెపిలో భిన్న స్వరం!

రాష్ట్రంలో రహదారులపై బహిరంగ సభలు, ఊరేగింపులు జరపకూడదని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జి.ఓ.ని బిజెపి రాష్ట్రశాఖ వ్యతిరేకించగా ఆపార్టీ రాజ్యసభ సభ్యుడు జి.వి.ఎల్ నరసింహారావు జి.ఓ.నిసమర్థించారు. ఇలాంటి నిబంధనలు, జి.ఓ.లు బిజెపి పాలిత రాష్ట్రాల్లో కానీ, దేశంలో మరే రాష్ట్రంలో కూడాలేదు. బిజెపిరాష్ట్రశాఖ ఉండగా ఎక్కడో యు.పి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జి.వి.ఎల్ ఇక్కడ వేలు పెట్టి వివాదాస్పద ప్రకటనలు, అదీ విధానపరమైన అంశాల్లో భిన్న వ్యాఖ్యలుచేయడం క్రమశిక్షణారాహిత్యంఅవుతుంది. వారేమైనా ఇక్కడి అధికారపార్టీకి అధికార ప్రతినిధిగా ఉన్నారాఅన్న అనుమానం వస్తుంది. దీనిపై బిజెపి రాష్ట్రశాఖ స్పష్టతనివ్వాలి.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నానాటికి పెరుగుతున్న నిరుద్యోగుల ఆత్మహత్యలు

ఉద్యోగం కావాలనే సంకల్పంతో నిరుద్యోగులు కష్టపడి, ఒక ఉద్యోగాన్ని మనసులో ఫిక్స్ చేసుకొని, దానికోసం కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. అది రాకపోతే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి, చిన్న పనులు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవితాన్ని ప్రారంభించాలి తప్ప ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు మనసు నుండి తీసివేసి, బతకడానికి బలంగా తయారు కావాలి. అలాంటప్పుడే నిరాశ, నిస్పృహాలో ఉన్న యువత కూడా ఒడిదుడుకులొచ్చినా దృఢ సంకల్పంతో వారు అనుకున్న గమ్యాలను చేరుతారు.



మోటె చిరంజీవి

గత కొన్నేళ్లలో ప్రజల్లో నిరుద్యోగం, నిరాశా, నిస్పృహాలు గణనీయంగా పెరిగాయి. నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నవారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ప్రభుత్వం చెబుతున్నా లెక్కల మాట అటుంచితే వాస్తవంలో పరిస్థితి ఇంకా ఘోరంగా ఉంది. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. లక్షల్లో యువత ఉద్యోగాలకు సిద్ధమవుతున్నవేళ వారికి ఉద్యోగాలు దక్కట్లేదు. అదేవిధంగా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతుంటే, తెలంగాణలో నిరుద్యోగిత రేటు తగ్గుతుంది. కేంద్రప్రభుత్వం వెల్లడించినటువంటి నేషనల్ క్రైమ్ రికార్డుబ్యూరో (ఎన్‌సిఆర్‌బి) గణాంకాలు, తాజాగా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (పిఎంఐఈ) విడుదల చేసిన నివేదిక ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2016-2019 మధ్యకాలంలో దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు 24శాతం పెరిగినట్టు ఎన్సీఆర్బీ గణాంకాల ద్వారా వెల్లడయింది. దేశవ్యాప్తంగా నిరుద్యోగం కారణంగా 2018 నుండి 2020వరకు 9140 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని హోంశాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ సైతం రాజ్యసభలో తెలిపారు. 2014తో పోలిస్తే 2020లో నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు 60శాతం పెరిగాయి. 2014 నుంచి 2017 వరకు నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు పెద్దగా పెరగలేదు కానీ 2020లో ఈ సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది. ఇది చాలా పెద్దమార్పు. 2020లో ఆత్మహత్యలు ఇంతలా పెరగడానికి గత సంవత్సరాల్లో ఎలాంటి మార్పు చోటు చేసుకున్నాయో పరిశీలించాలి. ఒక్క రోజులో ఉద్యోగం పోవడమో, లేదా రాకపోవడమో కారణంగా ఎవరూ ఆత్మహత్యచేసుకోరు. పరిస్థితులు మెల్లమెల్లగా విషమించి, పరిస్థితులను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు యువత. ఐదో ఎకనామీ దేశంగా దూసుకెళ్తున్న భారత్‌ను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యనిరుద్యోగ సమస్య. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి రికార్డు స్థాయిలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది. తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, ఎన్నికల్లో ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే లేదు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీకి ఓట్లువేస్తే మరో అడుగు ముందుకేసి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు నిరుద్యోగిత రేటు 5.44 శాతం ఉండగా 2017లో 5.44శాతం వద్ద ఉన్న తర్వాత నాలుగేళ్ల పాటు ఇదే విధంగా నత్తనడకన కొనసాగింది. 2019లో కొవిడ్ కారణంగా ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. డిమాండ్, సప్లయ్ గొలుసు దెబ్బతినడం, కార్మికుల వలస, ఇతర కారణాలరీత్యా 2020 నాటికి నిరుద్యోగ సమస్య ఎనిమిది శాతానికి పెరిగింది. 2021లో 2.02శాతం పుంజుకొని 5.98 శాతానికి క్షీణించింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరం త్రైమాసికంలో నిరుద్యోగిత రేటు ఏకంగా 12.76 శాతం నమోదైంది. మానవాభివృద్ధి నివేదిక ప్రకారం 192 దేశాల్లో నిర్వహించిన సర్వేల్లో ప్రపంచ దేశాల్లో ఐదో అతిపెద్ద ఆర్థిక దేశంగాఎదుగుతున్న భారత్ ర్యాంకు నిరుద్యోగ ఆత్మహత్యల్లో 132కు పడిపోయింది. ఇక మన దాయాది దేశాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. నేపాల్ 143ర్యాంక్, పాకిస్థాన్ 161వ ర్యాంకులో ఉన్న ఇదేమీ ఓదార్పునిచ్చే విషయం కానే కాదు. మన పొరుగు దేశాల లిస్టులో ఉన్న భూటాన్ 127వ స్థానంలోను, బంగ్లాదేశ్ 129వ స్థానాల్లో ఉండి మనకంటే ఎంతో



బెటర్‌గా ఉన్నాయి. భారత్ కన్నా పైర్యాంకుల్లో నిలిచాయి. తాజా మానవాభివృద్ధి నివేదిక 2021-2023 చూస్తే మనదేశంలో నిరుద్యోగ సమస్య ఊహించని స్థాయికి చేరింది. 2020-2021లో 24శాతం నిరుద్యోగులు ఆత్మహత్యలు జరిగాయి. నిరుద్యోగ భృతేకాకుండా అప్పులపాలవడం, దివాలా వంటి ఆర్థిక సమస్యల కారణంగా కూడా 2018-2020 మధ్య ఆత్మహత్యలు పెరిగాయి. ఈ మూడేళ్లలో ఆర్థికసమస్యల కారణంగా 16,091 మంది ఆత్మహత్య చేసుకున్నారు. 2019లో అత్యధికంగా 5,908 మంది ఆత్మహత్య చేసుకున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో రిపోర్టు ఆధారంగా ఈ గణాంకాలను ప్రభుత్వం వెల్లడించింది. 2016-19 మధ్యకాలంలో దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు చాలా పెరిగాయి. దేశవ్యాప్తంగా 2016లో నిరుద్యోగులు ఆత్మహత్య కేసులు 2,298 నమోదుకాగా, 2019లో ఈ సంఖ్య 2,851కి పెరిగింది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో వీటి సంఖ్య ఎక్కువ ఉన్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతాల్లో సైతం నిరుద్యోగుల ఆత్మహత్యలు ఎక్కువగా నమోదవుతున్నాయి. కర్ణాటకలో 2016లో 224 ఆత్మహత్యలు నమోదుకాగా, 2019 నాటికి 553కు ఎగబాకింది. 2016లో 2,298, నిరుద్యోగుల బలవన్మరణాలు జరిగితే 2017లో 2,404 మంది, 2018లో 2,741 మంది, 2019లో 2,851 నిరుద్యోగుల ఆత్మహత్యలు వారి బలవన్మరణాలు కనిపిస్తున్నాయి. తాజాగా వెలువడిన గణాంకాల ప్రకారం రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల వారీగా చూస్తే దేశంలోఅత్యధికంగా హర్యానాలో 37.3 నిరుద్యోగ రేటు ఉంది. ఆ తర్వాత జమ్మూకాశ్మీర్ 32.8, రాజస్థాన్ 31.4, జార్ఖండ్ 17.3, త్రిపుర 16.3, గోవా 13.7, బీహార్ 12.8నిరుద్యోగ రేటు గల రాష్ట్రాలుగా ఉన్నాయి. ఇక తెలంగాణ రాష్ట్రానికి వస్తే నిరుద్యోగిత రేటును తగ్గించడంలో తెలంగాణ రాష్ట్రం మెరుగైన ఫలితాలు సాధించింది. సిఎంఈఇ నివేదిక ప్రకారం నిరుద్యోగిత రేటు ఏడుశాతం నుండి నాలుగుశాతానికి పరిమితమైనది. రాష్ట్రంలో నాలుగుశాతం ఉండగా, దేశంలో గ్రామీణప్రాంతాల్లో గతనెలలో 8.04 శాతం, పట్టణ ప్రాంతాల్లో 7.74 శాతం, నిరుద్యోగ రేటు పెరిగింది. ప్రపంచంలోనే టాప్ 6వ ఆర్థికవ్యవస్థలోని నిరుద్యోగిత రేటును పరిశీలిస్తే టాప్ 1 దేశమైన అమెరికాలో నిరుద్యోగిత రేటు 3.7 శాతంగా ఉండగా, రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనాలో 5.40 శాతం, మూడో స్థానంలో ఉన్న జపాన్ 2.60 శాతం, జర్మనీలో ఇది 1.90 శాతం, యూకెలో నిరుద్యోగిత రేటు 3.80 శాతం ఉన్నాయి. ప్రపంచంలోనే ఏడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన ఫ్రాన్స్‌లో నిరుద్యోగిత రేటు 7.40శాతం, ఎనిమిదో ఆర్థిక వ్యవస్థ కలిగిన కెనడాలో 4.90 శాతం, తొమ్మిదో ఆర్థికవ్యవస్థ కలిగి ఉన్న ఇటలీలో 8.1 శాతం, పదవ ఆర్థిక వ్యవస్థ ఉన్న బ్రెజిల్‌లో నిరుద్యోగిత రేటు 9.10 శాతంగా ఉంది. ఈ దేశాలతో పోల్చితే మనదేశ నిరుద్యోగ రేటు మరీ దారుణమైనస్థితి ఉన్నట్లు అనిపించదు. అయితే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా పేరుగాంచిన భారత్‌కు మాత్రం ఇవి గొడ్డలిపెట్టు వంటిదే. 2020 మార్చి1 నాటికి ప్రభుత్వ శాఖల్లో 8,72,243 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటులో వెల్లడించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ 2018 మార్చి 1నాటికి 6,83,823 ఖాళీ పోస్టులు, 2019 మార్చి 1 నాటికి 9,10,153 ఖాళీలున్నాయన్నారు. అంటే రెండింటికి పొంతనలేని సమాధానాలు చెబుతుంది కేంద్ర ప్రభుత్వం. రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు స్టాఫ్ సెలక్షన్ కమిషన్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ల ఆధ్వర్యంలో 2018-19నుంచి 2020-2021వరకు, 2,65,468 ఖాళీలను మాత్రమే భర్తీచేశారు. ఉద్యోగం కావాలనే సంకల్పంతో నిరుద్యోగులు కష్టపడి, ఒక ఉద్యోగాన్ని మనసులో ఫిక్స్ చేసుకొని, దానికోసం కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. అది రాకపోతే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి, చిన్న పనులు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవితాన్ని ప్రారంభించాలి తప్ప ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు మనసు నుండి తీసివేసి, బతకడానికి బలంగా తయారు కావాలి. అలాంటప్పుడే నిరాశ, నిస్పృహాలో ఉన్న యువత కూడా ఒడిదుడుకులొచ్చినా దృఢ సంకల్పంతో వారు అనుకున్న గమ్యాలను చేరుతారు. ●

# అత్యాచారాలకు కఠిన శిక్షలు అవసరం

సి.హెచ్.ప్రతాప్

కామ పిశాచుల నుండి అభంశుభం ఎరుగని అమాయకపు పిల్లలను కాపాడడానికి పదేళ్ల క్రితం కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన పోక్సో (లైంగిక అత్యాచారాల నుంచి బాలలను రక్షించే) చట్టం ఆశించిన ప్రయోజనం కలిగించలేదన్న జాతీయ నేర గణాంకాల బ్యూరో గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సదరు గణాంకాల ప్రకారం ఈ పోక్సో చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత చిన్నారులపై లైంగిక వేధింపులు, దాడుల కేసులు తగ్గడానికి బదులు గణనీయంగా పెరిగాయి. 18ఏళ్లలోపు బాల బాలికలను లైంగిక దాడుల నుంచి కాపాడడం కోసం 2012 నవంబర్ 14 బాలల దినోత్సవం నాడు పోక్సో అవతరించింది. కాగా 2016-2020 మధ్య పోక్సో కేసులు 30శాతం పెరిగాయి. 2019, 2020లలో చేరి 49 వేలకు పైగా కేసులు రికార్డయ్యాయి. 2017-2020 మధ్య సంభవించిన ఉదంతాల్లో 97 శాతానికి పైగా బాలికలపై జరిగిన అత్యాచారాలే కావడం గమనార్హం. పసితనంలో జరిగే లైంగిక వేధింపులు వారి మనస్సులపై చెరగని ముద్ర వేసి వారి ప్రవర్తనను జీవితాంతం క్షోభ పెడుతుందని పలు మానసిక శాస్త్రవేత్తలు కుండబద్దలు కొడుతున్నారు. పిల్లలపై లైంగిక వేధింపుల వల్ల దీర్ఘకాలిక ఇబ్బందులు, వేధింపుల నివారణ, వాటిని సకాలంలో గుర్తించడం, చట్టం ద్వారా ఎదుర్కొనేందుకు ప్రభుత్వంతోపాటు ఇతర భాగస్వాములకు అవగాహన కల్పించడం ముఖ్యం. చాలా మంది చిన్న పిల్లలు లైంగిక వేధింపులు ఎదు




ర్కొంటున్నప్పటికీ వారిని గుర్తించలేకపోతున్నారు. దీంతో కీచకులపై ఫిర్యాదులు చేయలేకపోతున్నారు. ఇదే దుర్మార్గులకు అనుకూలంగా మారింది. చాలా సందర్భాల్లో లైంగికంగా వేధించే వారు కుటుంబ సభ్యులు లేదా దగ్గరి బంధువులై ఉండటం వల్ల ఫిర్యాదు చేయడానికి వెనుకాడుతున్నారు. ఈ చట్టం కింద నమోదవుతున్న 43.44 శాతం కేసుల్లో నిందితులు విడుదలైపోతున్నారని గణాంకాలు తెలియచేస్తున్నాయి. కేవలం 14.03 శాతం కేసుల్లోనే శిక్షలు పడుతున్నాయి. చట్ట ప్రకారం బాలలపై అత్యాచార కేసులను ఏడాదిలో పరిష్కరించాలి. కాని వాస్తవంలో కేసుల పరిష్కారానికి 6-8 సంవత్సరాలు పడుతోంది. దీనివల్ల విచారణ సమయంలో బాధితబాలలు మానసిక వేదనకు గురవుతున్నారు. కేసులు తొందరగా గట్టెక్కడానికి ప్రత్యేక న్యాయస్థానాల నియామకం కూడా జరుగుతున్నది. అయినా ప్రయోజనం కలగడం లేదు. కేసు నడుస్తున్న సమయంలో బాధిత బాలలకు సహాయకులను ఏర్పాటు చేయాలన్న నిబంధన అమలుకు నోచుకోవడం లేదు. బాలలపై అత్యాచారమనే అంశమే అత్యంత జుగుప్సాకరమైంది. బాధాకమైనది. పోక్సో చట్టం కూడా దీనిని అరికట్టలేకపోవడం దురదృష్టకరం. ఎన్ని చట్టాలు తెచ్చినా, ఎన్ని ప్రత్యేకన్యాయస్థానాలను నియమించినా వృధా అవుతున్నదితప్ప కేసులు తగ్గడంలేదు. బాలికలపై లైంగిక దాడుల నివారించడానికి ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాల ద్వారా విధించే శిక్షలు కఠినంగా ఉండాలి. నిందితులు శిక్షలనుండి తప్పించుకోకుండా చూడాలి. ●

# 'పొగమంచు నీరు' ఎద్దడికి పరిష్కారం!



యేచన్ చంద్రశేఖర్

మానవ మనుగడకు నీరు అత్యంతావశ్యకమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రపంచ జనాభాలో దాదాపు 40 శాతం మంది నీటిఎద్దడి ఎదుర్కొంటున్నారు. దాదాపు ఇరవై లక్షల మంది రక్షిత మంచినీటి సమస్యను ఎదుర్కొంటుండగా అందుకురెట్టింపు సంఖ్యలో అంటే దాదాపు నలభైఐదు లక్షల మంది సరైన మురుగునీటి వ్యవస్థలేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పాపులేషన్ యాక్షన్ ఇంటర్నేషనల్ సంస్థ అంచనా ప్రకారం 2025 నాటికి 48 దేశాలలో దాదాపు రెండు కోట్ల 80 లక్షలపై చిలుకు జనాభా నీటిఎద్దడి ఎదుర్కోనున్నామని తెలిపింది. వీటిలో అత్యధికంగా 40దేశాలుపశ్చిమ ఆసియా, ఉత్తర ఆఫ్రికాలో ఉన్నాయి. భవిష్యత్తులో పొంచి ఉన్న ముప్పు నుండి ఉపశమనం పొందడానికి ఆయా దేశాలు ఇప్పటికే తమ ప్రయత్నాలు మొదలుపెట్టాయి. పొగమంచు నుండి మంచినీటిని ఉత్పత్తి చేయడం అన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో సాధ్యం కాకపోయినప్పటికీ ఈ తరహా ఏర్పాట్లు పర్వత ప్రాంతాలు అధికంగా ఉండే యెమెన్, చిలీ, మెక్సికో, దక్షిణాఫ్రికా దేశాలలో చేపడుతున్నారు. ఉత్తర ఆఫ్రికా దేశమైన మొరాకో 'క్లౌడ్ ఫిషర్ నెట్' ప్రక్రియద్వారా పొగమంచును నీటిని ఒడిసిపట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జర్మన్ వాటర్ ఫౌండేషన్‌కు చెందిన పీటర్ ట్రౌట్వీన్ అభివృద్ధి చేసిన ఈ అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వాతావరణంలో ఉండే తేమని మంచి నీరుగా మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. కొన్ని ఇతర దేశాలు కూడా ఈ సాంకేతిక ప్రక్రియను అవలంబిస్తున్నప్పటికీ ఈ ప్రక్రియ ద్వారా ప్రపంచంలోనే పొగమంచు నుండి భారీ పరిమాణంలో నీటిని సేకరిస్తున్న దేశం మొరాకో. క్లౌడ్ ఫిషర్ విధానంలో సాలేపురుగు తన గూడులోపడ్డ కీటకాలను భక్షించేలాగా ఇక ఇనుప జల్లెడను ఏర్పాటు చేసి దానిపై పేరుకునే పొగమంచు నుంచి స్వచ్ఛమైన మంచి నీటిని సేకరిస్తారు. గరిష్టంగా గంటకు 120 కి.మీ వేగంతో వీచే గాలిని సైతం తట్టుకునే సామర్థ్యం కలిగి ఉండటం క్లౌడ్ ఫిషర్ నెట్‌ల ప్రత్యేకత. సాధారణంగా దైనందిన మానవ వినియోగానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమయ్యే నీటికోసం మనం వర్షాలు, భూగర్భజలాలు, నదులపై ఆధారపడుతుంటాం. అయితే వాతావరణ అసౌతుల్యం, యధేచ్ఛగా అడవుల నరికివేత, పట్టణీకరణ పెరిగిపోతున్న వాయుకాలుష్యం తదితర కారణాలతో రుతుపవనాలు ఆలస్యం కావడం దాని పర్యవసానంగా అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఏర్పడడంతోపాటు భూగర్భజలాలు అడుగంటిపోయి తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడుతోంది. ప్రజారోగ్యానికి రక్షిత మంచినీటి అవశ్యకతను గుర్తెరిగిన ప్రపంచ దేశాలు అందుకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ కృషి చేస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రకృతిలోని ఆవిరి, పొగమంచు నుంచి క్లౌడ్ ఫిషర్ నెట్‌లను ఉపయోగించి మంచినీటిని ఉత్పత్తిచేసే సాంకేతికప్రక్రియ అందుబాటులోకి రావడం ఒయాసిస్సులో మంచినీరు దొరికినట్ల



యింది. ఈ అద్భుతమైన సాంకేతిక ప్రక్రియను ఉపయోగించి ప్రపంచంలో నీటిఎద్దడి ఎదుర్కొనే ఎన్నో దేశాలకు అతి తక్కువ ఖర్చుతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా రక్షితమంచినీరు అందించగలడం విశేషం. క్లౌడ్‌ఫిషర్ నెట్ ఏర్పాటు, నిర్వహణ కూడా సులభమేకాక ఈ ప్రక్రియద్వారా మంచి నీటి ఉత్పత్తికి ఎలాంటి విద్యుత్‌శక్తి కూడా అవసరం లేదు. సంవత్సరం పొడుగునా పొగమంచు అధికంగా ఉండే పర్వతశ్రేణులు, తీర ప్రాంతాల్లో క్లౌడ్‌ఫిషర్ నెట్‌ల ఏర్పాటు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. సగటున ఒక్కో నెట్‌నుండి ప్రతిరోజు 600 లీటర్ల మంచి నీటిని సేకరించే అవకాశం ఉంది. ఈ నూతన విధానం మానవాళికి ఒక గొప్ప మంచినీటి సేకరణ వనరుగా మారనున్నది. క్లౌడ్ ఫిషర్ నెట్‌లపై పేరుకున్న మంచుబిందువులు క్రమంగా ఘనీభవించి ఒక పాత్రలోకి చేరి అక్కడినుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన వడపోత వ్యవస్థ ద్వారా రక్షిత మంచినీరుగా బయటికి వెలువడి పైపులద్వారా పరిసరగ్రామాలకు చేరుకుంటాయి. 2013 నాటికి పొగమంచు ద్వారా మంచినీటిని ఉత్పత్తి చేస్తున్న వివిధ సాంకేతిక ప్రక్రియల్లోని లోటుపాట్లు ప్రత్యేకించి వేగంగా వీచే గాలుల సమస్యను అధిగమించడానికి జర్మన్ వాటర్ ఫౌండేషన్ వారుపీటర్ ట్రౌట్వీన్, ఇతర పరిశోధకులతో పని ప్రారంభించారు. 2013 నుండి 2016 మధ్యకాలంలో పీటర్ ట్రౌట్వీన్ బృందం బౌట్మేజ్‌గైడా పర్వతశ్రేణుల్లో ప్రయోగాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టులో పది రకాల నెట్‌లను ఉపయోగించి వాటి నమూనాల రూపకల్పన, నిర్మాణం, నాణ్యతా ప్రమాణాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఎట్టకేలకు రెండుసంవత్సరాలపాటు పీటర్ ట్రౌట్వీన్ వివిధ రకాల నెట్‌లను ఉపయోగించి తక్కువ ఖర్చుతో గరిష్ట నీటిసేకరణ సామర్థ్యాన్ని నిశితంగా అధ్యయనం చేసిన పిమ్మట 'మోనోఫిల్టర్స్' అత్యంత ప్రభావవంతమైనవిగా గుర్తించారు. క్లౌడ్ ఫిషర్ నెట్ ఏర్పాటు చేయబడినప్రాంతం, ఆయా రుతుకాలాన్నిబట్టి ఒక్క చదరపు అడుగు నెట్ నుండి దాదాపు నాలుగు నుండి పద్నాలుగు లీటర్ల మంచి నీరు ఉత్పత్తి అవుతుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టు ద్వారా మొరాకోలోని దుర్భిక్ష ప్రాంతమైన బౌట్మేజ్‌గైడా ప్రజలకు మంచినీరు అందిస్తుండడంతో మహిళలు, పిల్లలకు ఎంతో సమయం ఆదా అవుతోంది. మంచినీటి సేకరణ కోసం ఎంతో సమయం వెచ్చించేవారు. ఈప్రాజెక్టు కారణంగా ఆదా అవుతున్న సమయాన్ని చదువు, ఇతర పనుల నిమిత్తం సద్వినియోగం చేసుకోగలుగుతున్నారు. క్లౌడ్ ఫిషర్‌నెట్ సాంకేతిక పరిజ్ఞానంతో వాతావరణంలోని ఆవిరితో మంచినీటిని సంగ్రహించే విషయమై సుదీర్ఘకాలంగా ఒక స్వచ్ఛంద సంస్థతో కలిసి పనిచేస్తున్న పీటర్ ట్రౌట్వీన్ మొరాకోలో అత్యంత పొడి వాతావరణం ఉండే 'బౌట్ మెజ్గీడా' పర్వత ప్రాంతంలో ఏర్పాటుచేశారు. రెండు సంవత్సరాల పాటు వివిధ రకాల నెట్‌లను ఉపయోగించి గరిష్ట నీటి సేకరణ సామర్థ్యాన్ని నిశితంగా అధ్యయనం చేసిన పిమ్మట 'మోనోఫిల్టర్స్' అత్యంత ప్రభావవంతమైనవిగా గుర్తించారు. క్లౌడ్‌ఫిషర్ నెట్‌ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మోనోఫిల్టర్స్ ఆహారభద్రత ప్రమాణాలతోపాటు అల్ట్రావయొలెట్ కిరణాలను కూడా తట్టుకోగలవు. ఈ ప్రాజెక్టు యునైటెడ్ నేషన్స్ ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ చేంజ్ మోమెంటం ఫర్ చేంజ్ అవార్డును దక్కించుకోవడం అత్యంత ప్రతిష్టాత్మకం. నానాటికీ తీవ్రమవుతున్న నీటిఎద్దడిని తట్టుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా పర్వత ప్రాంతాలలో నివసించే ప్రజలకు పొగమంచు ద్వారా రక్షిత మంచినీటిని ఉత్పత్తి చేసే క్లౌడ్ ఫిషర్ నెట్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒక చక్కటి పరిష్కారంగా అందించారు. ●

(రచయిత: మాజీ రాష్ట్ర కార్యదర్శి)

# ఇండోనేసియాలో భారీ భూకంపం

**న్యూఢిల్లీ, జనవరి 10:** ఇండోనేషియాలోని తనింబల్ ప్రాంతంలో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 7.7గా తీవ్రత నమోదైంది. యూరోపియన్ మెడిటరేనియన్ సిస్మోలాజికల్ సెంటర్ ప్రకారం, భూకంపం భూమి ఉపరితలం నుంచి 97 కిలోమీటర్ల లోతులో ఉంది. ప్రజలంతా తమ నివాసాల నుంచి బయటికి వచ్చి ప్రాణాలు కాపాడుకోవాలని హెచ్చరించింది. భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన ప్రజలు తమ నివాసాల నుంచి దూరంగా బయటికి పరుగులు పెట్టారు. మొదట భూ కంపం కారణంగా సునామీ హెచ్చరికలు కూడా వచ్చాయి. అయితే ఎలాంటి సూచనలు లేకపోవడంతో మూడు గంటల తర్వాత ఈ సునామీ హెచ్చరికలను ఉపసంహరించుకుంది. శక్తివంతమైన భూకంపం తూర్పు ఇండోనేషియాలోని అనేక భవనాలను దెబ్బతీసింది. ఉత్తర ఆస్ట్రేలియాలో కూడా ప్రకంపనలు విస్తృతంగా నమోదయ్యాయి. భూప్రకంపనలతో జనం ఇళ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. 'భూకంపం కేంద్రం చుట్టూ నాలుగు టైడ్ గేజ్ పరిశీలనల ఆధారంగా, ఇది సముద్ర మట్టంలో గణనీయమైన క్రమరాహిత్యాన్ని లేదా మార్పును చూపలేదు' అని ఇండోనేషియా వాతావరణ శాస్త్రం, జియోఫిజికల్ ఏజెన్సీ అధిపతి ద్వికోరిటా కర్నావతి అన్నారు. నైరుతి మలుకులోని వాటువే గ్రామంలోని ఇళ్లు, కమ్యూనిటీ భవనాలకు నష్టం వాటిల్లినట్లు జాతీయ విపత్తు నివారణ సంస్థ తెలిపింది. ప్రాణనష్టం జరిగినట్లు ఎలాంటి సమాచారం లేదు. అయితే నివాసాలు, భవనాలు దెబ్బతిన్నట్లు తెలిసింది. డార్విన్ నగరంతో సహా ఉత్తర ఆస్ట్రేలియాలో 1,000 మందికిపైగా ప్రజలు భూకంపం అనుభూతి చెందినట్లు జియోసైన్స్ ఆస్ట్రేలియా తెలిపింది. జాయింట్ ఆస్ట్రేలియా సునామీ హెచ్చరిక కేంద్రం ఈ భూకంపం ప్రధాన భూభాగానికి లేదా ఏదైనా ద్వీపాలు లేదా భూభా గాలకు సునామీ ముప్పు లేదని పేర్కొం ది. కాగా ఇండోనేషియా తరచుగా భూకంపాలతో వణుకుతుంది. పంచం లోని భూకంపం, అగ్నిపర్వత కార్యకలా పాలు చాలా వరకు సంభవించే పసిఫిక్ మహా సముద్రం చుట్టూ భూకంప లోపాల ఆర్క్ అయిన పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ అని పడుతుంది. గత యేడాది నవంబర్‌లో ఇండోనేషియాలోని ప్రధాన ద్వీపంలో సంభవించిన శక్తివంతమైన భూకంపం వల్ల 162 మంది మంణించారు, వందలాది మంది గాయపడ్డారు.

# తమిళనాడు గవర్నర్‌పై డిఎంకె యుద్ధం




## గెట్ అవుట్ రవి పేరుతో సంచలన పోస్టర్లు

**చెన్నై, జనవరి 10:** తమిళనాడులో గవర్నర్ అండ్ సిఎం మధ్య సాగుతోన్న కోల్డ్ వార్ బరస్ట్ అయింది. అసెంబ్లీ వేదికగా గవర్నర్ వర్సెస్ సిఎం ఫైట్ కాకరేపుతోంది. రాజ్‌భవన్ అండ్ సెక్రెటేరియట్ మధ్య గ్యాప్ రోజురోజుకీ పెరిగిపోతోంది. పరిస్థితి ఎంతవరకూ వచ్చిందంటే అసెంబ్లీలో ప్రసంగాన్ని మధ్యలో ఆపేసి గవర్నర్ వెళ్లిపోయేంతగా. అవును తమిళనాడు అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ రవి, సిఎం స్టాలిన్ మధ్య రచ్చ జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగం కాకుండా ఇతర అంశాలను గవర్నర్ ప్రస్తావించారంటూ డిఎంకె కూటమి ఎమ్మెల్యేలు సభలో ఆందోళనకు దిగారు. దాంతో ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేసి వెళ్లిపోయారు గవర్నర్ రవి. అసెంబ్లీలో గవర్నర్ రవి ప్రసంగాన్ని డిఎంకెతో సహా మిత్రపక్ష ఎమ్మెల్యేలు అడ్డుకున్నారు. లౌకికవాదంతో పాటు పెరియార్, అంబేద్కర్, కె.కామరాజ్, సిఎన్ అన్నాదురై, కరుణానిధి లాంటి ప్రముఖ పేర్లను ప్రస్తావించకుండా గవర్నర్ ప్రసంగించడం అభ్యంతరం తెలిపారు. తమిళనాడు పేరును తమిళగం అని మార్చాలన్న గవర్నర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కావాలనే తమిళ ప్రజలను గవర్నర్ కించపరుస్తున్నారని ఆరోపించారు డిఎంకె సభ్యులు. తమిళనాడు చరిత్రను వక్రీకరించి పుస్తకాలు రాశారని, వాటిని సవరించాల్సిన అసవరం ఉందన్నారు గవర్నర్ రవి. తమిళనాడు అంటే ద్రవిడుల భూమి ఉన్న ప్రచారం జరిగిందని, కానీ ఆ పేరు తమిళగం అని మార్చాలన్నారు. దీనిపై సిఎం స్టాలిన్‌తోపాటు డిఎంకె సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల తీరును నిరసిస్తూ తన ప్రసంగాన్ని ఆపేసి వెళ్లిపోయారు గవర్నర్ రవి. దాంతో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంచేసిన ప్రసంగాన్ని మాత్రమే రికార్డు చేయాలంటూ సిఎం స్టాలిన్ స్పీకర్‌ను కోరారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ ప్రసంగాన్ని యథావిధిగా ఉంచాలంటూ అసెంబ్లీ తీర్మానాన్ని కూడా సభ ఆమోదించింది. అయితే గవర్నర్ ప్రసంగం కొనసాగుతున్నంతసేపు, అధికార సభ్యుల నినాదాలతో దద్దరిల్లిపోయింది తమిళనాడు అసెంబ్లీ. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలను ఇక్కడ రుద్దొద్దు, దయచేసి తమిళనాడు వదిలి వెళ్లిపోండి అంటూ నినదాలు చేశారు డిఎంకె అండ్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. ఇదిలా ఉండగా, గవర్నర్ వ్యవహారం శృతిమించిందంటూ ఆగ్ర హం వ్యక్తంచేస్తోన్న డిఎంకె నేతలు, ఊహించని విధంగా గెట్ అవుట్ రవి అంటూ ప్రచారం చేస్తున్నారు. గవర్నర్‌కు వ్యతిరేకంగా గెట్ అవుట్ రవి అంటూ తమిళ నాడు వ్యాప్తంగా పోస్టర్లు అంటించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలోనూ ఇదే స్లోగన్‌తో హ్యాష్‌ట్యాగ్ క్రియేట్ చేసి ట్రెండ్‌చేస్తున్నారు. దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 121, మృతి ఒకరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,80,215

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 121 కేసులు నమోదయ్యాయి. ఒకరు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,094 215కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,174మంది కోలుకోగా 2319మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,722కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,820కి చేరగా, 79,88, 275 మంది వరకు కోలుకున్నారు. 1,48, 418మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,929కి చేరింది. అందులో 67,56, 016మంది కోలుకున్నారు. 71,567మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,317 చేరింది. అందులో 40,31,805మంది కోలుకున్నారు. 40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,515కి చేరింది. అందులో 35,56, 407 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## పంజాబ్‌లో భారత్ జోడోయాత్ర బహిష్కరణకు బిజెపి పిలుపు

**చండీగఢ్, జనవరి 10:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను బహిష్కరించాలని పంజాబ్ ప్రజలకు బిజెపి పిలుపునిచ్చింది. సిక్కు వ్యతిరేక, పంజాబ్ వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ ఇంకా విడిచిపెట్టలేదని ఆరోపించింది. బిజెపి జాతీయ అధికార ప్రతినిధి జైవీర్‌షెర్గిల్ మంగళవారం ఓ ప్రకటనలో ఈ పిలుపునిచ్చారు. సిక్కుల మనోభావాలను బిజెపి గౌరవిస్తుందని ఆయన అన్నారు. సిక్కుల అమరత్వ దినోత్సవం డిసెంబర్ 26నే వీర్‌బాల్ దివస్‌ను బిజెపి అంకితభావంతో నిర్వహిస్తుందని షెర్గిల్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1984లో సిక్కులపై దాడులకు పాల్పడినవారికి కాంగ్రెస్ బహిరంగంగానే కిరీటాలు పెడుతోందని, అదే ఆ పార్టీ నిజ స్వరూపమని ఆయన విమర్శించారు. 1984, అక్టోబర్ 31న ఇందిరాగాంధీ హత్యానంతరం ఢిల్లీలో సిక్కులపై దాడులు జరిగిన విషయం గమనార్హం. అందుకు కాంగ్రెస్ అధినేత్రి ఓ సందర్భంగా సిక్కులకు క్షమాపణ తెలియజేశారు కూడా.

## 16,17 తేదీల్లో బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాలు

## ఎజెండాపై జాతీయ కార్యదర్శులతో చర్చించిన జెపి నడ్డా

న్యూఢిల్లీ, జనవరి 10: బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అధ్యక్షతన పార్టీ జాతీయ కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. జనవరి 16, 17 తేదీల్లో జరగనున్న జాతీయ కార్యవర్గ సమావేశాల ఎజెండా ఖరారు చేయడంతోపాటు పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. ఈ యేడాది పలు రాష్ట్రాల అసెంబ్లీలకు జరగనున్న ఎన్నికలతోపాటు, పార్టీలో సంస్థాగతంగా చేపట్టాల్సిన మార్పులపై వ్యూహ రచన చేయనున్నారు. జి 20కి భారత్ అధ్యక్షత వహిస్తున్న అంశంపైనా చర్చించనున్నారు. జాతీయ కార్యవర్గ సమావేశాలకు ప్రధాని మోడీతోపాటు పార్టీ సీనియర్ నేతలు హాజరు కానున్నారు.

# కొవిడ్ రూల్స్ సడలించిన సౌదీ అరేబియా

**రియాద్, జనవరి 10:** ప్రపంచం నలుమూలల నుంచి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు గుడ్‌న్యూస్. ఈ యేడాది హజ్ యాత్రకు వచ్చే యాత్రికుల సంఖ్యపై ఎలాంటి పరిమితి ఉండదని సౌదీ అరేబియా ప్రకటించింది. దేశ హజ్, ఉమ్రా మంత్రి తౌఫిక్ అల్-రబియా మాట్లాడుతూ, ఈ సంవత్సరం హజ్ యాత్రికుల సంఖ్య, వయోపరిమితి పరిమితులను తొలగిస్తున్నట్లుగా ప్రకటించింది. కరోనా మహమ్మారికి ముందు సంవత్సరాల్లో హజ్ యాత్రికుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, ఈ సంవత్సరం కూడా ఎక్కువ మంది వస్తారని భావిస్తున్నట్లుగా తెలిపారు. 2019లో తీర్థయాత్రలో సుమారు 2.5 మిలియన్ల మంది పాల్గొన్నట్లు తెలిపారు. కరోనా ఆంక్షల కారణంగా తర్వాతి సంవత్సరాల్లో సంఖ్య తగ్గిందన్నారు. ఆ తర్వాత కర్ఫ్యూ సడలింపు తర్వాత వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందన్నారు. అయితే ఈ యేడాది హజ్ యాత్రికులకు వయోపరిమితి లేదన్నారు. ఈ వివరాలను సౌదీ అరేబియా హజ్, ఉమ్రా మంత్రిత్వ శాఖ ట్వీట్ ద్వారా ఈ వివరాలను వెల్లడించింది. దీంతో భారత్‌లో కూడా హజ్ యాత్రికుల కోసం నిబంధనలను విడుదల చేసింది. అందులో తీర్థయాత్ర దరఖాస్తు ప్రయాణం జులై మధ్య వరకు చేసుకోవచ్చని తెలిపింది. ఇందుకోసం జాతీయ లేదా నివాస ధృవీకరణ పత్రాలను కలిగి



ఉండాలి. కరోనా వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రుజువు తప్పనిసరిగా ఉండాలి. అదనంగా వారు పవిత్ర స్థలాలను సందర్శించడానికి కనీసం 10 రోజుల ముందు ఎసిడబ్ల్యువై క్వాడ్రపుల్ మెనింజైటిస్ వ్యాక్సినేషన్ సర్టిఫికేట్‌ను తీసుకెళ్లాలని సూచించింది.

## మెట్రో పిల్లర్ కూలి తల్లి, కుమారుడి మృతి

**బెంగళూరు, జనవరి 10:** కర్ణాటక రాజధాని బెంగళూరులో విషాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న మెట్రో పిల్లర్ కూలి ఇద్దరు మృతి చెందారు. నగవర ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ద్విచక్రవాహనంపై వెళ్తోన్న కుటుంబ సభ్యులపై నిర్మాణంలో ఉన్న ఇనుప రాడ్డులతో ఉన్న పిల్లర్ జారిపడింది. దాంతో వారు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో తల్లి, మూడేళ్ల కుమారుడు మృతి చెందగా, తండ్రి, కుమార్తె తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వారిద్దరిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సహాయచర్యలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కొద్దిరోజుల క్రితం మహారాష్ట్రలో కూడా ఈ తరహా ఘటన ఒకటి చోటు చేసుకుంది.



## సెర్బియా కంపెనీలో సోనాకు వాటాలు

**ముంబై, జనవరి 10:** ఆటో విడిభాగాల తయారీ సంస్థ సోనా బిఎల్‌డబ్ల్యూ ప్రెసిషన్ ఫోర్జింగ్స్ (సోనా కామ్‌స్టార్) తాజాగా సెర్బియాకు చెందిన నోవెలిక్‌లో 54శాతం వాటాలు కొనుగోలు చేసింది. ఈ డీల్ విలువ 40.5మిలియన్ యూరోలు అంటే దాదాపు రూ.356 కోట్లు. అధునాతన డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ సెన్సార్స్ మార్కెట్లోకి ప్రవేశించేందుకు ఇది ఉపయోగపడనుంది. ఆటోమోటివ్ పరిశ్రమలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఈ విభాగం 2030 నాటికి 43 బిలియన్ డాలర్ల స్థాయికి చేరుతుందన్న అంచనాలున్నాయి. వాటాల కొనుగోలు డీల్ 2023 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని సోనా కామ్‌స్టార్ ఎడి వివేక్ విక్రమ్ సింగ్ తెలిపారు.

# ఆసుపత్రిలో చేరిన బొల్సొనారో

**ఒర్లాండో, జనవరి 10:** బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సొనారో అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ఓ ఆసుపత్రి బెడ్‌పై ఉన్న ఫొటోను ఆయన ట్విట్టర్‌లో షేర్ చేశారు. బ్రెజిల్‌లో బోల్సొనారో మద్దతుదారులు అరాచకం సృష్టించిన మరుసటి రోజు ఈ పరిణామం చోటు చేసుకోవడం విశేషం. కడుపునొప్పితో ఆయన ఆసుపత్రిలో చేరినట్లు సతీమణి మిషెల్ వెల్లడించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉందని కుటుంబ వర్గాలు వెల్లడించాయి. 2018 ఎన్నికల సమయంలో బోల్సొనారో కత్తిపోట్లకు గురయ్యారు. ఆ దాడిలో ఆయన మృత్యువు అంచు వరకు వెళ్లి ప్రాణాలతో బయటపడ్డారు. ఆ తర్వాత కొన్ని శస్త్రచికిత్సలు జరిగాయి. ఆ దాడి కారణంగా ఇప్పటికీ ఆయన కడుపునొప్పితో బాధపడుతున్నారు. ఆది కూడా కడుపులో నొప్పి రావడంతో ఒర్లాండోలోని ఆసుపత్రిలో చేరానని బోల్సొనారో తెలిపారు. తన క్షేమం కోసం ప్రార్థించిన వారికి కృతజ్ఞతలంటూ ట్వీట్ చేశారు. కాగా, బ్రెజిల్ రాజధాని బ్రసీలియాలో బోల్సొనారో తెలిపారు. తన క్షేమం కోసం ప్రార్థించిన వారికి కృతజ్ఞతలంటూ ట్వీట్ చేశారు. కాగా బ్రెజిల్ రాజధాని బ్రసీలియాలో బోల్సొనారో మద్దతుదారులు ఆదివారం




హింసాత్మక అల్లర్లకు పాల్పడిన విషయం విదితమే. ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో బోల్సొనారో ఓటమిని వ్యతిరేకిస్తున్న నిరసనకారులు, దేశ అధికార కేంద్రాలైన నేషనల్ కాంగ్రెస్, సుప్రీంకోర్టు, అధ్యక్ష భవనాలను ముట్టడించారు. భద్రతా వలయాలను ఛేదించుకుని కీలక భవనాల్లోకి చొరబడి అక్కడి సామగ్రిని ధ్వంసం చేశారు. భద్రతా దళ్ళాలు బాష్పవాయువు ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు.

# రూ.28 కోట్ల విలటువైన కొకైన్ పట్టివేత

## ఓ మహిళ కోరికతో డ్రగ్ తెచ్చానన్న నిందితుడు

**ముంబయి, జనవరి 10:** రూ.28 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను తరలించేందుకు యత్నించిన ఓ ప్రయాణీకుడిని ముంబయి విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. లగేజీ బ్యాగ్‌లో దాచిన 2.81 కిలోల కొకైన్‌ను



అధికారులు తమ తనిఖీల్లో భాగంగా గుర్తించారు. ఓ మహిళ హనీట్రాప్‌లో పడి ఆ ప్రయాణీకుడు ఈ డ్రగ్స్‌ను దేశానికి తీసుకొచ్చినట్లు దర్యాప్తులో తేలింది. నైనిటాల్‌కు చెందిన ఆ వ్యక్తి ఇటీవల ఇథియోపియాలోని అడ్డిస్ అబాబా నుంచి ముంబయికి వచ్చాడు. ఎయిర్‌పోర్టులో అతడి బ్యాగును తనిఖీ చేయగా 2.81 కిలోల కొకైన్ బయటపడింది. కొకైన్‌ను బ్యాగులో పెట్టి ఆపైన దుస్తులతో కవర్ చేశాడు. పట్టుబడ్డ కొకైన్ విలువ రూ.28.10 కోట్లు ఉంటుందని అంచనా. సోషల్ మీడియా ద్వారా పరిచయమైన ఓ మహిళ ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మబలికిందని దర్యాప్తు అధికారులకు నిందితుడు తెలిపాడు. ఆమె కోరిక మేరకే కొకైన్‌ను తీసుకొచ్చానని వివరించాడు. దీనిపై దర్యాప్తు కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది ముంబయ ఎయిర్‌పోర్టులో మాదకద్రవ్యాలు పట్టుబడటం ఇది మూడోసారి. శుక్రవారం భారత్‌కు చెందిన ఓ ప్రయాణీకుడు అడ్డిస్ అబాబా నుంచి 1.59 కిలోల కొకైన్‌తో పట్టుబడ్డాడు. దీని విలువ రూ.15.96 కోట్లు. కాగా, జనవరి 4న నైరోబీ నుంచి వచ్చిన మరో భారత ప్రయాణీకుడు 4.47 కిలోల హెరాయిన్‌తో పట్టుబడ్డాడు. దీని విలువ రూ.31.29 కోట్లు. వీటితోపాటు 13.73 కిలోల బంగారం, రూ.కోటిన్నర విలువ చేసే విదేశీ కరెన్సీని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు.



## జోషీమఠ్‌పై సుప్రీంకోర్టులో 16న విచారణ

## ప్రతిదానికీ మా వద్దకు రావొద్దు

## చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్

**న్యూఢిల్లీ, జనవరి 10:** జోషీమంఠ్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాలంటూ సుప్రీంకోర్టులో దాఖలైన పిల్‌పై చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ ధర్మాసనం మంగళవారం వాదనలు విన్నది. అయితే, దీనిపై అత్యవసరంగా విచారణ జరిపేందుకు నిరాకరించిన కోర్టు 16వ తేదీకి వాయిదా వేసింది.' ఈ దేశంలో ప్రతిదీ ముఖ్యమైందే. అందువల్ల ప్రతిదానికీ కోర్టు దాకా రావాల్సిన అవసరంలేదు. అక్కడ ప్రజలు ఎన్నుకున్న వ్యవస్థలు ఉన్నాయి. వారి పరిధిలో వారు చేయగలర్శు అని చీఫ్ జస్టిస్ వ్యాఖ్యానించారు. తక్షణం అక్కడి ప్రజలకు ఉపశమనం కలిగించాల్సి ఉన్నందున వెంటనే తాము దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్)పై విచారణ చేపట్టాలంటూ పిటిషన్‌దారు తరఫు న్యాయవాది పరమేశ్వర్‌నాథ్ మిశ్రా కోరగా చీఫ్ జస్టిస్ ఈ వ్యాఖ్యలు చేశారు. జోషీమఠ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని, అక్కడి బాధితులకు పరిహారం, ఆర్థిక సాయం అందించాలని అవిముక్తేశ్వరానంద సరస్వతి ఈ పిల్ దాఖలు చేశారు. పెద్దసంఖ్యలో ఆ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసినందున ఈ విపత్తు సంభవించిందని సరస్వతి తన పిల్‌లో పేర్కొన్నారు.

### మరో పట్టణంలోనూ 50 ఇళ్లకు పగుళ్లు

### వణికిపోతున్న చమోలీ జిల్లావాసులు

**చమోలీ, జనవరి 10:** భూమి కుంగిపోవడం, ఇళ్లు, రోడ్లు పగుళ్లు పారడం జోషీమఠ్‌కే పరిమితం కాదని, ఉత్తరాఖండ్‌లోని మరికొన్ని ప్రాంతాల్లోనూ ఆందోళనకర పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా చమోలీ జిల్లాలోని కర్ణప్రయాగ్ పట్టణంలోనూ అలాంటి పరిస్థితి నెలకొన్నదని స్థానికులు తెలిపారు. ఈ పట్టణంలోని బహుగుణనగర్‌లోని 50 ఇళ్లు బీటలు పారాయి. దాంతో, స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వం స్పందించి తమకు తక్షణం సాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. బహుగుణనగర్‌లోని పలు కుటుంబాలకు చెందినవారు ఇప్పటికే తమ ఇళ్లను ఖాళీ చేసి బంధువుల ఇళ్లల్లో తలదాచుకుంటున్నారు.

## మాస్కో-గోవా విమానానికి బాంబు బెదరింపు

## జామ్‌నగర్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా దించివేత

**జామ్‌నగర్, జనవరి 10:** గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో రష్యన్ విమానం అత్యవసరంగా దిగింది. మాస్కో నుంచి బయలుదేరిన అజుర్ ఏయిర్ అంతర్జాతీయ విమానాన్ని బాంబు బెదరింపు కారణంగా సోమవారం సాయంత్రం గుజరాత్‌లోని జామ్‌నగర్ విమానాశ్రయంలో అత్యవసరంగా దించారని విమానాశ్రయ అధికారి ఒకరు చెప్పారు. ఆ తర్వాత తన గమ్యస్థానమైన గోవాకు మంగళవారం మధ్యాహ్నం చేరుకుందని ఆయన అన్నారు. ఈ అంతర్జాతీయ విమానం అత్యవసరంగా దిగిన 15 గంటల తర్వాత జామ్‌నగర్ విమానాశ్రయం నుంచి మంగళవారం మధ్యాహ్నం బయలుదేరి ఓ గంట తర్వాత గోవాలోని డాబోలిమ్ విమానాశ్రయంలో దిగిందని విమానాశ్రయానికి చెందిన సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. అంతకుముందు.. మాస్కో



నుంచి గోవాకు వెళ్లాల్సిన ఈ అంతర్జాతీయ విమానంలో క్షుణ్ణంగా పరిశీలించిన జాతీయ భద్రతా సిబ్బంది (ఎన్‌ఎస్‌జి)కి అందులో అనుమానాస్పదంగా ఏమి కనిపించలేదు. విమానంలో బాంబు ఉందన్న బెదరింపు విషయం గురించి గోవా ఎటిసి చెప్పడంతో దాన్ని గుజరాత్‌లోని జామ్‌నగర్ విమానాశ్రయానికి మళ్ళించారని జామ్‌నగర్ విమానాశ్రయ డైరెక్టర్ తెలిపారు. ఈ విమానంలో 236 మంది ప్రయాణికులు, 8 మంది విమాన సిబ్బంది ఉన్నారు. దాంతో ఈ విమానాశ్రయంలో అత్యవసరంగా దిగిన మాస్కో-గోవా చార్టెడ్ విమానంలో జాతీయ భద్రతా సిబ్బంది అణువణువూ గాలించారని జామ్‌నగర్ విమానాశ్రయ డైరెక్టర్ తెలిపారు. అయితే ఆ విమానంలో ఎటువంటి అనుమానస్పదమైన వస్తువేదీ వారికి కనిపించలేదన్నారు. వాస్తవానికి ఈ విమానం మంగళవారం ఉదయం 10-30 గంటల నుంచి 11 గంటల మధ్య చేరుకోవాల్సి ఉండిందని, బాంబు బెదరింపు దృష్ట్యా ప్రయాణికులందరి సామాన్ల బ్యాగులను తనిఖీ చేశారని ఆయన అన్నారు.

# బలవంతపు మత మార్పిడులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జనవరి 10:** బలవంతపు మత మార్పిడులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మత మార్పిడి అనేది రాజకీయ రంగు పులుముకోకూడదని తీవ్రమైన సమస్య అని గమనించింది. మోసపూరిత మత మార్పిడులను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకునేలా కేంద్రానికి, రాష్ట్రాలకు దిశానిర్దేశం చేయాలని దాఖలైన పిటిషన్‌పై భారత అటార్నీ జనరల్ సాయాన్ని కోరింది. బెదిరించి, మోసపూరిత చర్యలు, ఆర్థిక బహుమతులు, ఇతర ప్రయోజనాలతో ప్రలోభపెట్టడం ద్వారా జరిపే మత మార్పిడులకు చెక్ పెట్టాలని దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సిటి రవికుమార్‌తో కూడిన బెంచ్ విచారిస్తోంది. న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ ఈ పిటిషన్ వేశారు. పిటిషన్ విచారణకు హాజరుకావాలని అటార్నీ జనరల్ వెంకటరమణిని ధర్మాసనం కోరింది. ప్రలోభపెట్టి, బలవంతంగా, ఇతర మార్గాల ద్వారా మత మార్పిడులు జరుగుతున్నట్లయితే, ఏం చేయాలి? దిద్దుబాటు చర్యలు ఏమిటీ? అని ప్రశ్నించింది. విచారణ ప్రారంభ ప్రారంభంలో ఈ పిటిషన్ రాజకీయ ప్రేరేపితమైనదని తమిళ నాడు తరపున వాది స్తున్న సీనియర్ న్యాయవాది విల్సన్ అన్నారు. అయితే దీనిపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది కేవలం ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, దీన్ని రాజకీయం చేయొద్దని సూచించింది. బలవంతపు మత మార్పిడులు దేశవ్యాప్త సమస్య అని,



ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని పిటిషనర్ కోరారు. బెదిరించి, ఆర్థిక ప్రయోజనాల ఆశ చూపించి చేసే మత మార్పిడులను నియంత్రించడంపై లా కమిషన్ ఒక నివేదికలను, బిల్లును రూపొందించేలా చూడాలని పిటిషనర్ కోరారు. దీనిపై ఫిబ్రవరి 7న తదుపరి విచారణ జరగనుంది. కాగా బలవంతపు మత మార్పిడి జాతీయ భద్రతకు ప్రమాదకరమే కాకుండా పౌరుల మత స్వేచ్ఛకు భంగం కలిగించవచ్చునని ఇటీ వల అత్యున్నత న్యాయ స్థానం పేర్కొంది. ఇలాంటి తీవ్రమైన సమ స్యను పరిష్క రించడానికి కేంద్రం జోక్యం చేసుకోవాలని, ఆ దిశగా నిజాయతీగా ప్రయతించాలని కోరింది. మోసం, ప్రలోభాలు, బెదిరింపుల ద్వారా తమ మార్పిడిని ఆపకపోతే చాలా క్లిష్ట పరిస్థితి తలెత్తుతుందని కోర్టు హెచ్చరించింది.

# రాహుల్ జోడో యాత్ర భద్రతకు పంజాబ్ పోలీసుల ప్రత్యేక దళం

**ఛండీగఢ్, జనవరి 10:** కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర భద్రత విషయంలో ప్రతిపక్ష, అధికార పక్షాల మధ్య వివాదం నెలకొంది. రాహుల్ భద్రత విషయంలో కేంద్రం రాజీపడుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. ఢిల్లీలో భద్రతా ఉల్లంఘనలు జరిగాయంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాసింది. అయితే నిబంధనల ప్రకారం భద్రత ఇస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ అధికారులు చెప్పారు. ప్రస్తుతం హర్యానాలో కొనసాగుతున్న రాహుల్ యాత్ర తదుపరి సున్నితమైన పంజాబ్ రాష్ట్రంలోకి ప్రవేశించనుంది. పంజాబ్ మీదుగా ఆయన ఎనిమిది రోజుల పాటు పాదయాత్ర చేస్తారు. ఈ నేపథ్యంలో యాత్ర సజావుగా సాగేలా పంజాబ్ పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. యాత్ర అంతటా విధుల్లో ఉండే ఎడిజిపి ర్యాంక్ అధికారి, ఎఐజి ర్యాంక్ అధికారితో ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసినట్లు పంజాబ్ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజిపి) సుఖ్‌చైన్ గిల్ తెలిపారు. 'రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశాం. ఎడిజిపి ఎస్‌ఎస్ శ్రీవాస్తవ పర్యవేక్షణ అధికారిగా ఉంటారన్నారు.

## ఎంపికేశినేని నాని మాజీ మంత్రి వసంత భేటీ

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఎంపీ కేశినేని నాని,మాజీ మంత్రి ,వైకాంగ్రెస్ మైలవరం కాంగ్రెస్ ఎంఎల్ఏ వసంత కృష్ణప్రసాద్‌ను కలుసుకున్నారు.ఏపీలో రాజకీయంగా గుర్తింపు పొందిన ఎన్టీఆర్ విజయవాడ జిల్లాలో పరిణామాలు మారుతున్నాయి.ఇప్పటికి తెలుగుదేశం పార్టీలో ఉన్న విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) అధిష్టానం ఆలోచనలకు గండి కొట్టే ప్రయత్నాలను ముమ్మరం చేసారు.ఎంపీ కేశినేని నానికి పార్టీ అధినేత నడుమ అంతర్గత విభేదాలు పొడసూపిన పరిస్థితులున్నాయి.అనేక సందర్భాల్లో ఈ విషయాన్ని ఆయన బహిరంగంగా బయట పెడ్తారు.చిత్తంగా నగరానికి చంద్రబాబు వచ్చినప్పుడు నాని తంపనుగా ఎదురెగి స్వాగతం పలుకుతారు.ఆయనను అనుసరించి ఉంటారు.ఆ తరువాత తంతు తంతే అన్నట్లుగా వ్యవహరిస్తారు.ఏపీ టీడీపీ ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అంటే అస్సలు నానికి పడదు.ఈ క్రమంలో నాని పోటీగా ఉమా వర్గీయులు ఆయన తమ్ముడు చిన్నిలో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా సామాజిక వర్గాలవారిగా ఆయన వేత మీటింగ్‌లు పెట్టి మరి బట్టలు తదితర కానుకలు ఇస్తున్నారు.పార్టీ కార్యక్రమాల్లో వేసే పోస్టర్లు,ఫ్లెక్సీలు,వినైల్‌లో నాని బొమ్మను తీసేసి చిన్ని బొమ్మను ఉంచుతున్నారు.ఈ క్రమంలో నాని గతంలో తనకు అనుకూల రీతిలో వ్యవహరించిన టీడీపీ హోంగా ఉంటున్న నేతలను కలుసుకున్నారు.ఈ క్రమంలో ఇటీవల ప్రభుత్వం తమ సామాజిక వర్గాన్ని చిన్న చూపు చూస్తుందని నేరుగా విరుచుకుని పడ్డ మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావును కలుసుకున్నారు.గతంలో ఆయన అనుచరులుగా వున్నవారిని పిలిపించి మాట్లాడారు.నిన్నటి దాకా వైకాంగ్రెస్‌లో ఉండి,రాష్ట్ర స్థాయిలో ఏవో కార్పొరేషన్‌కు చైర్మన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వచ్చారు ఒకప్పటి నాని అనుచరుడు న్యాయవాదుల సంఘం నాయకుడు కన్నెకంటి జీవత్నం.ఆయన ఇటీవల వైకాంగ్రెస్‌ను వదిలిపెట్టారు.ఆయనను కూడా వసంతతో బేటీ అయ్యారు.దీని వెనుక నాని ఉన్నారు.అయితే నాని అడుగులు వేస్తున్నారనే విషయం ఎవ్వరికి అంతుచిక్కడం లేదు.తాను మళ్ళీ విజయవాడ పార్లమెంటుకు పోటీ చేసి గెలుస్తానని ఆయన వ్యాఖ్యానించినట్లు సమాచారం.వసంత నాగేశ్వరరావు కుమారుడు మైలవరం వైకాంగ్రెస్ ఎంఎల్ఏగా ఉన్నారు.ఆయన ఇప్పటికే తన తండ్రి ఏదైనా అంశాన్ని వివాదస్పదం చేయకపోతే ఆలోచించాలని.ఆయన ఇటువంటి సహజమని గతంలో ఆయన ప్రభుత్వంపై విమర్శలు చేసిన సందర్భంలో వ్యాఖ్యానించారు.వసంత,నాని బేటీ మర్యాదపూర్వకమని వసంత అనుచరులు చెబుతున్నారు.

## కొడంగల్‌లో దళితులపై దాడులు..

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : అంబేద్కర్ పార్టీ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కొడంగల్‌లో దళితులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ పార్టీ, రౌండ్‌టేబుల్ సమావేశం మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి, మాజీ ఎంపి మల్లు రవి, దళిత సంఘం నేత జె.బి.రాజు, దళిత బహుజన ఫ్రంట్ అధి నేత నల్ల సూర్యప్రకాశ్, లోక్‌సత్తా పార్టీ నేత మన్నారం నాగరాజు, యు.సుధాకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అంబేద్కర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ బహుదూర్, అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర అధ్యక్షుడు సుధాకర్, ఆది జాంబవ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు గజ్జెల రాజయ్య, అంబేద్కర్ సంఘం కొడంగల్ తాలుక అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు యరకపల్లి శ్రీనివాస్, కె.దస్తప్ప, స్వేరో ఇంటర్నేషనల్ జోన్ బోడ వెంకటేశ్, ఎంఆర్‌పిఎస్ తాలుక అధ్యక్షుడు బ్యాగరి రాములు, అంబేద్కర్ పూలే జాతర సలహాదారు వి.లక్ష్మయ్య, అంబేద్కర్ సంఘం సలహాదారు శేగరి శ్రీనివాస్, కోస్గి పట్టణం స్వేరో ఎం.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. దళితులపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని, యువత సమస్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## భర్త కాపురానికి తీసుకెళ్లడం లేదని వివాహిత ఆత్మహత్యాయత్నం

**ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** భర్త కాపురానికి తీసుకెళ్లడం లేదని మనస్థాపం చెందిన ఓ వివాహిత జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం ఆవరణలో ఆత్మహత్యాయత్నానికి పాల్ప డింది. ఎస్సై ఆంజనేయులు కథనం ప్రకారం కన్నాల గ్రామానికి చెందిన వొడ్నాల మౌనికకి బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని బస్తీకి చెందిన వొడ్నాల నరేష్‌తో 2014లో వివాహమైంది. 2015లో ఆమె తండ్రి చనిపోవడంతో వారసత్వంగా నరేష్‌కు సింగరేణి సంస్థలో ఉద్యోగం వచ్చింది. వారిద్దరి మధ్య వచ్చిన గొడవల కారణంగా 5 సంవత్స రాల నుంచి దూరంగా ఉంటున్నారు. 2018లో ఆమె నరేష్‌పై కోర్టులో ప్రైవేటు కేసు వేసింది. కోర్టుకు సైతం ఆమె భర్త గైర్హాజరవు తుండేవాడు. దీంతో ఆమె మనస్థాపానికి గురై ఇంటి దగ్గరే గడ్డిమందు తీసుకుని వచ్చి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం ఆవరణలోకి వచ్చాక తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. అక్కడ ఉన్న కోర్టు సిబ్బంది గమనించి వెంటనే ఆమెను దగ్గరలో ఉన్న బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని ఆరా తీస్తున్నట్లు రెండో పట్టణ ఎస్సై ఆంజనేయులు తెలిపారు. బాధితురాలు ఇచ్చిన వివరాల ప్రకారం మాకు 2014లో పెళ్లి అయిందని, పెళ్లి అయిన నెల రోజుల తర్వాతనే హైదరాబాద్ వెళ్లిపోయాడని,నన్ను కొన్ని రోజులు ఆగి తీసుకువెళ్తానని అన్నాడని, అలా 6 నెలలు గడిచినా ఇంకా రాలేదని వాపో యింది. నేను అప్పట వరకు మామ వాళ్ల ఇంటిలోనే ఉన్నానని, ఆ తర్వాత వచ్చి 3 లక్షలు ఇస్తేనే తీసుకెళ్తానంటే ఇచ్చాం. అయినా తీసుకెళ్లలేదని, ఎంత కి వినకపోవడంతో కేసు పెట్టాను. అయనా కాపురానికి తీసుకెళ్లలేదు. వేరే ఊర్లో మరో అమ్మాయిని పెళ్లి చేసుకుని ఉంటున్నాడని, నాకు ఎలాగైనా న్యాయం జరిగేలా చూడాలని బాధితురాలు మౌనిక కోరుతున్నది.

# నేరగాళ్లతో చేతులు కలిపితే అంతే సంగతులు

### డ్రగ్స్ వాడకందారులు మొదలుకొని నకిలీ సర్టిఫికెట్లు కొనుగోలు చేసిన విద్యార్థుల వరకు జైలుపాలు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** నేరం చేసిన వారితో పాటు వారికి సహకరించిన వారు కూడా నేరానికి పాల్పడినట్లే అనేది అందరికి తెలిసిందే. అయితే ఇం తకాలం నేరాలు చేసిన వారినే అరెస్టు చేస్తూ వారికి సహకరించిన వారిని అనేక సందర్భాలలో బాధితులుగానో...తెలియకుండా తప్పులు చేసిన వారుగానో చెబుతూ అ నేక మందిని పోలీసులు క్షమించిన ఉదంతాలున్నాయి. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. నేరం చేసిన వారితో పాటు వారికి సహకరించిన వారు, దీనివల్ల ల బ్ధిపొందిన వారు కూడా ఊచలు లెక్కపెట్టాల్సి న రోజులు వచ్చాయి. ఈ క్రమంలోనే నిన్నమొన్నటి వరకు డ్రగ్స్ కేసులో కేవలం స్మగ్లర్లనే అరెస్టు చేస్తూ వారి నుంచి మా దకద్రవ్యాలు కొనేవారిని బాధితులుగా చూపేవారు. ఇప్పుడు డ్రగ్స్ స్మగ్లర్లతో పాటు వీటిని కొంటున్న వారిని కూడా నేరగాళ్లుగా చూపుతూ అరెస్టులు చేయడం, జైళ్లకు పంపడం ఎక్కువయ్యింది. ఇదే సమయంలో నకిలీ సర్టిఫికేట్లను కొనే విద్యార్థులను కూడా పోలీసులు వదలడం లేదు. వ్యవస్థీకృత నేరాల నివారణలో ఈ తరహా కఠిన చర్యలు అవసరమని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. దొంగనాలకు పాల్పడిన నేరగాళ్ల వద్ద చోరీ సొత్తును కొన్న వారిని రిసీవర్లుగా చూపుతూ దొంగలతోపాటు వారిని కూడా జైళ్లకు పంపుతు న్నట్లు గా రాబోయే రోజుల్లో డ్రగ్స్ వాడకందారులు, నకిలీ సర్టిఫికేట్లు కొన్న వారు కచ్చితంగా జైలుపాలు కావాల్సి ందే.

రాష్ట్రంలో నేరాల నివారణకు పోలీసులు కొత్త తరహా చర్యలకు శ్రీకారం చుట్టారు. గతంలో దీనిపై ఆలోచన వచ్చినా అనేక కారణాల వల్ల ఆచరణలో అమలు కాలే దు. ఇంతకు ఈ కొత్త చర్యలు ఏమిటంటే ఇక ముందు నేరాలకు పాల్పడిన వారితో పాటు వారికి సహకరించిన వారు, లబ్ధి పొందిన వారు ఎంతటి వారైనా సరే ఊ చలు లెక్కపెట్టాల్సి ందే. ఈ విధానాన్ని మొదట మాదకద్రవ్యాల కేసుల విషయంలో అమలు చేయడం మొదలు పెట్టిన పోలీసులు మంచి ఫలితాలను సాధించారు. గత ఏడాది నైజీరియాకు చెందిన అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్ టోనీని అరెస్టు చేసిన పోలీసులు అతడిచ్చిన సమాచారం ఆధారంగా అతడి నుంచి మాదక ద్రవ్యాలను ఖరీదు చే సిన తొమ్మిది మందిని కటకటాల్లో నెట్టారు. ఇందులో ఆరుగురు బడా బాబులు కావడం, వీరంతా వేల కోట్ల రూపాయల ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్‌లో కాంట్రాక్టులు ని ర్వహిస్తుండడం విశేషం. రాష్ట్రంలో ఇంతకు ముందు ఇలాంటి ఉదంతాలు లేవు. అంతకు ముందు టాలీ వుడ్ డ్రగ్స్ కేసులో సినీ ప్రముఖుల పేర్లు వెలుగు చూసినా వారిని సర్కారు బాధితులుగా చూపింది. టోనీ ఉదంతం తరువాత గోవాకు చెందిన బడా స్మగ్లర్ ఎడ్విన్ అతని అనుచరులు పలువురు పట్టుబడ్డారు. వీరిని విచారించి న తరువాత వారి అనుచరులు ఇంకొందరు అరెస్టయ్యారు. ఇప్పుడు వీరి నుంచి మాదకద్రవ్యాలను ఖరీదు చేసిన వారి జాబితాను పోలీసులు తయారు చేస్తూ వారిని క టకటాల వెనక్కు పంపడానికి రెడీ అవుతున్నారు. అంతకు ముందు పలు సందర్భాలలో గంజాయి అమ్ముతున్న స్మగ్లర్లతో పాటు వారి వద్ద గంజాయిని కొని వాడుతు న్న అనేక మందిని కూడా పోలీసులు అరెస్టుచేసి జైలుకు పంపారు. డ్రగ్స్ కేసులో కఠినంగా వుండాలని సర్కారు ఆదేశించిన దరిమిలా పోలీసులు ఓవైపు స్మగర్ల భరతం పడుతూనే మరోవైపు వాటిని కొనేవారిపైనా కొరడా ఝుళిపిస్తున్నారు. ఈ విషయం ఇలావుంటే నగరంలో గత ఏడాది వెలుగు చూసిన నకిలీ సర్టిఫికేట్ల కుంభకోణంలో తొలిసారిగా ఏడుగురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. నగరంలోని రెండు ఎడ్యుకేషనల్ కన్సల్టన్సీలు తమకు పరిచయం వున్న యావరేజ్, బిలో యావరేజ్ విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు తీసుకుని వారికి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో వున్న యూనివర్శిటీలకు చెందిన అసలైన సర్టిఫికేట్లుగా చెబుతూ నకిలీవి ఇవ్వడం సంచలనం రేపింది. వాస్తవానికి ఈ యూనివర్శిటీలు ఆయా రాష్ట్రాలలో కాస్తో...కూస్తో...పేరున్నవేనని పోలీసుల విచారణలో తేలింది. అయితే వాటిలో పనిచేస్తున్న కొ ందరు అధ్యాపకులు, నిర్వాహకులు అడ్డదారులు తొక్కి హైదరాబాద్‌లోని ఎడ్యుకేషనల్ కన్సల్టన్సీలతో చేతులు కలిపి అంతంత మాత్రం చదువుకునే విద్యార్థులకు బిటెక్, ఎంబిఎ, బికాం, బిఎస్‌సి తదితర డిగ్రీలు 80 శాతం మార్కులతో పాస్ అయినట్లు సర్టిఫికేట్లు ఇచ్చేశారు. వాస్తవానికి నకిలీ సర్టిఫికేట్లు ఖరీదు చేసిన హైదరాబాద్ వి ద్యార్థులంతా ఏనాడు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలోని యూనివర్శిటీల గడప తొక్కలేదు. అక్కడ కనీసం దూరవిద్య కోర్సులోనూ చేరలేదు. అయినా రెగ్యులర్ విద్యార్థు లుగా సర్టిఫికేట్లు పొందారు. ఇంతకు ముందు నకిలీ సర్టిఫికేట్లు తయారుచేసిన అనేక భోగస్ సంస్థల గుట్టురట్టవడం, వేల సంఖ్యలో విద్యార్థులు నకిలీ సర్టిఫికేట్లు పొం దడం జరిగినా ఒక్క విద్యార్థి కూడా అరెస్టవలేదు. నకిలీ సర్టిఫికేట్లు తయారు చేసిన సంస్థల నిర్వాహకులను మాత్రమే పోలీసులు అరెస్టు చేశారు. అయితే తొలిసారిగా నకిలీ సర్టిఫికేట్లు ఖరీదు చేసిన విద్యార్థులను అరెస్టు చేసిన పోలీసులు వీరితో పాటు వారికి నకిలీ సర్టిఫికేట్లను ఇచ్చిన నిర్వాహకులను కూడా అరెస్టు చేశారు. దీని తరు వాత ఉస్మానియా యూనివర్శిటీ నుంచి డిగ్రీ, పిజి చదివినట్లు చెప్పుకుని కొందరు విద్యార్థులు విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలు చేస్తుండగా వారంతా నకిలీ సర్టిపికేట్లు పొ ందినట్లు విద్యార్థి సంఘాలు ఆరోపించడంతో దీనిపైనా పోలీసులు విచారణ చేబట్టారు. విద్యార్థి సంఘాల ఆరోపణలో నిజం వుందని పోలీసులకు నమ్మదగ్గ ఆధారాలు లభించినట్లు తెలిసింది. త్వరలో ఈ గోల్‌మాల్ రాకెట్‌లో విదేశాల్లో నకిలీ సర్టిఫికేట్లతో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్న కొందరు అరెస్టయ్యే వీలుంది. ఈ స్కాంలో విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు అరెస్టు కానున్నారని సమాచారం.

## జనగామ ప్రభుత్వాస్పత్రిలో ఒకేరోజు 35 ప్రసవాలు



### వైద్యులకు మంత్రి హరీశ్‌రావు ప్రశంసలు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీ- సెక్షన్లను తగ్గించి సాధారణ ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని చెబుతున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు మాటల నేపథ్యంలో జనగాం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఒకే రోజు 35 సాధారణ ప్రసవాలను చేశారు. సీ-సెక్షన్లను తగ్గించే క్రమంలో ఒకే రోజు 35 సాధారణ ప్రసవాలను చేసిన జనగాం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యబృందాన్ని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ట్విట్టర్ వేదికగా అభినందించారు. ఆరోగ్య తెలంగాణ భాగస్వా ములు అయినందుకు అభినందిస్తున్నట్టు ట్విట్టర్ లో పేర్కొన్నారు.

## సంక్రాంతి పండుగకు సికింద్రాబాద్-కాకినాడ ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్ (మెట్టుగూడ), జనవరి 10, ప్రభాతవార్త:** సంక్రాంతి రద్దీ దృష్టా దక్షిణ మధ్య రైల్వే ఆయా ప్రాంతాల్లో స్పెషల్ ట్రైన్‌లను నడిపేందుకు ఏర్పాట్లు చేసింది. సికింద్రా బాద్.. కాకినాడా టౌన్, కాకినాడా టౌన్.. తిరుపతి మధ్య ప్రత్యేక రైళ్లను నడిపేందుకు దక్షిణ మధ్యరైల్వే ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే ఆయా మార్గాల్లో ప్రత్యేక రైళ్లను నడుపు తున్న రైల్వే తాజాగా సికింద్రాబాద్.. కాకినాడా టౌన్.. కాకినాడా టౌన్.. తిరుపతి మధ్య ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్లు దక్షిణ మధ్యరైల్వే అధికారులు వెల్లడించారు. ఈ ప్రత్యేక రైళ్లు ఈ నెల 12 నుంచి 14 వరకు అందుబాటులోకి రానున్నారు. జనవరి 12 రాత్రి 7 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరే ఈ స్పెషల్ ట్రైన్(07571) మరుసటిరోజు ఉదయం 6.45 కాకినాడటౌన్‌కు చేరుకుంటుంది. అదేవిధంగా 13వ తేదీ రాత్రి 9 గంట లకు కాకినాడ టౌన్ నుంచి ప్రత్యేక రైలు బయలుదేరి మరుసటిరోజు ఉయదం 8.20కి తిరుపతికి చేరుకుంటుంది. అదేవిదంగా 14వ తేదీ కూడ ప్రత్యేక రైలు (07574) తిరుపతి నుంచి బయలుదేరుతుందని అధికారులు వెల్లడించారు.

## భారీగా పెరిగిన కోడిగుడ్ల ధర

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కోడి గుడ్ల ధరలు భారీగా పెరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా రిటైల్ మార్కెట్‌లో కోడి గుడ్డు ధర 7 రూపాయలకు చేరింది. అదే రిటైల్ షాపుల్లో 8 రూపాయలకు చేరింది. గుడ్లకు డిమాండ్ పెరగడంతో వాటి రేట్లను పెంచేశారు. దీంతో కొను గోలు దారులు ఆందోళన చెందుతున్నారు. చిల్లర దుకాణాలో మూడు గుడ్లు 24 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారు. దాణా ధరలు పెరగడంతోనే గుడ్ల ధరలు పెరిగినట్లు పలువురు వ్యాపారులు చెబుతున్నారు. సంక్రాంతి తర్వాత డిమాండ్ సాధారణంగా క్షీణిస్తుందని, ఆ సమయంలో గుడ్ల ధరలు తగ్గుతాయని అంటున్నారు. గుడ్లు పెట్టే లేయర్ కోళ్ల ఫారంలో రోజుకు 110 నుండి 120 గ్రాముల వరకూ మొక్కజొన్న, వరి ధాన్యంలోని నూకలు తదితరాలు ఉంటాయి. వీటికి ధరలు పెరగడంతో కిలో ప్రస్తుతం రూ. 25 లకు చేరింది. ఉత్పత్తి వ్యయంతో దాణా ధరలు పెరిగాయని డీలర్లు చెబు తున్నారు. మరోపక్క ఇథనాల్ తయారీలో ప్రధానంగా మొక్కజొన్నలు విని యోగించడంతో కోళ్ల ఫారాలకు అందుబాటులో ఉండటం లేదంటున్నారు.

## మరో వివాదంలో ఎయిరిండియా

### భోజనంలో రాళ్లు వచ్చాయని మహిళ ఫిర్యాదు

**న్యూఢిల్లీ, జనవరి 10:** ప్రముఖ విమానయాన సంస్థ ఎయిరిండియా మరో వివాదంలో ఇరుక్కుంది. విమానంలో తనకు వడ్డించిన భోజనంలో రాయి వచ్చిందంటూ ఓ మహిళా ప్రయాణీకురాలు ఫిర్యాదు చేశారు. అందుకు సంబంధించిన ఫోటోలను ట్విట్టర్‌లో ఆమె షేర్ చేశారు. జనవరి 8న ఈ ఘటన జరిగినట్లు ఆమె పేర్కొన్నారు. ఎయిర్ ఇండియా విమానంలో తనకు ఈ చేదు అనుభవం ఎదురైందని శార్వప్రియ సంగ్వాన్ అనే మహిళ ఈ ట్వీట్ చేశారు. రాళ్లులేని భోజనం అందించేందుకు ఎలాంటి అదనపు వనరులు, డబ్బు అవసరంలేదు. అయినా ఎయిరిండియా విమానంలో తనకు వడ్డించిన భోజనంలో రాయి వచ్చిందని ఆమె తెలిపారు. ఇలాంటి నిర్లక్ష్యం ఏమాత్రం ఆమోదయోగ్యంకాదని ఆమె పేర్కొన్నారు. ఈ ట్వీట్ వైరల్ కావడంతో ఎయి రిండియా అధికారులు స్పందించారు. ఇది ఆందోళనకరమైన విషయమే అని రీట్వీట్ చేశారు. దీన్ని గురించి తమ క్యాటరింగ్ సిబ్బందితో మాట్లాడు తున్న ట్లు తెలిపారు. ఇలాంటి సమస్య తిరిగి తలెత్తకుండా చేయడానికి కొంత సమ యం ఇవ్వాలని కోరారు. సమస్యను తమ దృష్టికి తెచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల న్యూయార్క్ నుంచి ఢిల్లీ వచ్చిన విమానంలో ఓ ప్రయా ణికురాలిపై మరో ప్రయాణీకుడు మూత్ర విసర్జన చేసిన ఘటనతో ఎయిర్ ఇండియాపై విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే.

## సిఎస్ సోమేశ్‌కుమార్ తొలగింపుపై హైకోర్టు తీర్పుతో ఎపి క్యాడర్ ఐపిఎస్‌ల్లో గుబులు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌ను ఎపికి పంపుతూ హైకోర్టు సోమవారం నాడు వెలువరించిన సంచలనా త్మక తీర్పు తెలంగాణలో పనిచేస్తున్న ఎపి క్యాడర్ ఐపిఎస్ అధికారుల్లో ఆందోళన రేకెత్తించసాగింది. ప్రస్తుతం ఎపి క్యాడర్‌కు చెందిన నలుగురు ఐపిఎస్ అధికారులు తె లంగాణ క్యాడర్‌లో వున్నారు. ఇందులో డిజిపి అంజనీ కుమార్, పోలీసు సంక్షేమ విభాగం అదనపు డిజిపి అభిలాష్ బిస్త్, సిఐడిలో అటాచ్‌మెంట్‌లో వున్న అభిషేక్ మొహంతిలు వుండగా కేంద్ర సర్వీసులో సంతోష్ మెహ్రా వున్నారు. 1987 బ్యాచ్‌కు చెందిన సంతోష్ మెహ్రా వచ్చే ఫిబ్రవరి నెల 28వ తేదీన పదవీ విరమణ చేయనుం డడంతో ఆయన విషయంలో వివాదం వుండే అవకాశాలు లేవు. ఆయన తరువాత తెలంగాణ డిజిపిగా గత డిసెంబర్ నెల 31వ తేదీన బాధ్యతలు చేబట్టిన అంజనీ కు మార్ కూడా సోమేష్ కుమార్ తరహాలో క్యాట్‌ను ఆశ్రయించి తెలంగాణ క్యాడర్ పొందారు. ఆయనకు ఇంకా మూడేళ్ల సర్వీసు వుంది. ఉమ్మడి ఎపికి చెందిన 1990 బ్యాచ్ అధికారి అయిన అంజనీ కుమార్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయినప్పటి నుంచి రాష్ట్రంలోనే పలు విభాగాల్లో పనిచేసి ప్రస్తుతం డిజిపిగా వున్నారు. ఆయన తరు వాత 1994 బ్యాచ్‌కు చెందిన అభిలాష్ బిస్త్ ఇటీవల వరకు టిఎస్‌ఎస్‌పి అదనపు డిజిగా వుండి తాజా బదిలీలలో పోలీసు సంక్షేమ విభాగంలో నియమితులయ్యారు. ఈమె తరువాత సిఐడిలో అటాచ్‌మెంట్‌లో వున్న అభిషేక్ మొహంతి 2011 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. ఉమ్మడి ఎపి హయాంలో ఐపిఎస్ అధికారిగా నియమితులైన ఆ యన విభజన సమయంలో ఎపికి కేటాయించబడ్డారు. అయితే ఆయన క్యాట్‌లో ఏడాది పాట పోరాడి తెలంగాణ క్యాడర్ పొందారు. అయితే క్యాట్ ఆదేశాలను రాష్ట్ర సర్కారు కొన్ని నెలల పాటు అమలు చేయకపోవడంతో అభిషేక్ మొహంతి మళ్లీ క్యాట్‌లో కోర్టు దిక్కార పిటిషన్ వేయగా క్యాట్ దీనిపై మండి పడుతూ సర్కారును మ ందలించింది.

ఈ విషయంలో సర్కారు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు కూడా అభిషేక్ మొహంతిని తెలంగాణ క్యాడర్‌లో తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ఏడాది క్రితం అభిషేక్ మొహంతి రాష్ట్ర సర్వీసులో చేరారు. కాగా అభిషేక్ మొహంతి ఉమ్మడి ఎపి విశ్రాంత డిజిపి అజిత్ కుమార్ మొహంతి (ఎకె మొహంతి) తనయుడు కావ డం గమనార్హం. ప్రస్తుతానికి ఎపికి చెందిన ఈ నలుగురు ఐపిఎస్ అధికారులు తెలంగాణ క్యాడర్‌లో వున్నారు. చీఫ్ సెక్రటరీగా వున్న సోమేష్ కుమార్ ఎపి క్యాడర్‌కు చెందిన అధికారి అవడంతో ఆయన్ను ఉన్న పళంగా రిలీవ్ కావాలని హైకోర్టు సోమవారం ఆదేశాలు ఇవ్వడం రాష్ట్రంలో సంచలనం రేపింది. సుప్రీం కోర్టులో అప్పీలు చేసేందుకు కూడా ఆయనకు హైకోర్టు అవకాశం ఇవ్వలేదు. ఇదే సమయంలో డిఓపిటి సైతం సోమేష్ కుమార్‌ను ఈ నెల 12వ తేదీన ఎపిలో రిపోర్టు చేయాలని ఆదేశి ంచడంతో రాష్ట్రంలో పనిచేస్తున్న ఎపి క్యాడర్‌కు చెందిన బ్యూరోక్రాట్లలో గుబులు రేపసాగింది. ఇందులో నలుగురు ఐపిఎస్ అధికారుల విషయంలో హైకోర్టుకు ఎవరైనా వెళ్లి...సోమేష్ కుమార్‌కు వర్తించిన తీర్పును వీరికి కూడా వర్తింప చేయాలని కోరితే దీనిపై న్యాయస్థానం ఎలా వ్యవహరిస్తుందనే దానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవ సాగాయి. సోమేష్ కుమార్ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్రంలో పనిచేస్తున్న ఎపి క్యాడర్ ఐపిఎస్ అధికారులకు వర్తించే అవకాశాలు లేవని, ఈ విషయంలో హైకోర్టు అనేక అంశాలను పరిగణలోకి తీసుకుంటుందని న్యాయ నిపుణులు అంటున్నారు. తెలంగాణ క్యాడర్‌లో పనిచేస్తున్న ఐపిఎస్ అధికారులు పలు కారణాల చేత క్యాట్‌ను ఆశ్రయించి ఇక్కడ వున్నారని, సోమేష్ కుమార్ విషయంలో వెలువడ్డ తీర్పు వీరికి వర్తించే అవకాశాలు వుండబోవని వారంటున్నారు. ఇక డిజిపి అంజనీ కు మార్ విషయంలో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌లు ఇప్పటికే పలుమార్లు కేంద్రానికి ఫిర్యాదు చేయడం తెలిసిందే. సోమేష్ కు మార్‌ను ఎపికి పంపినట్లుగానే తెలంగాణలోని ఇతర ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల విషయంలో హైకోర్టు ఇదే విధంగా ఆదేశాలు ఇవ్వాలని వారు కోరసాగారు. ఇదే విషయమై వారు రాష్ట్ర సర్కారును డిమాండ్ చేయసాగారు. ఒకవేళ సర్కారు తమ డిమాండ్‌కు అంగీకరించకుంటే తామే హైకోర్టును ఆశ్రయిస్తామని వారంటున్నారు.

### ప్రైవేటు యూనివర్సిటీల్లో రిజర్వేషన్‌లు కల్పించాలంటూ

# విద్యా మంత్రి కార్యాలయం ముట్టడి



విద్యామంత్రి కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

- లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం: రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 10, ప్రభాతవార్త:** ప్రైవేటు యూనివర్సిటీలలో ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు రిజర్వేషన్‌లు అమలు చేయాలని, విద్యార్థులకు స్కాలర్‌షిప్ ధరలను పెంచాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది విద్యార్థులు మంగళవారం బషీర్‌బాగ్ లోని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి కార్యాలయాన్ని ముట్టడిం చారు. అమలు చేయని పక్షంలో అన్ని విద్యార్థి, యువజన, కుల సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. తెలంగాణ నిరుద్యోగ జెఏసి చైర్మన్ నీల వెంకటేష్, బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ నేతృత్వంలో జరిగిన ఈ ముట్టడి కార్యక్రమంలో ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం దశలవారి బిసి, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్‌లు అమలు చేయాలని కోరారు. గత కొని ్న సంవత్స రాలుగా ఆయా ప్రైవేటు కళాశాలల అడ్మిషన్లలో బిసిలకు 29 శాతం, ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తున్నారని ప్రస్తుతం ప్రైవేటు విద్యా సంస్థలను యూనివర్సిటిలుగా మార్చివేయడంతో యాజమాన్యాలు రిజర్వేషన్‌లు అమలు చేయడం లేదని ఆరోపించారు. ఒక పథకం ప్రకారం పేద కులాలకు ఉన్నత విద్యా, సాంకేతిక విద్య అందకుండా చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కొత్తగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 5 యూనివర్సిటీలతోపాటు 2020లో, 2021లో స్థాపించిన 11 యూనివర్సిటీలలో బిసి, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్‌లు ఎత్తివేయడం దారుణమని, ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రైవేటు యూనివర్సిటీలు గతంలో ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబిఎ, ఎంసిఎ, బిఇడి కోర్సులు నడుపుకునేవని, మల్లారెడ్డి గ్రూప్ విద్యా సంస్థలలో 40 వరకు ఇంజనీరింగ్ తదితర కాలేజీ, అనురాగ్ గ్రూప్‌విద్యాసంస్థలో 25 వరకు ఇంజనీరింగ్ తదితర కాలేజీలు, ఎస్ఆర్ యూనివర్సిటిలో 20 వరకు ఇంజనీరింగ్ తదితర కాలేజీలు ఉండేవని, 2021లో 6 యూని వర్సిటీలకు అనుమతి వచ్చిందని, వీటికి దాదాపు 40 కాలేజీ ఉన్నాయని అలాగే ప్రస్తుతం ఐదు యూనివర్సిటీలను ప్రారంభించారని కాని రిజర్వేషన్‌లు మఅలు చేయడం లేదని ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. 1980లో ప్రభుత్వం ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల ప్రారంభించనప్పుడు తమ బిసి సంక్షేమ సంఘం పెద్ద ఎత్తున ఉద్యమించి ప్రైవేటు విద్యా సంస్థలో రిజర్వేషన్‌లు కల్పిస్తూ చట్టం తీసుకు వచ్చిందని గుర్తు చేశారు. 2006లో పార్లమెంట్ చట్టం చేసిందని, సుప్రీం కోర్టు సైతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని తీర్పు ఇచ్చిందని స్పష్టం చేశారు. కాగా ప్రైవేటు విశ్వవిద్యాల యాలు రిజర్వేషన్‌లను ఎత్తివేసి సీట్లు అమ్ముకుంటున్నదని ఆరోపించారు. అలాగే విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్ లను 5, 500 నుంచి 20 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. పోరుగున ఉన్న ఎపి ప్రభుత్వం 20 వేల రూపాయలు చెల్లిస్తున్నదని గుర్తు చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో పగిళ్ల సతీష్, అనంతయ్య, నర్సి ంగ్, పోలు శ్రీనివాస్, రాజ్‌కుమార్, నంద గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 12 కిలోల గంజాయిని పట్టుకున్న శామీర్‌పేట పోలీసులు

- నిందితుని అరెస్ట్.. రిమాండ్

**శామీర్‌పేట, జనవరి 10, ప్రభాతవార్త:** తూంకుంటలో ఓ వ్యక్తి అనుమానస్పద స్థితిలో కార్టన్స్ డబ్బలు పట్టుకుని తిరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందటంతో శామీర్‌పేట పోలీసులు తనిఖీ చేసి 12కిలోల గంజాయిని పట్టుకున్నారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంటలో బస్టాప్ వద్ద గంజాయితో బట్ట శశిధర్ అలియాస్ శాండే (30) శామీర్‌పేట పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితున్న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీస్ ఇన్స్ పెక్టర్ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ తూంకుంటలో ఓ వ్యక్తి అనుమానస్పద స్థితిలో ఉండి గంజాయిని తూంకుంట వైపున నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిపారు. అయితే పోలీసులు పక్కా సమాచారంతో తూంకుంట బస్టాప్ వద్ద ఉన్న బట్ట శశిధర్ అనే వ్యక్తిని పట్టుకుని తనిఖీ చేసి అతని వద్ద ఉన్న గంజాయి కార్టన్స్ డబ్బలు సుమారు 12కిలోల డ్రైగంజాయి పట్టుకోవటం జరిగిందన్నారు. తూంకుంట బస్టాప్ నుంచి హైదరాబాద్‌కు అక్రమంగ గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు.

నిందితుడు పేయింట్ కాంట్రాక్టర్ అని, కూకట్‌పల్లిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. అయితే బట్ట శశిధర్ అనే అతను తెనాలికి చెందిన వారని, బిటెక్ వరకు చదువుకున్నట్లు, ఇతను మూడు నెలల నుంచి కూకట్‌పల్లిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. పేయింట్ కాంట్రాక్టర్‌గా వర్క్ చేసుకుంటూ జీవనం గడుపుతున్నట్లు




తూంకుంటలో పట్టుబడిన గంజాయి వివరాలు వెల్లడిస్తున్న శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్ తదితరులు

వివరించారు.గుర్తు తెలియని వ్యక్తి నుంచి రెండు రోజుల క్రితం వైజాక్‌లో గంజాయి కిలోకు 15వందల రూపాయలకు కొనుగోలు చేసి కిలో 15వేల రూపా యలకు హైద రాబాద్‌లో అమ్ముదామని అనుకున్నట్లు తెలిపారు. అత ని నుంచి 12 కిలోల గం జాయిని, సెల్ ఫోన్‌ను స్వాధీ నం చేసు కున్నట్లు తె లిపారు.

# నవ చండీయాగానికి హాజరైన చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10:** ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో నిర్వహించిన దశ మహావిద్యాపూర్వక నవ చండీయాగానికి టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నా యుడు పాల్గొన్నారు. తెలంగాణ టిడిపి అధ్య క్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో వేదపండి తులు ఈ యాగం జరిపిం చారు. తెలంగాణ టిడిపికి చెందిన రావుల చంద్ర శేఖర్‌రెడ్డి, అరవింద్ కు మార్‌గౌడ్, నర్సి రెడ్డితో పాటు ఇతర ముఖ్య నా యకులు కూడా ఈ యా గంలో పాల్గొన్నారు. టిడి పి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని, అవరోధాలు తొలగిపోవాలని ఈ యా గం నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాలు ప్రకటించాయి. నిజామాబాద్‌లో బహిరంగ సభకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ సిద్ధమవు తోందని, సభ నిర్వహణ తేదీ త్వరలో ప్రకటిస్తామని టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో చండీయాగం అనం తరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కుప్పంలో చంద్రబాబును అడ్డుకో వడం హేయమైన చర్య అని, ప్రతిపక్ష నేత పట్ల ఏపీ ప్రభుత్వం వ్యవహ రిస్తున్న తీరును ఖండిస్తున్నామన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్య క్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని, బస్సు యాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లి ఎన్నికలకు సిద్ధమవుతామని జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు.



# రేపటితో ముగియనున్న జెఇఇ మెయిన్ దరఖాస్తుల గడువు

## 24 నుంచి 31 వరకు పరీక్షలు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** దేశంలోని ఎన్ఐటీలు, ఐఐఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) మెయిన్-2023 మొదటి సెషన్‌కు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ రేపటి(గురువారం)తో ముగియనుంది. జేఈఈ మెయిన్ మొదటి సెషన్‌ను ఈ నెల 24 నుంచి 31 వరకు నిర్వహిం చనున్న సంగతి తెలిసిందే. జేఈఈ మెయిన్-2023ని మొత్తం 13 భాషల్లో నిర్వహించ నుంది. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను డిసెంబర్ 15 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. జేఈఈ మెయిన్ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. జేఈఈ మెయిన్-2023ని రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. మొదటి సెషన్‌ను జనవరిలో.. రెండో సెషన్ ఏప్రిల్‌లో నిర్వహించనున్నారు. అనంతరం జూన్‌లో జేఈఈ అడ్వాన్స్‌డ్‌ను నిర్వహిస్తారు. ఈ నెల రెండో వారంలో పరీక్షలను నిర్వహించే నగరాలను ఎన్‌టీఏ ప్రకటించనుంది. అడ్మిట్ కార్డులను ఈ నెల 3వ వారంలో డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తారు. పరీక్షలను ఈ నెల 24, 25, 27, 28, 29, 30, 31 తేదిల్లో నిర్వహించనున్నారు. విద్యార్థులకు సంబంధించిన పరీక్షా కేంద్రం, తేదీ, ఏ షిఫ్ట్ అనేది అడ్మిట్ కార్డులో ఉంటుందని ఎన్‌టీఏ ప్రకటించింది.

# మే 17న పాలీసెట్ పరీక్ష

## 16 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలీసెట్)-2023 పరీక్షను మే 17న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను పాలీసెట్-2023 కన్వీనర్ డాక్టర్ శ్రీనాథ్ మంగళవారం జారీ చేశారు. పాలీసెట్ దరఖాస్తులను ఈనెల 16 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 24 వరకు స్వీకరించనున్నట్టు ప్రకటించారు. అపరాధ రుసుం రూ. 100తో ఏప్రిల్ 25న స్వీకరి స్తామన్నారు. ఇక పరీక్షను మే 17న నిర్వహించ నున్నారు. పరీక్షను నిర్వహించిన 10 రోజుల్లో ఫలితాలను విడుదల చేయను న్నట్టు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతోపాటు నాన్ ఇంజినీరింగ్, టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలీసెట్ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వాటితోపాటు అగ్రికల్చర్ యూనివర్సిటీలోని అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సుల్లో, హార్టికల్చర్ యూనివర్సిటీలోని హార్టికల్చర్ డిప్లమా కోర్సుల్లో అలాగే పశువైద్య యూనివర్సిటీలోని యానిమల్ హజ్బెండరీ అండ్ ఫిషరీస్ కోర్సుల్లో ప్రవే శాల కోసం పాలీసెట్-2023ని నిర్వహించనున్నారు. పాలీ సెట్‌లో వచ్చే మార్కులు, ర్యాంకుల ఆధారంగా పైన పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశాలను కల్పిం చనున్నారు. ఎస్ఎస్‌సీ పాసైన విద్యార్థులు పాలీసెట్ రాయడానికి అర్హులు. పాలీసెట్-2023 ఫీజును రూ. 500గా నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థు లకు రూ. 250గా నిర్ణయించినట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 4

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 4 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,430పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5639 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,17,775మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,268మంది కోలుకోగా (99.50శాతం) మంగళవారం 8 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 51కు చేరింది. మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 1 మందికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

## వారి శ్రేయస్సే సిఎం లక్ష్యం : మంత్రి హరీశ్‌రావు

**చేర్యాల, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజారోగ్యానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిం దని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో ఐదో వార్డులో బిడి కాలనిలో నూతనంగా రూ.8 కోట్ల 70 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన 30 పడకల ఆస్పత్రికి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దాయకర్ రావు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిలతో కలసి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు మంగళవారం శంఖుస్థాపన చేశారు. అనంతరం నత్త నడక సాగుతున్న ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ నిర్మాణ కాంప్లెక్స్ పరిశీలించారు. అంతకు ముందు గుర్జకుంట గ్రామంలో ఇటీవలే హత్యకు గురైన చేర్యాల జడ్పిటిసి శెట్టి మల్లేషం కుటుంబాన్ని పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సే సిఎం కేసిఆర్ లక్ష్యం పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరుకలసి విజయవంతం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్ పర్సన్ వేలేటి రోజారాధాకృష్ణ శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ అంకుంగారి స్వరూపరాణిశ్రీధర్ రెడ్డి, ఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్, వైస్ చైర్మన్ తాండ్ర నవీణ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఏమ్మిసి చైర్మన్ సుంకరి మల్లేషం, వౌస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెడతల ఎల్లా రెడ్డి, సర్పం చులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల నర్సయ్య, యూత్ నాయకులు శివగారి అంజ య్య తదితరులు పాల్గొన్నారు.



30 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేసిన మంత్రి హరీశ్‌రావు

# సోషల్ మీడియా చైతన్యపర్చేలా ఉండాలి

**ప్రజలను తప్పుదోవ పట్టించే వారి కుయుక్తులను తిప్పికొడదాం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** సోషల్ మీడియా అనేది ప్రజలను చైతన్యపర్చే వేదికగా నిలవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ సోషల్ మీడియా రాష్ట్ర సమావేశం మంగళవారం హిమాయత్‌నగర్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయమైన మగ్దూమ్ భవన్‌లో జరిగింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అధ్యక్షతన సమావేశం జరగగా.. రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల జీవన పరిణామ క్రమంలో టెక్నాలజీ పాత్ర కీలకంగా ఉందని సాంబశివరావు అన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టించిన సమాచార మాద్యమాలతో సమాజానికి మంచితోపాటు చెడుకులోనయ్యే అవకాశం ఉందన్నారు. టెక్నాలజీ యువతపై తీవ్ర ప్రభావం పడుతుందనీ అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి చెందిన టెక్నాలజీని సమాజ మార్పుకు ఉపయోగించాలని నేటి ఆధునిక సమాజంలో సోషల్ మీడియా తీవ్రమైన ప్రభావాన్ని చూపెడుతుందన్నారు. సోషల్ మీడియా ద్వారా సమాజానికి ఉపయోగపడే విధంగా నేటి యువత రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకోవాలని కూనం నేని పిలుపునిచ్చారు. కొంత మంది సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాన్ని నిర్వహిస్తూ సమాజాన్ని, యువతను పక్కదారి పట్టిస్తున్నారని, కొన్ని రాజకీయ పార్టీలు సైతం సోషల్ మీడియా వేదికగా సమాజాన్ని పక్కదారి పట్టించే విధంగా తప్పుడు ప్రచారాలు నిర్వహి స్తున్నాయన్నారు. అటువంటి వారి కుయుక్తుల నుంచి ప్రజలను చైతన్యవంతం చేసే బాధ్యతలను సోషల్ మీడియా సభ్యులు స్వీకరించాలన్నారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కార దిశగా కృషి చేయాలని కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు.

## నీరాకు వేదామృతం పేరు పెడితే

# కించపరిచినట్లు ఎలా అవుతుంది?

- గౌడ, కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 10, ప్రభాతవార్త:** స్వచ్ఛమైన ప్రకృతి పానీయం నీరాకు వేదామృతం పేరు పెడితే కించపరిచినట్లు ఎలా అవు తుందని తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ యెలికట్టె విజయకుమార్‌గౌడ్ ప్రశ్నించారు. మంగళవారం చిక్కడపల్లిలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. బ్రాహ్మణ సంఘాలు ఇలాంటి వ్యతిరేకమైన ఆలోచనలను మాను కోవాలను హితవు పలికారు. ప్రకృతి సిద్ధంగా తాటి, ఈతచెట్ల నుంచి సూర్య రశ్మి రాకముందే తీసే స్వచ్ఛమైన పానీయం అని, కొన్ని బ్రాహ్మణ సంఘాలు దీనిని అనవసరంగా రాద్ధాంతం చేయడం సరైంది కాదన్నారు. వేదామృతం అనే పదం వాడకూడదని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అమృతం అంటే సురా అని, అంటే నీరా అని, నీరా అంటే కల్లు అని, అవగాహన లేని వారు తప్పుడు మాటలతో తెలంగాణలోని లక్షలాది మంది గీత వృత్తిదారులను అవమానించడమే అవుతుందని విమర్శించారు. ఆనాడే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ బ్రాహ్మణులు లేకుండా ఎల్లమ్మ గుడులు, కాటమయ్య, గ్రామ దేవతల గుడులు నిర్మించి బహుజనుల రాజ్యస్థాపన చేశారని, నేడు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో పాపన్నగౌడ్ స్ఫూర్తితో నెక్లెస్‌రోడ్‌లో నీరాకు వేదామృతం అని పేరుపెట్టడాన్ని హర్షిస్తున్నామని, వేదామృతం అనే పదాన్ని వ్యతిరేకిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్‌చైర్మన్ గడ్డమీది విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న బాలగౌని బాలరాజ్‌గౌడ్, చిత్రంలో అయిలి వెంకన్నగౌడ్, యెలికట్టే విజయకుమార్‌గౌడ్

## ప్రభుత్వ దృష్టికి

# సినీకార్మికుల సమస్యలు, చిత్రపురి అక్రమాలు

## ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** సినీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, చిత్రపురి కాలనీ అక్రమాలను గూర్చి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డిసి) చైర్మన్ అనిల్ కుర్మాచలం హామీ ఇచ్చారు. తెలంగాణ సినీ కార్మిక సంఘాల సర్వసభ్య సమావేశం హైదరాబాద్‌లో జరిగింది.

ఈ సందర్భంగా సినీ కార్మిక సంఘాల నేతలు తమ సమస్యలను గూర్చి చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో జరుగుతున్న పరిణామాలు, తెలంగాణ సినిమా కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గూర్చి వివరించారు. ముఖ్యంగా చిత్రపురి కాలనీలో గృహాల కేటాయింపు విషయంలో జరిగిన అక్రమాలను గూర్చి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. చిత్రపురి కాలనీలో ఇంకా మిగిలిన 13.50 ఎకరాల స్థలం తెలంగాణ సినిమా కార్మికులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ చిత్ర పరిశ్రమకు చెందిన పలు అంశాలపై మాట్లాడుతూ వాటన్నింటిపై రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడిపరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ విషయంలో తెలంగాణ సినిమా కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రటరీ అనుపమ్‌రెడ్డి, తెలంగాణ సినిమా ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వద్దే కరుణాకర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ హెచ్ మూర్తి, తెలంగాణ సినిమా అండ్ టీవీ స్టిల్ ఫొటోగ్రాఫర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కర్ణకోట వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ బోగ చంద్రశేఖర్, ట్రెజరర్ యాస అరుణ్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ అవలూరు రవీందర్, వాటికి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌డి సబ్‌మిషన్‌కు యేడాది గడువు పెంచాలి

## ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** వివిధ కారణాలతో పిహెచ్‌డి సబ్మిషన్‌కు దూరంగా ఉన్న విద్యార్థులకు మరోఏడాది గడువు ఇవ్వాలని ప్రొఫెసర్లు,హరగోపాల్, ముత్తయ్యలు కోరారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఓయూ పిహెచ్‌డి ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పిహెచ్‌డి విద్యార్థులది న్యాయమైన డిమాండ్ అన్నారు. విసి ఏకపక్ష నిర్ణయం తీసుకోవడంతో ఎంతో మంది పిహెచ్‌డి విద్యార్థులు భవిష్యత్ అంధకారంలో వెళ్ళిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇలాంటి నిబంధన లేదని విద్యార్థులు వెసులుబాటును బట్టి పిహెచ్‌డి సబ్మిషన్ చేయించుకునే అవకాశం ఉందన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న హరగోపాల్, ముత్తయ్య తదితరులు

సుమారు 75శాతం పూర్తి చేసుకున్న విద్యార్థులు విసి నిర్ణ యంతో వారి భవిష్యత్ అందకారంలోకి వెళ్లిపోతుందన్నారు. కరోనా కాలలో చదవులకు దూరమైన విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని నిబంధనలు ఉపసం హరించుకుని మరో ఏడాది అవకాశం కల్పించి వారి భవిష్యత్‌కు బాటలు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో ఓయూ పిహెచ్‌డి ఫోరం కన్వీనర్ మురళి, కోకన్వీనర్ కనకారెడ్డి, మల్లేష్, ప్రసాద్, కృష్ణ, సమ్మన్న, మల్లేష్, ఇక్బాల్, పరిమళ, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖలో అంతర్గత విభేదాలు

**మంత్రి ఎదుటే బహిర్గతమైన అధికారులు**
**ప్రశ్నిస్తే ఎసిబి, విజిలెన్స్ దాడులు, క్రమశిక్షణాచర్యలు**
**ఆందోళన వ్యక్తంచేసిన అగ్రి డాక్టర్ల అసోసియేషన్ నేతలు**

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖలో అధికారుల మధ్య అంతర్గత విబేధాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఏకంగా మంత్రి సమక్షం లోనే ఇవి బట్టబయలయ్యాయి. హైదరాబాద్‌లో అగ్రి డాక్టర్స్ డైరీ ప్రారంభ కార్యక్రమం వ్యవసాయ శాఖలో అంతర్గత విబేధాలకు వేదికగా అయింది. డెయిరీ ప్రారంభ కార్యాక్రమానికి హాజరైన పర్యాటక శాఖ మంత్రి వి శ్రీనివాసగౌడ్ సమక్షంలో వ్యవసాయ శాఖలోని వివాదాలు బయటపడ్డాయి. వ్యవసాయ శాఖలో ఒకే వర్గానికి చెందిన అధికారులకు పెద్ద పీట వేస్తున్నారని, ఈ క్రమంలో తమకు జరుగుతున్న అన్యాయాలను గూర్చి ప్రశ్నిస్తే దాడులు చేయిస్తున్నారని అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజారత్నం, తిరుపతి నాయక్ సభా వేదికపై మంత్రి ఎదుట తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పదోన్నతల అన్యాయంపై ప్రశ్నిస్తున్న తమపై ప్రధానంగా ఏసీబీ, విజిలెన్స్ దాడులతో పాటు, క్రమశిక్షణ చర్యలు, సస్పెన్షన్లు అంటూ భయోత్పాదం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను కష్టపడి ఎప్పటికప్పుడు సాధిస్తున్నామన్నారు. అయినప్పటికీ 2018 సంవత్సరం జూన్ నెల నుండి రెండు సంఘాల మధ్య కిరికిరి ఉందంటూ పదోన్నతలు, బదిలీలు, సీనియారిటీ, స్పౌస్ కేసులు, ఇతర విజ్ఞప్తులన్నింటినీ తోసిపుచ్చుతోందని మండిపడ్డారు. తమకు సంబంధించి పలు సమస్యలు పరిష్కారం కాకుండా అపరిష్కృతంగా మిగిలిపోయాయని విమర్శించారు వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతాంగానికి సంబంధించిన వివిధ సేవలను అందిస్తున్నామన్నారు. రైతుల సంక్షేమం, వారి ఆదాయం పెంచేందుకు, వ్యవసాయాన్ని వృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పెద్ద ఎత్తున నిధులు ఇస్తున్నప్పటికీ వ్యవసాయ శాఖలో ఒకరిద్దరు కలిసి త నైతికతను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కాగా టీఏడీఏ గౌరవాధ్యక్షులు గువ్వల బాలరాజు మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న అందరి సహకారాలు ఉంటేనే ప్రభుత్వం చేపట్టి, అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలు ప్రజల్లోకి చేరుతాయన్నారు. శాఖా పరమైన ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం ద్వారా, ఇతర సంఘాల నేతలతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖలో ఉన్న సమస్యలపై అంశాల వారీగా స్నేహపూర్వక వాతావరణంలో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మంత్రి శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ ఏ ఒక్కరూ నిరుత్సాహం చెందవద్దన్నారు. మొండిగా, ధైర్యంగా ఉంటే అన్నింటినీ సాధించుకోవచ్చని చెప్పారు. ఏ ఒక్క అధికారి భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖలోని పదోన్నతులు తదితర సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో సహా, వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడి అన్నింటిని పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు.

# మహిళా చైతన్యంతోనే సమాజ అభివృద్ధి





- తల్లి పట్టించుకుంటేనే బాగుపడిన కుటుంబాలు అనేకం
- 'ఉమెన్ సింపోజియం' సదస్సులో ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** మహిళా చైతన్యంతోనే సమాజా భివృద్ధి జరుగుతుందని గ్రామీణ ప్రాంతాల్లో తండ్రికాదు.. తల్లి పట్టించుకునే కుటుంబాలే బాగుపడిన సంఘటనలు ఉన్నాయని ఇది చరిత్ర సత్యమని మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. ఈమేరకు మంగళవారం అమీర్‌పేట్ గ్రీన్‌పార్కులో బిసి సమాజ్ ఉపాధ్యక్షురాలు నాగపరిమళ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఉమెన్ సింపోజియం" సదస్సుకు ఈటల రాజేం దర్‌తో పాటు హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ సూరపల్లి నందాలు ముఖ్యఅథితిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఈటెల మాట్లాడుతూ భారత సాంప్రదాయంలో మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఉందని సరస్వతి, లక్ష్మీదేవి, భూదేవి, శక్తిపీఠాలు, అందరం మొక్కేది మహిళలలకేనన్నారు. ప్రస్తుతం సమాజంలో ట్రెడ్ మారిందని అబ్బాయి వద్దు ..అమ్మాయి కావాలనే రోజులు వచ్చాయన్నారు. చదువుల్లో 80శాతం బాలికలే పై చేయిగా నిలుస్తున్నారన్న విషయాన్ని గుర్తుచేశారు.

చిన్నవయస్సులో భర్త చనిపోతే మళ్ళీ పెళ్ళి చేసుకోకుండా కేవలం పిల్లలకోసమే బతికే మహిళలు ఎంతో మంది ఉన్నారని, మగవారు మాత్రం భార్య చనిపోతే కొద్దిరోజులకే మళ్లీ పెళ్ళి చేసుకున్న సంఘటనలు కోకొళ్లలు అన్నారు.అలాగే పాఠశాలల్లో విద్యార్థులు భోజనం వండిపెట్టే వాళ్లు, ఆసుపత్రుల్లో రోగులకు సేవలు చేసేది మహిళలని ఆడవాళ్లు ఎంతో త్యాగమూర్తులని కొని యాడారు. జ్ఞానం, సంస్కారం అనేవి కులాన్ని బట్టి రావని చైతన్యానికి,ఐక్యతకు, పోరాటానికి కులం లేదన్నారు.

అడుక్కుంటే వచ్చేది వస్తువని, కొట్లాడితే వచ్చేది హక్కు అన్నారు. జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు కేసిఆర్ తొలి మంత్రి వర్గంలో చోటు లేకపోవడం బాధాకర మన్నారు. జస్టిస్ నందా మాట్లాడుతూ పేదరికం అనేది బిసిలకు పెద్దశాపమని ఇందుకు చదువు లేకపోవడమే ప్రధాన కారణమన్నారు. ఇంట్లో అమ్మ చదువుకుంటే కుటుంబం అంతా చదువుకున్నట్లేన్నారు.

చదువుతోపాటు రాజకీయం కూడా ముఖ్యమని ఇందుకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, రాష్ట్ర గవర్నర్ సౌందరరాజన్ రాజకీయ సాధికారతకు నిదర్శనమన్నారు.ఈకార్యక్రమంలో బిసి సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.చొప్పరి శంకర్ ముదిరాజ్, కోశాధికారి సతీష్‌సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల సాగు, ఉత్పత్తి, ఉత్పాదకతపై దృష్టి

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణలో చిరుధాన్యాల సాగు, ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై సర్కార్ దృష్టి సారించింది. పంటల జీవ వైవి ధ్యం, పర్యావరణహితం దృష్ట్యా పెద్దఎత్తున చిరుధాన్యాల సాగును ప్రోత్స హించేందుకు చర్యలు చేపట్టింది. టిఎస్ ఆగ్రోస్ బ్రాండ్ పేరిట వీటి ఉత్ప త్తుల విక్రయానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. జంక్ ఫుడ్‌కు ప్రత్యామ్నా యంగా చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయిం చింది. ఇందుకు పట్టణాలు, నగరాల్లో నాణ్యమైన చిరుధాన్యాల లభ్యతతో పాటు, అదనపు విలువ జోడింపు, వివిధ రకాల ఉత్పత్తులను అందుబాటు లోకి తీసుకొచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి.

# థర్మల్ పవర్‌ప్లాంట్‌కు బొగ్గు సరఫరా.. సింగరేణితో ఒప్పందం

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రామగుండం నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) నిర్మించిన తెలంగాణ సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్లకు సింగరేణి బొగ్గు సరఫరా చేయనుంది. ఈ మేరకు మంగళవారం ఇరు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఫేస్-1లోని 800 మెగావాట్ల ప్లాంట్‌కు ఈ యేడాది ఏప్రిల్ వరకూ 4 లక్షల టన్నుల బొగ్గును సింగరేణి సరఫరా చేయనుంది. వచ్చే ఏడాది నుండి ఫేస్ 1లోని రెండు ప్లాంట్లకు 80లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసేందుకు సింగరేణి ముందు కు వచ్చింది. దీనికి త్వరలోనే మరో ఒప్పందం జరగనుందని సింగరేణి వర్గాలు వెల్లడించాయి. కాగా తెలంగాణతో సహా దేశంలోని 13 ఎన్టీపీసీ ప్లాంట్లకు సింగరేణి ఏటా 139 లక్షల టన్నుల బొగ్గును సరఫరా చేస్తోంది.

# పక్కా బ్లాక్ బస్టర్..రాసిపెట్టుకోండి

## -వీరసింహారెడ్డి' మూవీ దర్శకుడు గోపీచంద్ మలినేని

గాడ్ ఆఫ్ మాసస్ నటసింహ నందమూరి బాలకృష్ణ హీరోగా, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం వీరసింహారెడ్డి.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా



నటిస్తోంది. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్‌యెర్నేని, వై.రవిశంకర్ భారీగా నిర్మిస్తున్నారు.. ఈసినిమా రిలీజ్‌డేట్ దగ్గర పడటంతో యూనిట్ జోరుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా నాలుగోపాట మాస్ మొగుడు..ను గ్రాండ్‌గా విడుదల చేశారు. బాలకృష్ణ శ్రుతిహాసన్‌పై థమన్ మాసివ్.. ఎనర్జిటిక్ ట్రాక్‌ను అందించారు.. మనో, రమ్య బెహరా సూపర్ ఎనర్జిటిక్‌గా పాడారు. రామజోగయ్య శాస్త్రి రచించారు.. ఈపాటలో బాలయ్య లైవ్లీగా , గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్‌తో మెస్మరైజ్ చేశారు. శ్రుతిహాసన్ చాలా అందంగా



కన్పించింది. వైబ్రెంట్ సెట్స్‌లో ఈపాటను చిత్రీకరించారు. విజవల్స్ కలర్‌ఫుల్‌గా ఉన్నాయి.. ఆఖరి విజువల్‌లో పవన్‌కల్యాణ్ సెట్‌లోకి రావటం కన్పించింది.. ఈసందర్భంగా జరిగిన ఈవెంట్ లో దర్శకుడు మలినేని గోపీచంద్ మాట్లాడారు. ఈచిత్రం సెన్సార్ పూర్తయిన తర్వాత బ్లాక్‌బస్టర్ అని కాల్స్ వస్తున్నాయన్నారు. చాలా ఆనందంగా ఉందనాన్రు. ఒంగోలు ఈవెంట్‌లో రిలీజ్ చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. ఇది బాలయ్యబాబు మాస్‌లా ఉంటుందో జస్ట్ శాంపిల్ మాత్రమే అన్నారు. సినిమాలో మామూలుగా ఉండదని అన్నారు.. పండక్కి రాబోయే రెండు చిత్రాలు పెద్ద విజయాలు సాధించాలని మెగాస్టార్ చిరంజీవిగారు మనస్ఫూర్తిగా కోరకున్నారని అన్నారు. చిరంజీవిగారికి హృదయపూర్వక శుభాకాంక్షలు అని అన్నారు. వీరసింహారెడ్డి లాగే వాల్తేరు వీరయ్య పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. అన్నీ మా సినిమాలే అన్ని సినిమాలు బావుండాలి అన్నారు. కార్యక్రమంలో రామజోగయ్యశాస్త్రి తదితరులు మాట్లాడారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయాలు : నభా నటేష్‌కు సర్జరీ



ఇస్మార్ట్‌శంకర్ బ్యూటీ నభా నటేష్ ఇపుడు కొంత గ్యాప్ తీసుకున్నట్టు తెలిసిందే.. ఇందుకు కారణం కూడ ఉంది.. ఆ విషయాన్ని చెబుతూ,. ' గడిచిన ఏడాదిచాలా కష్టంగా సాగిపోయింది. నాకొక ప్రమాదం జరిగింది.. అపుడే నా ఎడమ భుజానికి తీవ్ర గాయమై క్లిష్టమైన సర్జరీ చేయించుకోవాల్సి వచ్చింది.. అని తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ ద్వారా నభానటేష్ తెలిపారు.. చికిత్సలో భాగంగా తను తీవ్రమైన శారీరక, మానసిక బాధను ఎదుర్కొన్నట్టు పేర్కొన్నారు.. తాను మళ్లీ నటించటం మొదలుపెడతానని, తిరిగి చిత్రాలు చేస్తానని పేర్కొంది..




ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నిర్మాతలు యెర్నేని నవీన్, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వీరసింహారెడ్డి , మెగాస్టార్ చిరంజీవి బాబీ కొల్లి కాంబినేషన్‌లో వాల్తేరు వీరయ్య చిత్రాలు సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతున్నాయి.. వీరసింహారెడ్డి ఈనెల 12న విడుదల కానుండగా, వాల్తేరు వీరయ్య ఈనెల 13న విడుదల కాబోతోంది.. ఈరెండు చిత్రాల్లో స్టార్ హీరోయిన్ శృతిహాసన్ హీరోయిన్‌గా నటించటం విశేషం.. ఈసందర్భంగా శృతిహాసన్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..

# ఆ లెజెండ్స్‌తో కలిసి పనిచేయటం నా అదృష్టం



**ఈ సంక్రాంతికి డబుల్‌ట్రీట్ ఇస్తున్నారు కదా.. ఎలా అన్పిస్తోంది?**

నిజానికి ఇది నేను ఊహించలేదు.. నా కెరీర్‌లో ఇలా జరగటం రెండోసారి. ఏడళ్లే క్రితం నేను చేసిన రెండు సినిమాలు ఒకేసారి విడుదల అయ్యాయి. చాలా ఏళ్ల తర్వాత ఇపుడు మరోసారి సంక్రాంతికి రెండు పెద్దసినిమాలు బాలకృష్ణగారు, చిరంజీవిగారు లాంటి ఇద్దరు లెజెండరీ స్టార్‌ల సినిమాలు విడుదల అవుతున్నాయి. చాలా ఆనందంగా ఉంది. ఈ విషయంలో చాలా అదృష్టంగా ఫీలవుతున్నా..

**రెండు సినిమాల్లోని ఏ క్యారెక్టర్ బావుందో అనే పోలికలు అభిమానుల్లో వస్తాయి కదా.. ఈ విషయంలో ఒత్తిడి ఉందా?**

పోలికలు పెట్టుకునే అవకాశం లేదండీ.. ఎందుకంటే రంఎడు భిన్నమైన కథలు.. భిన్నమైన పాత్రలు. వీరసింహారెడ్డిలో నా పాత్ర ఫన్‌ఫుల్‌గా ఉంటుంది. వాల్తేరు వీరయ్యలో పూర్తిగా డిఫరెంట్. రెండు పాత్రలు సవాల్‌లో కూడుకున్నవి .. వాల్తేరు వీరయ్యలోనా పాత్రను దర్శకుడు బాబీ చక్కగా డిజైన్ చేశ్వారు. ఈ విషయంలో ఆయనకు థాంక్స్ చెప్పాలి.. వీరసింహారెడ్డి విషయానికొస్తే. నాపాత్రలో కామెడీ ఉంటుంది. కామెడీ చేయటం చాలా కష్టం.. అందుకే ఏపాత్రకు ఆపాత్రే ప్రత్యేకం.

**'వాల్తేరు వీరయ్య'లో మెగాస్టార్‌తో ఫైట్ కూడ ఉందని విన్నాం?**

అవునండి.. రామ్‌లక్ష్మణ్ మాస్టర్లు చాలా మంచి కాన్సెప్ట్‌తో వచ్చారు. నాకు యాక్షన్ అంటే చాలా ఇష్టం.. ఆ ఫైట్ గురించి ఇపుడే చెప్పేస్తే ప్రేక్షకులకు థ్రిల్‌పోతుంది (నవ్వుతూ)..

**చిరంజీవి, బాలకృష్ణ చాలా మంచి డ్యాన్సర్లు. వారితో డ్యాన్స్‌చేయటం కష్టం అన్పించిందా?**

వారితో డ్యాన్స్ చేయటం నైస్ ఎక్స్‌పీరియన్స్.. వారిద్దరూ చాలా మంచిడ్యాన్సర్లు.. సుందరి పాట చాలా వైడ్‌గా రీచ్ అయ్యింది.. శ్రీదేవి చిరంజీవి సాంగ్ కూడ అద్భుతంగా వచ్చింది.

**ఇందులో ఒక పాట చాలా వేడిలో మరో పాట విపరీతమైన చలిలో తీశారు కదా.. సవాల్‌గా అన్పించిందా?**

వేడి మనకి సవాల్ కాదు.. కానీ చలిని మాత్రం హ్యాండిల్ చేయటం చాలా కష్టం.. ఆ చలికి తట్టుకోవటం ఒక కోట్‌తో సరిపోదు.. నాలుగు కోట్స్ కావాలి.. యూనిట్ అంతా నాలుగైదు లేయర్ల కోట్స్ వేసుకున్నారు.. చిరంజీవిగారు కూడ చాలా హార్డ్‌వర్క్‌చేశారు. అయితే ఫైనల్‌గా అవుట్‌పుట్ చూసేసరికి మేం పడిన కష్టం అంతా మర్చిపోయాం..

**ఇద్దరుస్టార్ హీరోలతో కలిసి పనిచేయటం ఎలా అన్పించింది?**

బాలకృష్ణగారు, చిరంజీవిగారితో పనిచేయటం గొప్ప అనుభవం.. బాలకృష్ణగారు చాలా పాజిటివ్ ఎనర్జీతో ఉంటారు. దేవుడిని బలంగా నమ్ముతారు. చిరంజీవిగారు చాలా ప్రశాంతత, సున్నితంగా ఉంటారు. వారిద్దరి నుంచి చాలా మంచి విషయాలు నేర్చుకున్నాను.

**మైత్రీ మూవీస్ మేకర్స్‌తో వర్క్‌చేయటం గురించి?**

మైత్రీ మూవీ మేకర్స్ మొదటి సినిమా శ్రీమంతుడులో పని చేశాను. అప్పటి నుంచి ఇప్పటి వరకు వారి జర్నీ అద్భుతం.. చాలా మంచి సినిమాలు తీశారు. వండర్‌ఫుల్ నిర్మాతలు. ఒకేసారి రెండు పెద్ద సినిమాలు తీసుకురావటం మామూలు విషయం కాదు.. చాలా హార్డ్‌వర్క్ చేశారు. నవీన్‌గారు, రవిగారు చాలా పాజిటివ్‌గా ఉంటారు. ఎవరికైనా సహాయం చేసే గుణం ఉన్న నిర్మాతలు.

**సంక్రాంతిని ఎలా సెలబ్రేట్ చేసుకోబోతున్నారు?**

సంక్రాంతి పండుగ నేను తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టిన తర్వాత నా జీవితంలోకి వచ్చింది. తమిళ్‌లో పొంగిల్ అంటాం.. అందరిలాగే ఆ రోజుపూజ చేయటం, ఫ్యామిలీతో గడపటం ఇష్టం..

**కొత్త సినిమాలు?**

ప్రభాస్‌గారు, ప్రశాంత్‌నీల్ గారితో 'సలార్' చేస్తున్నా.

# 'వరల్డ్ ఆఫ్ శబరి' గ్లింప్స్ విడుదల



విలక్షణ పాత్రల్లో కన్పిస్తూ, పాత్రకు తగ్గట్టుగా స్టైల్, యాక్టింగ్ మారుస్తున్న నటి వరలక్ష్మి శరత్‌కుమార్.తెలుగు సినిమా ఇండస్ట్రీలో మోస్ట్ హ్యాపెనింగ్ లేడీగా పేరుతెచ్చుకున్నా రామె.. ఆమె ప్రధాన పాత్రలో నటించిన పాన్‌ఇండియా మూవీ శబరి.. మహా మూవీస్ పతాకంపై మహర్షి కూండ్ల సమర్పణలో మహేంద్రనాథ్ కూండ్ల నిర్మిస్తున్నారు. అనిల్ కాట్జ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో రూపొందుతోంది.. వరల్డ్ ఆఫ్ శబరి పేరుతో మంగళవారం వీడియోగ్లింప్స్‌ను విడుదల చేశారు. సినిమాలో మెయిన్ క్యారెక్టర్లు ఇంట్రడ్యూస్ చేయటంతో పాటు సుమారు నిముషం నిడివి గల వీడియోలో శబరి టీం మూడ్ ఎలా ఉంటుందనేది చూపించారు. ప్రకృతికి చిరునామా లాంటి ఓ హిల్ స్టేష్‌లో ఓ మహిళ. తన చిన్నారి కుమార్తెతో జీవిస్తుంటుంది. మమ్మీ.. అనే అరుపుతో ఒక్కసారి మూడ్ మారింది.. మృగం మీ ఇంటిలోకి అడుగుపెడితే.. మీరు ప్రేమించే మనుషులను కాపాడుకోవటం కోసం ఎంత దూరం వెళతారు... అని వీడియోలో ఓ కోట్ వచ్చింది. విజువల్స్ బాగున్నాయి.. పాపను ఎవరో కిడ్నాప్ చేసినట్టు తెలుస్తోంది.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. స్ట్రాంగ్ ఎమోషనల్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. షూటింగ్ పూర్తిచేసుకుంది..

# ఫెస్టివల్ స్పెషల్‌గా 'సంక్రాంతి తకధై'

ఏటా సంక్రాంతి పండుగ కోసం తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తారనే సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా



పండుగ వాతావరణం ఉట్టిపడేలా 'సంక్రాంతి తకధై' పాటను సోషల్‌మీడియా ద్వారా విడుదల చేశారు. అనీ మాస్టర్ నృత్య దర్శకత్వంలో శరద్ గుమస్తే నిర్మించిన సంక్రాంతి తకధై.. పాటకు అనూప్ రూబెన్స్ అద్భుతమైన మ్యూజిక్ కంపోజిషన్, మానస్ నాగులపల్లి, బిగ్‌బాస్ ఫేం కీర్తి భట్, నిఖిల్ నటించారు అంతేకాకుండా ఈ పాటలో కన్నడ సూపర్‌స్టార్‌రమేష్ అరవింద్ స్పెషల్ అప్పియరెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అవినాష్ రావి నూతల రచించారు. అనూప్ మీనన్, లక్ష్మీ హిసల్ అద్భుతంగా ఆలపించారు. విజువల్స్ కూడ ఆకట్టుకున్నాయి.

# 'జీ2'ని ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్తాం: అడివి శేష్

ప్రామిసింగ్ హీరో అడివి శేష్ తన తదుపరి ప్రాజెక్టుగా గూఢచారి సీక్వెల్ అయిన జీ2ను ఇటీవల ప్రకటించారు. గూఢచారి ఇండియాలో సెట్ చేయగా, జీ2 ఇంటర్నేషనల్‌గా ఉండుంది. ఈచిత్రానికి శేష్ స్వయంగా కథను అందించారు. టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగార్వాల్ ఆర్ట్స్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్,ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ ఇండియా



ప్రై.లి. బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మంగళవారం జీ2 యూనిట్ మీడియాతో మాట్లాడింది.. అడివి శేష్ మాట్లాడుతూ, జీ2ను ఒక ఫ్రాంచైజీగా ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లాలనే తపన ఉందన్నారు. కొత్త దర్శకుడు వినయ్‌కు గ్రేట్ విజన్ ఉందన్నారు. మా నిర్మాతలకు కృతజ్ఞతలు అని అన్నారు.. జీ2 ఆల్ ఇండియా ఫ్రాంచైజీగా మారబోతోందన్నారు.. శ్రీచరణ్ సంగీతం అందిస్తున్నారని అన్నారు.

# స్పీకర్లు పగిలిపోతాయి: థమన్



నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లోరాబోతున్నచిత్రం వీరసింహారెడ్డి.. ఈచిత్రం ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మైత్రీ మూవీమేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.. ఈసందర్భంగా సంగీత దర్శకుడు థమన్‌తో ఇంటర్వ్యూ విశేషాలు.ఆయన మాట ల్లోనే.. వీరసింహారెడ్డి కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశాం.. ఈచిత్రం వేరే రేంజ్‌లో ఉంటుంది.. బాలకృష్ణగారి కల్ట్ మూవీ ఇది.. బాలకృష్ణగారిని ఫ్యామిలీ, మాస్ ఆడియెన్స్ ఎంత అభిమానిస్తారో వీరసింహారెడ్డి రిజల్ట్ చెబుతుంది..ఈచిత్రానికి అఖండతో పోలిక ఉండదు.. ఎమోషనల్‌గా హై సిస్టర్ సెంటిమెంట్, బాలకృష్ణగారి మాస్ అదిరిపోతుంది.. గోపీచంద్ బాలకృష్ణగారి అభిమానిగా చాలా గొప్పగా తీశారు. నేపథ్య సంగీతం కూడ చాలా బాగా వచ్చింది. బాలయ్యగారి ద్విపాత్రా భినయం చాలా అద్భుతంగా ఉంటారు.. ఈపాత్రలను దర్శకుడు చాలా బాగా డిజైన్ చేశారు.. సంక్రాంతి పోటీ అనేది ప్రతిచోటా ఉంటుంది.. పోటీ ఉన్నపుడే మంచి కంటెంట్ వస్తుంది.. ఆరోగ్యకమైన పోటీ మంచి విషయమే కదా.. అన్ని సినిమాలు గొప్పగా ఆడాలి. అందరూ బాగుండాలి.. తెలుగు సినిమా ఇపుడు మంచి స్థితిలో ఉంది.. చిరంజీవిగారి వాల్తేరు వీరయ్య, బాలకృష్ణగారి వీరిసింహారెడ్డి రెండూ గొప్పగా ఆడాలని కోరుకుంటున్నాను. వీరసింహారెడ్డిలో కూడ స్పీకర్లు పగులుతాయి.. జాగ్రత్త అని ముందే చెప్పాను.. బాలకృష్ణగారి చూస్తేనే ఎక్కువ వాయించేయాలని అన్పిస్తుంది.. నన్ను ఏం చేమమంటారు (నవ్వుతూ) బాలయ్యగారి కటౌట్ ఎక్కువ మ్యూజిక్ అడుగుతుంది.. నేనేం చేయలేను. ఈచిత్రంలో బాలయ్యగారి లుక్స్ అదిరిపోతాయి.. కొత్త సినిమాల విషయానికొస్తే రామ్‌చరణ్ గారితో సినిమా అల్బమ్ పూర్తయింది.. మహేష్‌బాబుగారి సినిమా వర్క్ జరుగుతోంది.


# మాటలు గుర్తుండిపోతాయి

## -'వినరో భాగ్యము విష్ణు కథ' టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో కిరణ్ అబ్బవరం



మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ.. బన్నీవాసు నిర్మాత.. ఈసినిమా టీజర్, రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, చాలా మంది యంగ్ మేకర్స్‌కు అల్లు అరవింద్‌గారు ఇన్‌స్పైరింగ్‌అన్నారు. గీతా ఆర్ట్స్‌లో ఏదైనా వర్క్‌చేస్తే చాలు అనుకునే వాళ్లు చాలా మంది ఉన్నారన్నారు.. నాకు ఈ అవకాశం ఇచ్చిన వాసుగారికి థాంక్స్ అన్నారు. ఫిబ్రవరి 17న విడుదల అవుతుందన్నారు.. గీతా ఆర్ట్స్‌లో గుర్తుండిపోయే సినిమా అవుతుందన్నారు.. ఈసినిమాలో డైలాగులు అలా గుర్తుండిపోతాయన్నారు. సినిమాచాలా ఇంపాక్ట్ ఫుల్‌గా ఉంటుందన్నారు. నిర్మాత బన్నీవాసు మాట్లాడుతూ, మా సంస్థ చాలా మంది కొత్త దర్శకులకు ఫ్లాట్‌ఫామ్ అవ్వాలని అనుకున్నామని, సాంగ్స్‌కు మంచి స్పందన వస్తోందన్నారు.. కార్యక్రమంలో సంగీత దర్శకుడు చైతన్ భరద్వాజ్, లిరిసిస్ట్ కళ్యాణ్ చక్రవర్తి, దర్శకుడు మురళి కిషోర్, హీరోయిన్ కశ్మీర పర్దేశీ తదితరులు మాట్లాడారు.

# 'కళ్యాణం కమనీయం' ఒక లైఫ్ ఎక్స్‌పీరియన్స్: హీరో సంతోష్ శోభన్



పేపర్ బాయ్, ఏక్‌మినీ కథ, మంచి రోజులు వచ్చాయి.. వంటి చిత్రాలతో టాలెంటెడ్ యంగ్ హీరోగా పేరుతెచ్చున్నారు సంతోష్ శోభన్.. ఆయన నటించిన తాజా చిత్రం కళ్యాణం కమనీయం.. ఇందులోప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటించింది. యూవీ కాన్సెప్ట్స్ నిర్మాణంలో దర్శకులు అనిల్ కుమార్ ఆళ్ల రూపొందించారు.. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 14న ఈచిత్రం విడుదల కానుంది.. ఈసందర్భంగా హీరో సంతోష్ శోభన్ మీడియాతో మట్లాడారు. ఆయన మాటల్లోనే.. సంక్రాంతికి సిని మా రిలీజ్ చేసుకోవాలనేది నా కల.. అది ఈచిత్రంతో తీరుతోం ది.. బిగ్‌స్టార్స్ సినిమాలు కూడ విడుదల అవుతున్నాయి. కోవిడ్ తర్వాత ఇది బిగ్ సంక్రాంతి ఫర్ టాలీవుడ్ అనుకుంటున్నాను. నేనైతే రిలీజ్ ప్రకారం వీరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య, వారసుడు చిత్రాలు చూస్తాను.. వీటితోపాటు నా సినిమా కాబట్టి కళ్యాణం కమనీయం మరింత స్పెషల్ అనుకుంటా.. నాన్న దర్శకత్వంలో ప్రభాస్ అన్న నటించిన వర్షం సినిమా కూడ సంక్రాంతికి రిలీజ్ అయ్యింది.. ఇవన్నీ కోఇన్సిడెంటల్‌గా మా మూవీకి కలిసొచ్చాయి.. ఏక్‌మినీ కథ సమయంలో ఈచిత్రం కథ విన్నాను.. నా మిత్రుడు సినిమా కోప్రొడ్యూసర్ అజయ్ దర్శకుడు అనిల్ కుమార్‌ను పరిచయం చేశారు. ఆయన చెప్పిన కథ బాగా నచ్చింది. మనం రెండు రకాల సినిమాలు చూస్తుంటాం... ఒకటి అస్పిరేషనల్, రెండోది రిలేటబుల్.. ఇది మనందరికీ రిలేట్ అయ్యే కథ.. ఇలాంటి కథలు అరుదుగా వస్తుంటాయి.. కథ చెప్పగానే సంతోషంగా ఒప్పుకున్నాను. అలా ఈ ప్రాజెక్టు స్టార్ట్ అయ్యింది.. ఈచిత్రంలో నేను చేసిన శివ క్యారెక్టర్ చాలా జెన్యూన్‌గా ఉంటుంది.. ఇందులో ఫేక్‌నెస్ లేదు. ఆ సిట్యూవేషన్‌కు తగినట్టుగా శివ క్యారెక్టర్ నిజాయితీగా రెస్పాండ్ అవుతుంది. యూవీ క్రియేషన్స్ సంస్థ నా ఫ్యామిలీ బ్యానర్ లాంటిది.. ఇక్కడ మూడు చిత్రాలు చేశాను. మరో ముప్పై చేసేందుకైనా సిద్ధం.. నా లైఫ్‌లో పేరున్న దర్శకులు మారుతి, మేర్లపాక గాంధీ లాంటి వారితో కలిసి పనిచేయటం అదృష్టంగా భావిస్తున్నారు.. ప్రభాస్ అన్న నాకిచ్చే సపోర్ట్ గురించి మాటల్లో చెప్పలేను..

# యుఎస్ క్రికెట్ జట్టులో తెలుగమ్మాయిలు !

మన దేశ క్రీడ కాకపోయినా.. క్రికెట్‌పై అభిమానం భారతీయుల రక్తంలోనే ఉందేమో అనిపించకమానదు. ఈ అభిమానం ఖండాలు దాటినా తరగదని నిరూపిస్తున్నారు భారత సంతతికి చెందిన కొందరు అమెరికన్ అమ్మాయిలు. క్రికెట్‌పై మక్కువతో ఈ క్రీడనే కెరీర్‌గా మలచుకున్న వీరు.. తాజాగా అదర్-19 మహిళల ప్రపంచకప్ కోసంఎంపిక చేసిన అమెరికన్ జట్టులో చోటు దక్కించుకున్నారు. మొత్తం 15 మందితో కూడిన ఈ జట్టులో ఒక్కరు మినహా మిగతా 14 మంది భారత సంతతికి చెందిన అమ్మాయిలే కావడం విశేషం. అందులోనూ ఆరుగురు తెలుగమ్మాయిలు ఉండడం మరో విశేషం. ఈ నేపథ్యంలో ఈ యువ కెరటాల క్రికెట్ జర్నీ గూర్చి తెలుసుందాం..


గీతికా

**గీతికా కొడాలి. కెప్టెన్....** పిల్లలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించగలరు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ గీతికా కొడాలి. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో జన్మించిన ఆమె. చదువుతోపాటు ఆటల్లోనూ రాణించేది. ముఖ్యంగా క్రికెట్‌ను ఇష్టపడే గీతికను తన తల్లిదండ్రులు ఈ దిశగానే ప్రోత్సహిచారు. పదకొండేళ్ల వయసు నుంచే స్నేహితులు, బంధువులతో కలిసి క్రికెట్ ఆడుతూ మురిసిపోయిన ఈ క్రికెట్ లవర్.. 15 ఏళ్ల వయసులో క్యాలిఫోర్నియాలోని 'క్రికెట్ జీల్ అకాడమీ'లో శిక్షణలో చేరింది. అక్కడే ఈ క్రీడలో మరిన్ని నైపుణ్యాలు సంపాదించిన గీతిక. 219లో అమెరికా మహిళల క్రికెట్ జట్టులో చోటుదక్కించుకుంది. తన ఆటతీరును అంతకంతకూ మెరుగుపరచుకుంటూ పోయిన ఆమె.. తాజాగా 'అండర్-19 మహిళల ప్రపంచకప్' కోసం ఎంపిక చేసిన అమెరికా జట్టుకు నాయకత్వం వహించనుంది. మీడియం పేస్ బౌన్సర్లతో ప్రత్యర్థికి చెమటలు పట్టించగల ఈ ట్యాలెంటెడ్ గర్ల్. మరోవైపు ఆల్ రౌండర్ గానూ తనను తాను నిరూపించుకుంటోంది. ఇలా జాతీయ జట్టుకే కాదు. ఈ ఏడాది వెస్టిండీస్ వేదికగా తొలిసారి జరిగిన దేశవాళీ టోర్నీ 'విమెన్స్ కరీబియన్ ప్రీమియర్ లీగ్'లో భాగంగా 'ట్రిన్‌బాగో నైట్ రైడర్స్' జట్టు తరఫు న ఆడిందామె. ఆస్ట్రేలియా క్రికెటర్ జోష్ హేజెల్‌వుడ్ తన అభిమాన క్రికెటర్ అంటోంది గీతిక.


అంకితా

**అంకితా రెడ్డి కొలన్, వైస్ కెప్టెన్....** క్రికెట్‌పై మక్కువతో తొమ్మిదేళ్ల వయసులోనే బ్యాట్ పట్టుకుంది అంకిత. మొదట్లో తన ఫ్యామిలీ గ్యారేజ్‌లో కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడేదామె. ఈ క్రమంలో ఆటపై తనకున్న ఇష్టాన్ని, తపనను గుర్తించిన ఆమె తండ్రి అంకితకు ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. ఆపై అమెరికాలోనే ప్రముఖ దేశవాళీ క్రికెట్ అకాడమీ అయిన శాన్ రామన్ క్రికెట్ అకాడమీ తరఫున పలు మ్యాచులాడి సత్తా చాటిందామె. గతేడాది జాతీయ జట్టులోకొచ్చిన ఆమె. మెక్సికోలో నిర్వహించిన ఐసిసి మహిళా టి20 ప్రపంచకప్ అమెరికాస్ క్వాలిఫైయిర్ టోర్నమెంట్‌లో పాల్గొంది. అయితే ఎన్ని మ్యాచులాడినా.. బెంగళూరులోని 'కర్ణాటక క్రికెట్ ఇన్‌స్టిట్యూట్'లో తాను చేసిన తొలి అర్ధ సెంచరీ తన కెరీర్‌లో మరపురాని దంటోంది అంకిత. ప్రస్తుతం కుడిచేతి వాటం బ్యాట్స్‌ఉమన్‌గా, వికెట్ కీపర్‌గా కొనసాగు తోన్న ఈ యూత్ స్టార్‌కు ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్ అలిస్సా హీలే అంటే ఎనలేని అభిమానమట. ఇక 'గర్ల్స్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌లో భాగంగా 'ఉత్తమ వికెట్ కీపర్ అవార్డు'ను కూడా అందుకుంది అంకిత.


లాస్య

**లాస్య ముళ్లపూడి...** తమ ఆటతీరుతో దేశానికి గర్వకారణంగా నిలవాలనుకుంటారు ఎంతోమంది క్రీడాకారులు. లాస్య ముళ్లపూడి కూడా ఇందుకు మినహాయింపు కాదు. క్రికెట్‌పై మక్కువతో చిన్న వయసులోనే ఈ క్రీడలో ఓనమాలు నేర్చుకున్న ఆమె.. క్యాలిఫోర్నియా క్రికెట్ అకాడమీలో తన నైపుణ్యాలకు మరిన్ని మెరుగులద్దుకుంది. ఎడం చేతి వాటం బ్యాట్స్‌ఉమన్‌గా, కుడి చేతి వాటం స్పిన్నర్‌గా ఎదిగిన లాస్య.. తన కోరిక మేరకే.. పిన్న వయసులోనే దేశానికి ప్రాతినిథ్యం వహిస్తోంది. తాను ఈ క్రీడలో రాణించడానికి కుటుంబ సభ్యులు, స్నేహితులు, కోచ్‌ల ప్రోత్సాహమే కారణమంటోన్న ఈ యంగ్ క్రికెటర్.. మ్యాచ్ మొదటి బంతి నుంచి ఆఖరి బంతి వరకు తగ్గని ఉత్సాహాన్ని ప్రదర్శిస్తుంది.


సాయి

**సాయి తన్మయి....** అటు కెరీర్‌లో రాణిస్తూనే.. ఇటు తమ అభిరుచులకూ సమప్రాధాన్యమిస్తుంటారు కొందరు. సాయి తన్మయి కూడా ఇదే కోవకు చెందుతుంది. క్రికెట్‌పై మక్కువతో ఈ క్రీడలో నైపుణ్యాలు నేర్చుకున్న ఆమె.. యూఎస్ఎ మహిళా జట్టులో సభ్యురాలిగా, అండర్-19 జట్టు లోనూ చోటు దక్కించుకుంది. ఈ ఏడాది జనవరిలో నిర్వహించిన ఓ టోర్నీలో భాగంగా యూఎస్ఎ అండర్-19 మహిళల క్రికెట్ జట్టులో పాలుపంచుకొని సత్తాచాటిన తన్మయి. లెగ్ స్పిన్ బౌలింగ్ చేయడంలో నిపుణురాలు. ఇలా క్రికెట్లోనే కాదు. సంగీతం లోనూ ఈ అమ్మాయికి పట్టుంది. అమెరికాలో పుట్టి పెరిగినా తెలుగు మూలాలు మర్చిపోలే దామె. తెలుగు భాషలో స్పష్టంగా మాట్లాడ గలిగే తన్మయి. తెలుగు భక్తి పాటలు, ఇతర పాటల్ని పాడుతూ యూట్యూబ్ వీడియోలు చేస్తుంటుంది. ఇప్పటికే పలు సంగీత పోటీల్లో గెలుపొందిన ఈ మ్యూజిక్ లవర్..

2017లో ఓ ఆల్బమ్‌ని కూడా విడుదల చేసింది. ప్రస్తుతం భారత్, అమెరకాల్లో లైవ్‌షోస్ చేస్తూ సంగీతంపై తనకున్న మక్కువను చాటుకుంటోన్న తన్మయి. క్రికెట్, సంగీతం.. ఈ రెండూ తనకు రెండు కళ్లంటోంది. ❑

# 26వ పాశురం

## తిరుప్పావై

**మాలే! మణివణ్ణా! మార్గళి నీరాడువాన్,**
**మేలైయార్ శెయ్‌వనకళ్ వేండువన**
**కేట్టియేల్, ఇ్ఞాలత్తైయెల్లామ్**
**నడుంగ ముఅల్వన,**
**పాలన్నవణ్ణత్తు**
**ఉన్‌పాఞ్చశన్నియమే,**
**పోల్వనశంగమ్‌గళ్**
**పోయ్‌ప్పాడుడైయనవే,**
**శాలప్పెరుమ్ పఱైయే**
**పల్లాండిశైప్పారే,**
**కోళవిళక్కే కొడియేవితానమే,**
**ఆలినిలైయాయ్! అరుళేలో**
**రెమ్బావాయ్.**



**భావం:** ఆశ్రితులను కాపాడువాడా. మణినిపోలిన శరీర కాంతి గలవాడా. మంచి స్వభావము కలవాడా, మార్గశిర స్నానము చేయుటకు మాకు కావలసిన వస్తువులు కోరి వచ్చినాము. ఈ వ్రతము పూర్వము పెద్దలు ఆచరించినారు. ప్రపంచము వణుకునట్లు ధ్వనిచేయునది, పాలను పోలిన వర్ణముగల పాంచజన్యమును పోలిన శంఖములు, పెద్దదైన 'పర' యనువాద్యము మంగళగానము చేయు భాగవతులు, మంగళదీపములు, ధ్వజమున్ను మేలుకట్టును మాకు ఇమ్ము అని గోపికలు శ్రీకృష్ణణ్ణి ప్రార్థిస్తున్నారు.


**ఫలం:** 'పరమపదం లభిస్తుంది' ❑

## చెలి చిట్కా



అప్పడాలను నిల్వ ఉంచిన డబ్బాలో చెంచా కందిపప్పు వేస్తే మెత్తబడ కుండా, మిరిగి పోకుండా ఉంటాయి.

# అందానికి మేలుచేసే తులసి



ప్రతి ఇంటా సులవుగా పెరిగే తులసిలోని ఔషధ గుణాలు ఆరోగ్యానికే కాదు.. అందానికీ మేలు చేస్తాయి అని చెబుతోంది ఆయుర్వేదం.

1. తులసిలో శక్తిమంతమైన యాంటీ మైక్రోబియల్ గుణాలు.. చర్మ వ్యాధులూ, సమస్యలను నయం చేస్తాయి. ఓ మూడు నాలుగు చొప్పున తులసి, వేప ఆకుల్ని తీసుకుని కాసేపు నీళ్లల్లో నానబెట్టాలి. ఆ నీటికి చెంచా తేనె కలిపి ముఖానికి రాసుకోవాలి. ఆరాక కడిగేస్తే చాలు. ఇలా ఓ వారం చేసి చూడండి ఫలితం కనిపిస్తుంది.
2. రాగి చెంబులో నీళ్లు పోసి గుప్పెడు తులసి ఆకులూ, కాసిన్ని గులాబీ రేకలూ వేసి నాననివ్వాలి. రెండు గంటల తర్వాత ఈ నీళ్లను వడకట్టి వాటిని ముఖాన్ని శుభ్రపరిచే యాస్ట్రింజెంట్‌గా వాడుకోవచ్చు.
3. చెంచా తులసి ఆకుల పేస్ట్‌కి పాలల్లో నానబెట్టిన చెంచా ఓట్‌మీల్, చెంచా తేనె, రెండు చెంచాల బ్రౌన్ షుగర్ కలిపి ముఖానికి రాసి నలుగులా రుద్దండి. ఇలా ఓ పదినిమిషాలైనా చేస్తే.. మృతకణాలు తగ్గుతాయి. ముఖంపై మొటిమల మచ్చలూ మాయమవుతాయి. చర్మం కాంతిమంతంగా మారుతుంది.

# పూర్తి అవగాహన అవసరం

పెళ్లయిన కొత్తల్లో చిన్న చిన్న గిల్లికజ్జాలు జరిగితే పెద్దలు 'ఇవన్నీ సహజం. రాను రానూ సర్దుకుంటాయి' అన్న సలహా ఇస్తారు. నిజమే కాలం గడిచేకొద్దీ ఒకరిపై మరొకరికి పూర్తి అవగాహన ఏర్పడుతుంది. అది సానుకూలంగా, ప్రేమబంధంగా మారాలంటే 'మాట'కు ప్రాధాన్యమివ్వాలంటారు నిపుణులు.



◆ చిన్న సాయాలు, గుర్తుంచుకొని మీకోసమంటూ ప్రత్యేకంగా ఏదైనా తెచ్చినప్పుడు ఆనందించడం, 'థాంక్యూ' చెప్పడం సహజమే! ఒక అడుగు ముందుకేసి దాన్ని చూడగానే మీకనిపించిన అనుభూతిని మాటల్లో చెప్పండి. అందుకున్న మీకే కాదు.. అదాయనకీ మధురానుభూతిగా మారుతుందా క్షణం.

◆ భాగస్వామిలో నచ్చేవీ, నచ్చనివీ రెండూ ఉంటాయి. 'నాకు ఫలానాది చేస్తే నచ్చుతుంది/నచ్చదు' అని చెబుతుంటారు కదా! ఎందుకు నచ్చుతుందో? ఎందుకు నచ్చదో వివరంగా చెప్పండి. మంచిదైతే అభివృద్ధి పరచుకుంటారు. కాదనుకుంటే మారడానికి ప్రయత్నిస్తారు. రెండూ మంచివేగా!

◆ సంతోషాన్నిచ్చిన సందర్భం ఉంది.. మీకు సంతోషం కలిగించిందేదో చెప్పండి. పోనీ అవతలి వ్యక్తి మీరు చేసిన దానికి థాంక్యూ చెప్పారనుకోండి. వారికి సాయం చేయడంలో మీకష్టం చెప్పండి. కృతజ్ఞతగా ఉంటారు. నచ్చకపోయినా చేశారా.. దాన్నీ పంచుకోండి. లేదూ తనకి సాయం చేయడంలో మీకు సంతృప్తి ఉంటే చెప్పండి. మీ తీరేదో అర్థమవుతుంది.

◆ అందరూ అన్నీ చెప్పలేరు. ఎంతసేపూ మీరు చెప్పడమే కాదు. అవతలి వారి ఆసక్తులు, ఇష్టాయిష్టాలనూ కనుక్కోండి. అప్పుడు వాళ్లూ నోరుతెరుస్తారు. అభిప్రాయాలను చెబుతారు. సంతోషం, దుఃఖం గురించి పంచుకుంటారు. ఇవన్నీ భార్యాభర్తల మధ్య సహజంగా జరిగేవే.. చిరునవ్వు, కోపం అలక, చిన్నమాటకు బదులు వివరంగా భాగస్వామిముందుంచుతున్నారంటే! మాట అనే ఈ చిన్న మంత్రాన్ని పాటించి చూడండి. మీరు కోరుకున్న విధంగా జీవితం సాగుతూనే.. బంధం బలపడటాన్ని స్పష్టంగా గమనిస్తారు. ❑

# కొబ్బరి లడ్డు



**కావలసిన పదార్థాలు:** పచ్చి కొబ్బరి తురుము- ఒకటిన్నర కప్పు, నెయ్యి స్పూను, యాలకులపొడి - అర స్పూను, తియ్యని కండెన్స్‌డ్ మిల్క్-ముప్పావుకప్పు, ఎండు కొబ్బరి - పావు కప్పు.

**తయారుచేసే విధానం :** ఓ మందపాటి పాన్‌లో నెయ్యివేసి కాగాక కొబ్బరి తురుమును వేసి అయిదు నిమిషాల పాటు వేయించాలి. దీంట్లోనే తియ్యని కండెన్స్‌డ్‌పాలు, యాలకులపొడిని కలిపి ఉడికించాలి. కాసేపటికి కొబ్బరంతా దగ్గరికి వస్తుంది. రెండు నిమిషాల తరవాత ఈ మిశ్రమాన్నంతా మరో గిన్నెలోకి వేసుకోవాలి. కాస్త చల్లబడ్డాక లడ్డూల్లా చేత్తో వత్తాలి. వీటిని ఎండు కొబ్బరిలో అదితే ఘుమఘుమలాడే కొబ్బరి లడ్డు రెడీ.

# ముత్యాల ముగ్గు


కె. శ్రీలత
కరీంనగర్



17 చుక్కలు
17 వరుసలు
సరి చుక్కలు



టి.యమ్. దమయంతి
సనత్ నగర్

23 చుక్కలు
13 వచ్చే వరకు
సరి చుక్కలు


బుజ్జి ధారవతి



24 చుక్కలు
4 వరుసలు
4 వచ్చు వరకు

# కొత్త సంవత్సర సంకల్పం..

కొత్త ఏడాదిలో ఎవరికి తోచిన నిర్ణయాలు వాళ్లు తీసుకుంటారు. మీరు కూడా ఏదైనా లోపాన్ని సవరించుకోవాలనో, ఏ అంశంలోనైనా మారాలనో అనుకుంటే వాటిని ఆచరణలో పెట్టండి.. అవి మీ ఆనందాలను రెట్టింపు చేయకపోతే చూడండి..

**గుసగుసలు..** మనకి ఇంటా బయటా ఎన్ని పనులున్నా మధ్యమధ్య ఉబుసుపోని కబుర్లు తప్పకుండా ఉంటాయి. అవి సినిమాలూ షికార్ల లాంటి సరదా విషయాలైతే బాగానే ఉంటుంది. అందులో వంక పెట్టాల్సిందేమీ లేదు. కానీ ఎవరో ఒకరి గురించి ఆరోపణలూ అమమానించే అంశాలైతే మట్టుకు ఆపేయడమే మేలు. ఇలాంటివి ఇవాళ కాకపోతే రేపైనా వాళ్లకి చేరతాయి. బాధ పడతారు.



నిజానికి ఈ ఆక్షేపణలతో మనకూ శాంతి ఉండదు. అవతలి వ్యక్తిలో ఉన్న లోపాల గురించేగా మాట్లాడుతున్నాం, తప్పేం ఉంది అనుకోవద్దు. ఒకవేళ అవి నచ్చలేదంటే ఆ వ్యక్తితోనే ప్రస్తావించడంమేలు. వీలైతే తమని తాము మార్చుకుంటారు. లేదంటే తమ ఇబ్బంది ఏమిటో చెబుతారు. అప్పుడిక మీకూ వారి పట్ల సానుభూతి కలుగుతుంది. చాటున అనడం వల్ల లాభం లేకపోగా శత్రుత్వం ఏర్పడుతుంది. అలాంటి బలహీనత ఉంటే వెంటనే మానేయండి. తోటివాళ్లు చెప్పబోయినా అక్కణ్ణించి వెళ్లపోండి.

**మొక్కలు నాటండి..** .'పర్యావరణ కాలుష్యం రోజు రోజుకీ పెరిగిపోతోంది. ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రభుత్వం పెద్దగా పట్టించుకోవడంలేదు. ఇదెంత భయానకమో ఎవరికీ పట్టడం లేదు' అంటూ మనం రోజూ తిట్టుకుంటూనే ఉంటాం. ఇతరుల సంగతలా ఉంచి మనమేం చేయగలమో ఆలోచించండి. ఇకపై ప్లాస్టిక్‌ను దూరం పెడతానని గట్టిగా నిర్ణయించుకోండి. కూరగాయలూ అత్యవసరం సరుకుల కోసం మీ హ్యాండ్‌బ్యాగ్‌లో ఓ వస్త్రసంచి ఉంచుకున్నారంటే పాలిథిన్ కవర్లను నిరోధించినట్లే, మినరల్ వాటర్ బాటిళ్లు కొనకపోవడం లాంటి చర్యలతో మీ వంతు కాలుష్యం తగ్గించండి. మిమ్మల్ని చూసి ఇంకెందరో మారతారు. పనిలో పనిగా ఇంట్లోనో, రోడ్డు పక్కనో, ఖాళీ స్థలంలోనో నెలకి ఒక మొక్క నాటతానని ఒట్టు (ఓత్) పెట్టుకోండి. దీనివల్ల సామాజిక ప్రయోజనంతోబాటు గొప్ప సంతృప్తి మీ సొంతమౌతుంది. ❑

# డెలివరీ తర్వాత ఫిట్‌గా..

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల అటు శారీరకంగా.. ఇటు మానసికంగా.. ఫిట్‌గా తయారుకావచ్చన్న సంగతి తెలిసిందే. అయితే ప్రసవానంతరం కూడా సరైన ఎక్సర్‌సైజ్ ప్రారంభిస్తే మళ్లీ ఫిట్‌గా తయారయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో బిడ్డ పుట్టిన తర్వాత వ్యాయామాలు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..

**వైద్య సలహా తప్పనిసరి...** బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత కొందరు మహిళలు అవగాహనా లోపంతో ఆల్లిష్ట ప్రకారం, వాళ్లకు ఇష్టమొచ్చిన వ్యాయామాలు చేస్తుంటారు. దీనివల్ల వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అందుకే ప్రసవానంతరం వ్యాయామం మొదలుపెట్టాలనుకుంటే మాత్రం. ఎప్పుడు మొదలుపెట్టాలి? ఏయే వ్యాయామాలు చేయాలి. ఎంతసేపు చేయాలి? తదితర విషయాల్లో డాక్టర్ సలహా తీసుకోవడం తప్పనిసరి.

**ప్రయోజనాలు....**

❖ ప్రెగ్నెన్సీ సమయంలో చాలామంది మహిళలు బరువు పెరగడం సహజం. కాబట్టి వ్యాయామం వల్ల శరీరంలోని క్యాలరీలు తగ్గ తద్వారా బరువు తగ్గే అవకాశం ఉంది.


❖ ప్రసనాంతరం శరీరంలోని అవయవాలు కాస్త బలహీనంగా, సెన్సిటివ్‌గా తయారవుతాయి. కాబట్టి బరువు లెత్తడం, వేగంగా చేసే పనులు.. మొదలైనవి చేయక పోవడం మంచిది. అలాగే బిడ్డ పుట్టిన తర్వాత ఫిట్‌గా తయారవడానికి వాకింగ్ చేయడం మాత్రం మరచిపోవద్దు. వాకింగ్ చేసేటప్పుడు కాస్త వంగినట్లుగా కాకుండా నిటారుగా నడవాలి.

❖ ప్రసవానంతరం చాలామంది మహిళల్లో శక్తిస్థాయులు తగ్గిపోతాయి. ఫలితంగా నీరసపడిపోతారు. మళ్లీ వారి శరీరానికి శక్తి అందాలంటే వ్యాయామం చేయడం తప్పనిసరి.

❖ తల్లయిన తర్వాత కొందరు మహిళలు పలు రకాల కారణాల వల్ల ఒత్తిడికి గురవుతుంటారు. ఏదో తెలియన భయంతో ఉంటారు. వ్యాయామం చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారై ఆయా సమస్యల నుంచి ఉపశమన లభిస్తుంది. అలాగే అటు శారీరకంగానూ ఇటు మానసికంగానూ ప్రశాంతత చేకూరుతుంది.

❖ వ్యాయామ వల్ల రాత్రుళ్లు నిద్ర బాగా పట్టే అవకాశమూ ఉంది.

❖. ప్రసవానంతరం కొంతమంది మహిళల్లో నడుంనొప్పి, కాళ్లనొప్పులు.. వంటివి వస్తాయి. అలాంటప్పుడు వ్యాయామమే ఈ సమస్యలకు తగిన పరిష్కారం చూపుతుంది. అయితే ముందు చెప్పుకున్నట్లుగా.. ప్రసవానంతరం వ్యాయామాలు ఎప్పుడు ప్రారంభించాలి.



ఎలాంటి వ్యాయామం ఎంతసేపు చేయాలన్న విషయంలో మాత్రం వైద్యుని సంప్రదించిన తర్వాత మాత్రమే నిర్ణయం తీసుకోవాలి. ❑

# ఆట

## ఇది కచ్చితంగా సవాల్: రోహిత్



**గువహాటి:** శ్రీలంకతో తొలి వన్డే ఆడేందుకు టీమిండియా రెడీ అయింది. గువహాటి వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో శ్రీలంక కెప్టెన్ దాసున్ టాస్ గెలిచాడు. తాము ముందుగా బౌలింగ్ చేస్తామని వెల్లడించాడు. దీనిపై స్పందించిన రోహిత్ శర్మ తాము కూడా ముందుగా బౌలింగ్ చేయాలనే అనుకున్నామని చెప్పాడు. ప్రాక్టీస్ సమయంలోనే ఇక్కడ మంచు ప్రభావం ఉన్నట్లు తమకు అర్థమైందని, అందుకే ముందుగా బౌలింగ్ చేయాలని అనుకున్నానని చెప్పాడు. లంక జట్టు బౌలింగ్ ఎంచుకోవడంతో ఆ అవకాశం లేదన్న రోహిత్ ఇది తమకు ఖచ్చితంగా ఒక సవాల్ అని పేర్కొన్నాడు. అదే సమయంలో వన్డే వరల్డ్ కప్ కూడా భారత్‌లోనే జరగనున్న నేపథ్యంలో మంచు వంటి అంశాలకు కూడా జట్టు అలవాటు పడితే బెటర్ అని అభిప్రాయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో ఆడే జట్టులో స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌కు చోటు దక్కలేదు. టాస్ సమయంలో జట్టును ప్రకటించిన రోహిత్ జట్టులో సూర్య లేని విషయాన్ని వెల్లడించాడు. చివరగా న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో ఆడిన సూర్యకుమార్ పెద్దగా ఆకట్టుకోలేదు. టీ20ల్లో రాణిస్తున్నప్పటికీ అతని వన్డే ఫామ్ అంత గొప్పగా లేదు. ఈ క్రమంలోనే అతన్ని పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఫామ్ లేక తంటాలు పడుతున్న కెఎల్ రాహుల్‌కు మరో అవకాశం ఇవ్వాలని టీం మేనేజ్‌మెంట్ భావించింది. రోహిత్, గిల్ ఓపెనర్లుగా బరిలో దిగుతున్నారు. శ్రీలంక జట్టులో కూడా ఒక మార్పు చేసినట్లు దాసున్ షనక తెలిపాడు. మహీష్ తీక్షణ ఆడటం లేదని వెల్లడించాడు. అతని స్థానంలో దునిత్ వెల్లెలిగా ఆడుతున్నట్లు చెప్పాడు.

## రెడ్‌హాట్ ఫామ్‌లో ఉన్నవాళ్లకు ఛాన్స్ ఇవ్వలేదని మండిపడుతున్న అభిమానులు

**ముంబయి:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌పై అభిమానులు మండిపడుతున్నారు. శ్రీలంకతో తొలి వన్డేకు ఎంపిక చేసిన భారత తుది జట్టుపై ఫ్యాన్స్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ మ్యాచ్‌కు స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌తో పాటు యువ ఓపెనర్ ఇషాన్ కిషన్, మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఎంపిక చేయలేదు. రెడ్ హాట్ ఫామ్‌లో ఉన్న ఈ ముగ్గురి ఆటగాళ్లను బెంచ్‌పై కూర్చోబెట్టడాన్ని ఫ్యాన్స్ సహించలేకపోతున్నారు. ఇదేం టీమ్ సెలక్షన్ అని మండిపడుతున్నారు. దాంతో రోహిత్ శర్మ, బిసిసిఐ, హ్యాష్ ట్యాగ్‌లో ట్విటర్‌లో ట్రెండ్ అవుతున్నాయి. శ్రీలంకతో మూడో టీ20లో సెంచరీతో చెలరేగి ఒంటిచేత్తో విజయాన్ని అందించిన సూర్యకుమార్ యాదవ్‌ను బెంచ్‌పై కూర్చోబెట్టడాన్ని ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. తనకే సాధ్యమైన 360 ఆటతో శ్రీలంక బౌలర్లకు చుక్కలు చూపించిన సూర్యను పక్కనపెట్టడం నమ్మశక్యంగా లేదని మండిపడుతున్నారు. ఫ్యాన్స్‌తో పాటు మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు సైతం టీమిండియా మేనేజ్‌మెంట్ నిర్ణయాన్ని తప్పుడుతున్నారు. అసలు ఏ ఉద్దేశంతో టీమ్ సెలెక్ట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని, రెడ్ హాట్ ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లను పక్కనపెట్టడం ఏం స్ట్రాటజీ అర్థం కావడం లేదంటున్నారు. బంగ్లాదేశ్ పర్యటనలో ఓపెనర్‌గా బరిలోకి దిగి డబుల్ సెంచరీ బాదిన ఇషాన్ కిషన్‌కు టీమ్‌మేనేజ్‌మెంట్ మొండిచెయ్యి చూపించింది. శుభమన్ గిల్‌ను సాకుగా చూపిస్తూ ఇషాన్ కిషన్‌పై వేటు వేసింది. వాస్తవానికి కెఎల్ రాహుల్ కోసమే ఇషాన్‌కిషన్, సూర్యకుమార్ యాదవ్‌ను పక్కనపెట్టినట్లు తెలుస్తున్నది. గత కొంతకాలంగా నిలకడలేని ఫామ్‌తో టీమిండియా ఓటములకు కారణమవుతున్న కెఎల్ రాహుల్‌కు అవకాశాలు ఇవ్వడంపై ఫ్యాన్స్ మండిపడుతున్నారు. రాహుల్‌ద్రవిడ్, రోహిత్ శర్మలే కెఎల్ రాహుల్‌కు అనవసర ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. వెటరన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ పరిస్థితి అయితే మరీ దారుణంగా ఉంది. గతేడాది కాలంగా బెంచ్‌కే పరిమితం అవుతున్న ఈ మణికట్టు స్పిన్నర్ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నా పట్టించుకోవడం లేదు. డబుల్ సెంచరీతో చేసిన ఇషాన్‌కిషన్, సెంచరీతో సూపర్ ఫామ్‌లో ఉన్న సూర్యకుమార్‌యాదవ్, బంగ్లా పర్యటనలో సత్తా చాటిన కుల్దీప్‌యాదవ్‌ను పక్కన పెట్టడం ఏంటో తమకు అర్థం కావడం లేదని, టీమిండియాను ఆ దేవుడే కాపాడాలని, జట్టును పదేపదే మార్చడంతో రెండు ప్రపంచకప్‌లు కోల్పోయినా బుద్ధి రాలేదని ఘాటుగా విమర్శిస్తున్నారు.





# తొలి వన్డేలో భారత్ విజయం

## శతక్కొట్టిన విరాట్ కోహ్లీ

**గౌహాతి, జనవరి 10:** శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలో భారత జట్టు 67 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 306 పరుగులు చేసి పరాజయం పాలైంది. శ్రీలంక కెప్టెన్ దాసున్ షనక ఒంటరి పోరాటం చేసి సెంచరీ సాధించినప్పటికీ జట్టును విజయ తీరాలకు చేర్చలేకపోయాడు. భారీ విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన శ్రీలంకకు ఆరంభం కలిసి రాలేదు. 19 పరుగుల వద్ద అవిష్క ఫెర్నాండో వికెట్‌ను కోల్పోయిన శ్రీలంక..ఆ తర్వాత 23 పరుగుల వద్ద మరో వికెట్‌ను, 64 పరుగుల వద్ద మూడో వికెట్‌ను కోల్పోయింది. క్రీజులో పాతుకుపోయిన ఓపెనర్ పాథుమ్ నిశ్శంక మాత్రం భారత బౌలర్లకు ఎదురొడ్డి నిలిచాడు. 80 బంతుల్లో 11 ఫోర్లతో 72 పరుగులు చేసి అవుటయ్యాడు. చరిత్ అసలంక 23 పరుగులకు, ధనంజయ డి సిల్వా 47 పరుగులకు అవుటయ్యారు. కెప్టెన్ షనక ఇన్నింగ్స్ ప్రారంభించే సమయానికే టాపార్డర్ పెవిలియన్ దారి పట్టింది. దాంతో, టీమిండియాను జాగ్రత్తగా ఎదుర్కొంటూ వికెట్‌ను కాపాడుకుంటూ పరుగులు తీశాడు. మొత్తంగా 88 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్సర్లతో సెంచరీ(108) సాధించాడు. అంతకుముందు టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 373 పరుగుల భారీ స్కోర్ సాధించింది. భారత బ్యాటర్లు దుమ్మురేపారు. టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ శతక్కొట్టగా రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ హాఫ్ సెంచరీలతో రాణించారు. దాంతో శ్రీలంక ముందు టీమిండియా 374 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. రోహిత్, శుభమన్‌గిల్ అద్భుత ఆరంభానికి విరాట్ కోహ్లీ సెంచరీ తోడవడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 373 పరుగులు చేసింది. శ్రీలంక బౌలర్లలో కసున్ రజితా మూడు వికెట్లు తీయగా దిల్షాన్ మదుషంక, చమిక కరుణరత్నే, దసన్ షనక, ధనుంజయ డిసిల్వా తలో వికెట్ తీసారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభమన్‌గిల్ శుభారంభం అందించారు. ఆరంభం నుంచే శ్రీలంక బౌలర్లపై రోహిత్ ఎదురుదాడికి దిగగా శుభమన్ తనదైన శైలిలో పరుగులు రాబట్టాడు. దాంతో పవర్ ప్లేలో టీమిండియా వికెట్ నష్టపోకుండా 75 పరుగులు చేసింది. కెప్టెన్ రోహిత్‌శర్మ 83 పరుగులు చేసి సెంచరీ ముంగిట అవుటయ్యాడు. శుభమన్‌గిల్ 70, శ్రేయాస్ అయ్యర్ 28, కెఎల్ రాహుల్ 39, హార్దిక్ పాండ్యా 14 పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్లలో కాసున్ రజిత 3 వికెట్లు పడగొట్టాడు. భారత బౌలర్లలో ఉమ్రాన్ మాలిక్ 3 వికెట్లు పడగొట్టాడు. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను 1..0తో భారత్ శుభారంభం చేసింది.

## సచిన్ రికార్డును అధిగమించిన కోహ్లీ

**న్యూఢిల్లీ:** టీమిండియా క్రికెట్ అభిమానులకు తన బ్యాటింగ్‌తో అలరించే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ. తన ఫామ్‌ను కొనసాగిస్తూ శ్రీలంకతో తొలి వన్డేలో సెంచరీ బాదేశాడు. వన్డే ప్రపంచకప్ జరిగే ఈ యేడాది విరాట్ కోహ్లీ అద్భుతంగా ప్రారంభించడం విశేషం. ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే మాత్రం భారత్‌కు అదనపు బలం కావడం ఖాయం. ఇక ఈ సెంచరీతో విరాట్ కోహ్లీ పలు రికార్డులను తన ఖాతాలో వేసుకొన్నాడు. స్వదేశంలో 20 సెంచరీలు సాధించి, సచిన్‌తో సమంగా కోహ్లీ నిలిచాడు. అయితే మొత్తం 49 వన్డే సెంచరీల్లో సచిన్ 20 కొట్టగా కేవలం 102 వన్డేల్లోనే 20 సెంచరీలు భారత్ వేదికగా బాదాడు. శ్రీలంకపై అత్యధికంగా సెంచరీలు సాధించిన బ్యాటర్‌గా విరాట్ రికార్డు సృష్టించాడు. ఇంతకుముందు ఎనిమిదేసి శతకాలతో సచిన్, కోహ్లీ సమంగా ఉండేవారు. ఇప్పుడు 9వ సెంచరీని కోహ్లీ తన ఖాతాలో వేసుకొన్నాడు. అలాగే ఆస్ట్రేలియా, శ్రీలంక జట్లపై తొమ్మిది సెంచరీలు సాధించిన బ్యాటర్‌గా అవతరించాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి విరాట్ శతకాల సంఖ్య 73కి చేరింది. ఇందులో 27 టెస్టు సెంచరీలు కాగా మరో 45 వన్డే శతకాలు ఉన్నాయి. గతేడాది ఆసియా కప్‌లో తొలిసారి టీ20ల్లోనూ సెంచరీ నమోదు చేశాడు. దీంతో సచిన్ తర్వాత విరాట్ అత్యధిక శతకాలతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం వన్డేల్లో విరాట్ కోహ్లీ 12,584 పరుగులతో ఆరో స్థానంలో ఉన్నాడు. అతడి కాస్త దూరంలో జయవర్ధనె ఉన్నాడు. ఇక ఈ జాబితాలో సచిన్ 18,426 పరుగులతో అగ్రస్థానంలో ఉండడం విశేషం.

## చందా కొచ్చర్ జైలు నుంచి విడుదల..

**న్యూఢిల్లీ, జనవరి 10:** ఐసిఐసిఐ బ్యాంకు మాజీ సిఇఒ చందా కొచ్చర్, ఆమె భర్త చందా కొచ్చర్ అరెస్ట్ అక్రమమంటూ బాంబే హైకోర్ట్ తీర్పు వెలువరించింది. దీంతో మంగళవారం చందా, దీపక్ కొచ్చర్‌లు జైలు నుంచి విడుదలయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా విడియో కాన్ గ్రూప్‌కు రూ.3 వేల కోట్ల రుణం మంజూరు చేశారంటూ గతేడాది డిసెంబరు 23న సిబిఐ అధికారులు కొచ్చర్ దంపతుల్ని అరెస్ట్ చేశారు. జనవరి 25న కొచ్చర్‌ల కుమారుడు వివాహం జరగాల్సి ఉండగా, అంతకంటే ముందే వారిద్దరి అరెస్ట్ సరైంది కాదంటూ కోర్టు తీర్పు ఇవ్వడంతో భారీ ఊరట లభించినట్లయింది. కేసు నమోదు చేసిన నాలుగేళ్ల తర్వాత ఆ జంటను అరెస్టు చేయడానికి గత కారణాన్ని అరెస్ట్ మెమోలలో పేర్కొనలేదని కోర్టు సోమవారం తెలిపింది. అరెస్ట్ మెమోలలో పేర్కొన్న పిటిషనర్లను అరెస్టుచేయడానికి కారణం తప్పనిసరి నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించడమే అని పేర్కొంది. నిందితులు చేసిన తప్పు ఒప్పుకోకపోతే, వాళ్లు విచారణకు సహకరించలేమని చెప్పలేమని తెలిపింది. అవినీతి నిరోధక చట్టం కింద తమ అరెస్టు చట్టవిరుద్ధమని, దర్యాప్తు ప్రారంభించేందుకు చట్టంలోని సెక్షన్ 17ఎ కింద అనుమతి తప్పనిసరి అని, ఈ దర్యాప్తును ప్రారంభించడానికి ఏజెన్సీకి అలాంటి అనుమతి లేదని కొచ్చర్ దంపతులు గతంలో కోర్టు ముందు వాదించారు. కాగా ఇప్పటి ఐసిఐసిఐ రుణం కేసులో విడియోకాన్ గ్రూప్ చైర్మన్ వేణుగోపాల్ ధూత్‌ను కూడా సిబిఐ అరెస్ట్ చేసిన విషయం విదితమే.



## అన్లాన్ టెక్నాలజీ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, జనవరి 10:** కరోనా తర్వాత రిటైల్ ఇన్వెస్టర్లు మార్కెట్లకు చాలా కీలకంగా మారారు. ఈ క్రమంలో ఐపిఒ లో షేర్ల కోసం చాలా సార్లు పాల్గొంటున్నారు. ఎందుకంటే లిస్టింగ్ సమయంలో మంచి లాభాలను ఆర్జించవచ్చునేది వారి ప్లాన్. అలాంటి వారికి ఎస్ఎంఇ విభాగంలో కొత్తగా లిస్ట్ అయిన అన్లాస్ టెక్నాలజీ సొల్యూషన్స్ లిమిటెడ్ షేర్ మొదటి రోజే మంచి రాబడిని అందించింది. అన్లాన్ టెక్నాలజీ సొల్యూషన్స్ స్టాక్ ప్రస్తుతం ఎన్ఎస్ఇలో దాదాపుగా రూ.251 వద్ద ట్రేడవుతోంది. ఇది కంపెనీ ఇష్యూ సమయంలో ప్రకటించిన రేటు కంటే దాదాపుగా 150 శాతం అధికం. కంపెనీ ఐపిఒ ప్రైస్ బ్యాండ్‌ను రూ.90 -100గా నిర్ణయించింది. దీంతో ఇన్వెస్టర్లు మొదటి రోజే ధనవంతులయ్యారు. అంటే ఎవరైనా ఈ కంపెనీ షేర్లలో రూ.లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే వారికి లిస్టింగ్ తర్వాత రూ.1.50 లక్షల వరకు లాభం వచ్చి ఉండేది. స్టాక్ లిస్టింగ్ సమయంలో అత్యధికంగా 163 శాతం మేర లాభపడింది. అలా కంపెనీ షేర్లు తొలిరోజు దూకుడుగా రూ.263.65 స్థాయికి చేరుకున్నాయి. అయితే లిస్టింగ్ సమయంలో మాత్రం షేర్ రూ.251.10 వద్ద తన ప్రయాణాన్ని మొదలుపెట్టింది. కంపెనీ ఐపిఒ క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్ కొనుగోలుదారుల విభాగంలో 54సార్లు, ఎన్ఐఐల ద్వారా 883 సార్లు, రిటైల్ పోర్షన్ 447 సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ షేర్లు గ్రే మార్కెట్లో కూడా మంచి రేటు పలికాయి. ఎటిఎస్ కంపెనీ ముంబై కేంద్రంగా తన వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. దీనికి ఢిల్లీ, బెంగళూరులతో పాటు మరిన్ని చోట్ల ఆఫీసులు కూడా ఉన్నాయి. కంపెనీ విమానయానం, పెట్రోకెమికల్స్, రిఫైనరీస్, ట్రాన్స్ పోర్ట్, ఎనర్జీ, మైనింగ్ వంటి కీలక వ్యాపారాల్లో ఉండే కంపెనీలకు టెక్నికల్ సొల్యూషన్స్ అందిస్తుంది. ఈ రంగాల్లోని కంపెనీలు వినియోగించే వివిధయంత్రాలకు అవసరమైన నాణ్యమైన స్పేర్‌పార్ట్స్, యాక్సిసరీస్ వంటి వాటిని అందిస్తుంటుంది. అలా హై ఎండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల్లోని మెషిన్ల జీవితకాలాన్ని కాపాడేందుకు అవసరమైన సాంకేతిక సేవలను అందిస్తోంది.

## బంగారంపై 16% రాబడి ఇస్తాం: ఫింటెక్ యాప్

**ముంబై, జనవరి 10:** ఫైనాన్షియల్ సేవలు అందించే ఫింటెక్ యాప్ గుల్లక్ 'గుల్లక్ గోల్డ్ ప్లస్' అనే పథకాన్ని ప్రకటించింది. బంగారాన్ని ఆభరణాల వర్తకులకు ఇస్తే ఏకంగా 16శాతం రాబడిఇస్తానని ఈ సంస్థ హామీ ఇస్తోంది. బంగారంలో పెట్టుబడులపై చారిత్రకంగా చూస్తే సగటున వార్షిక రాబడి 11 శాతంగా ఉంది. దీని కంటే 5శాతం అధిక రాబడిని గుల్లక్ ఆఫర్ చేస్తోంది. 5శాతం అదనపు రాబడిని 24కె బంగారం రూపంలో, అది కూడా తన నెట్ వర్క్ పరిధిలోని జ్యుయెలర్ల నుంచి ఆఫర్ చేస్తోంది. జ్యుయెలర్‌కు ఇచ్చే బంగారానికి 100 శాతం బ్యాంకు గ్యారంటీ ఉంటుంది. బంగారాన్ని లీజుకు ఇచ్చే విధానం ఆఫ్ లైన్‌లో ఉంది. కానీ ఇది కేవలం 0.01 శాతం జనాభాకే పరిమితమైంది. గుల్లక్ మొదటిసారి డిజిటల్ రూపంలో ఈ సేవలను ఆఫర్ చేస్తోంది. యూజర్లు మరింత సంపాదించేందుకు వీలుగా సురక్షిత మార్గాలను ఆఫర్ చేయాలని అనుకుంటున్నాం అని సంస్థ సహ వ్యవస్థాపకుడు దిలీప్ జైన్ తెలిపారు. ఇలా లీజుకు తీసుకునే బంగారంతో జ్యుయెలర్లు తమ మూలధన అవసరాలను తీర్చుకుంటారు. ధరల అస్థిరతలను అధిగమించే వెసులుబాటు ఏర్పడుతుంది. గుల్లక్ యాప్ ద్వారా బంగారాన్ని లీజుకు తీసుకునే జ్యుయెలర్లను అగ్మంట్ ధ్రువీకరిస్తుంది. ప్రతి జ్యుయెలర్ తీసుకునే బంగారానికి అగ్మంట్ భద్రతకు హామీ ఇస్తోంది. కావాలంటే బంగారం లేదంటే నగదును ఇంటి వద్దకే తెచ్చిస్తారు. కనీసం 0.5గ్రాముల నుంచి బంగారాన్ని లీజుకు ఇచ్చుకోవచ్చు.




## బ్లాక్ మనీ కేసులో అనిల్ అంబానీ.. టాక్స్ అధికారులకు కోర్టు ప్రశ్నలు!

**ముంబై, జనవరి 10:** సంపన్న వ్యాపారవేత్త రిలయన్స్ చైర్మన్ ముఖేష్ అంబానీ తమ్ముడు అనిల్ అంబానీ. వ్యాపారాలు పతనం తర్వాత ఆయనను అనేక కేసులు చుట్టుముట్టాయి. చాలా కంపెనీలు దివాలా ప్రక్రియలో భాగంగా విక్రయానికి కూడా వచ్చాయి. అయితే ఇప్పుడు ఆయన మళ్లీ చిక్కుల్లో పడే సంకేతాలు కనిపిస్తున్నాయి. పన్ను ఎగవేత కేసులో రిలయన్స్ అడాగ్ చైర్మన్ అనిల్ అంబానీపై ఆదాయపు పన్ను శాఖ నోటీసులు పంపింది. ఈ నోటీసుకు వ్యతిరేకంగా అనిల్ అంబానీ బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ విషయంపై బాంబే హైకోర్టు కొన్ని ప్రశ్నలు సంధించింది. ఈ నోటీసుల విషయంలో బ్లాక్ మనీకి సంబంధించిన కొన్ని నిబంధనలు రెట్రోస్పెక్టివ్ ఎఫెట్ అంటే గతకాలం నుంచి అమలుకావడంపై కోర్టు ప్రశ్నలు లేవనెత్తింది. పిటిషన్ విచారణ సమయంలో కోర్టు వ్యాఖ్యానిస్తూ, భవిష్యత్తులో ప్రభుత్వం ఏం చేస్తుందనే విషయాలను ఒక వ్యక్తి ఎలా పొందడం సాధ్యపడుతుందని ప్రశ్నించింది. పన్ను ఎగవేత కేసులో అనిల్ అంబానీకి ఆదాయపు పన్నుశాఖ నోటీసులిచ్చింది. ఈ వ్యవహారంలో అనిల్ అంబానీ మొత్తం రూ.420 కోట్ల పన్ను ఎగవేతకు పాల్పడినట్లు ఐటి శాఖ తన నోటీసుల్లో వెల్లడించింది. అంబానీ సోదరుడు మొత్తంగా రెండు స్విస్ బ్యాంకు ఖాతాల్లో రూ.814 కోట్లపై పన్ను ఆదా చేసినట్లు ఐటి అధికారులు వెల్లడించారు. బ్లాక్ మనీ టాక్స్ ఇంపోజిషన్ యాక్ట్-2015లోని పలు సెక్షన్ల కింద తాజాగా అనిల్ అంబానీకి నోటీసులు జారీచేసింది. అయితే తాజాగా ఈ వ్యవహారం కోర్టుకు చేరుకోవడంతో వివాదం చెలరేగుతోంది. ఐటి నోటీసులకు ఛాలెంజ్ చేస్తూ అనిల్ అంబానీ కోర్టుకు వెళ్లడంతో బాంబే హైకోర్టు ప్రశ్నల వర్షం కురిపించింది. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు కేసును ఫిబ్రవరి 20కి వాయిదా వేసింది. అప్పటి వరకు అనిల్ అంబానీపై కఠిన చర్యలు తీసుకోవద్దని కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది.



గత సంవత్సరం ఆగస్టు 8న నోటీసులు పంపిన ఐటి అధికారులు పన్నును వ్యాపారవేత్త ఉద్దేశపూర్వకంగానే ఎగవేశారని ఆరోపించింది. స్విస్ ఖాతాలో ఉన్న డబ్బు వివరాలను ఆదాయపు పన్ను శాఖకు తెలియచేయలేదంది. అందుకే బ్లాక్ మనీయాక్ట్ కింద షోకాజ్ నోటీసులు జారీచేసింది.

# వాణిజ్యం

## సెర్బియాలో సోనాకు వాటాలు

**ముంబై, జనవరి 10:** ఆటో విడిభాగాల తయారీ సంస్థ సోనా బిఎల్‌డబ్ల్యూ ప్రెసిషన్ ఫోర్జింగ్స్ తాజాగా సెర్బియాకు చెందిన నోవోలిక్‌లో 54శాతం వాటాలు కొనుగోలు చేసింది. ఈ డీల్ విలువ 40.5మిలియన్ యూరోలు అంటే దాదాపు రూ.356 కోట్లు. అధునాతన డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ సెన్సార్స్ మార్కెట్లోకి ప్రవేశించేందుకు ఇది ఉపయోగపడనుంది. ఆటోమోటివ్ పరిశ్రమలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఈ విభాగం 2030 నాటికి 43 బిలియన్ డాలర్ల స్థాయికి చేరుతుందన్న అంచనాలు ఉన్నాయి. వాటాల కొనుగోలు డీల్ 2023 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో పూర్తయ్యే అవకాశాలున్నాయని సోనా కామ్‌స్టార్ ఎడి వివేక్ విక్రమ్ సింగ్ తెలిపారు. తదుపరి దశ వృద్ధి కోసం సోనాతో భాగస్వామ్యం ఉపయోగపడగలదని నోవెలిక్ సహ వ్యవస్థాపకుడు వెల్కో మిహాయ్‌లోవిక్ చెప్పారు. గతేడాది నోవెలిక్ ఆదాయం 9.3మిలియన్ యూరోలుగా ఉండగా, లాభం 2.5 మిలియన్ యూరోలుగా నమోదైంది.


## టాటా ఏస్ ఎలక్ట్రిక్ డెలివరీలు షురూ

**ముంబై, జనవరి 10:** వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ ఏస్ ఎలక్ట్రిక్ మినీ ట్రక్ డెలివరీలు ప్రారంభించింది. ముందుగా 10 నగరాల్లో డెలివరీలను చేపట్టినట్లు కంపెనీ వెల్లడించింది. ఢిల్లీ, పుణె, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వీటిలో ఉన్నాయని వెల్లడించింది. ఈవిజెన్ పవర్‌ట్రెయిన్‌తో టాటా నుంచి తొలిసారిగా ఇది రూపుదిద్దుకుంది. 130 ఎన్ఎం గరిష్ట టార్క్‌తో 27 కిలోవాట్ పవర్ మోటార్ ఏర్పాటు ఉంది. ఒకసారి ఛార్జింగ్‌తో 154 కిలోమీటర్లు ప్రయాణిస్తుందని కంపెనీ తెలిపింది. 2022 మే నెలలో ఏస్ ఎలక్ట్రిక్‌ను టాటా మోటార్స్ ఆవిష్కరించింది. ఆ సందర్భంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, బిగ్‌బాస్కెట్, సిటీ లింక్, డిహెచ్‌ఎల్, లెట్స్‌ట్రాన్స్‌పోర్ట్, మూవింగ్, యేలో ఈవీతదితర కంపెనీలతో మొత్తం39వేల యూనిట్ల ఎలక్ట్రిక్ ఏస్‌సరఫరాకు ఒప్పందం కుదిరింది. కాగా పెట్రోల్,డీజిల్, సిఎన్‌జి వేరియంట్లలోనూ లభిస్తుంది.




## మూడు లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, జనవరి 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఎఫ్ఐఐల అమ్మకాల ఒత్తిడి, ఫెడ్ వడ్డీరేట్ల భయాల కారణంగా, మంగళవారం సెన్సెక్స్ 700 పాయింట్లకుపైగా నష్టపోయింది. ఆరంభంలోనే డీలాపడిన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ఐటి, ఫైనాన్షియల్స్, బ్యాంకింగ్ సహా దాదాపు అన్ని రంగాల షేర్లలోనూ అమ్మకాల ఒత్తిడి నెలకొంది. దీంతో నిఫ్టీ 18వేల స్థాయి దిగువకు చేరింది. చివరికి సెన్సెక్స్ 632 పాయింట్లు క్షీణించి 60,115 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 176పాయింట్లు క్షీణించి 17,925 వద్ద స్థిరపడింది. టాటా మోటార్స్, దివీస్ ల్యాబ్స్, అపోలో హాస్పిటల్స్, హిండాల్కో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బిపిసిఎల్ వంటి షేర్లు లాభపడ్డాయి. అదానీ ఎంటర్ ప్రైజెస్, ఐషర్ మోటార్స్, భారతీఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, ఎస్‌బిఐ, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అటు డాలర్‌తో మారకంలో రూపాయి విలువ కూడా రూ.62 పైసలు పెరిగి రూ.81.85 స్థాయికి చేరింది. ఈ పతనంతో లక్షల కోట్ల బిఎస్ఇ మార్కెట్ విలువ తుడిచిపెట్టుకుపోయింది. బిఎస్ఇ మార్కెట్ విలువ నమోదు ప్రకారం సోమవారం నాటి రూ.282.99 లక్షల కోట్ల విలువతో పోలిస్తే దలాల్ స్ట్రీట్ రూ.3 లక్షల కోట్లను కోల్పోయింది. సోమవారం వెలువడ్డ టిసిఎస్ ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపర్చాయి. దీంతో ఇంట్రాడేలో రెండుశాతం మేర నష్టపోయిన ఈ స్టాక్ చివరికి 1.11 శాతం క్షీణించి రూ.3,283 వద్ద నిలిచింది. టాటా మోటార్స్‌కు చెందిన జాగ్వార్ ల్యాండ్‌రోవర్ రిటైల్ విక్రయాలు 5.9శాతం పెరిగిన నేపథ్యంలో కంపెనీ షేరు ఇంట్రాడేలో 6శాతానికిపైగా పెరిగింది. చివరి 5.92 శాతం పుంజుకుని రూ.412.50 వద్ద నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.